RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,243 | పేజీలు -12 | సోమవారం - 28 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## అక్టోబరు 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు..



అక్టోబరు 12 నుంచి 20 వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండోసారి బ్రహ్మోత్సవాల నిర్వహణ

అక్టోబరు 16న గరుడ వాహనం, 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం

ధ్వజారోహణం, ధ్వజావరోహణం లేకుండా జరగనున్న ఉత్సవాలు

వాహన సేవల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసిన టీటీడీ

అమరావతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు విడుదల చేశారు. మిగతా..2లో

## ఢిల్లీలో ఈ నెల 29న దళిత, ఆదివాసీ ఆత్మాభిమాన సమావేశం



దేశ రాజధానిలో ఈ నెల 29న దళిత, ఆదివాసీ ఆత్మాభిమాన సమావేశం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తెలిపారు.

న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో ఈ నెల 29న దళిత, ఆదివాసీ ఆత్మాభిమాన సమావేశం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తెలిపారు. న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ భేటీలో దళిత, ఆదివాసీల సమస్యలు, హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మిగతా..2లో

## 20 ఏళ్లయినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్



- సీఎల్పీ మీడియా సెంటర్ వేదికగా ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ బీఆర్ఎస్‌పై తీవ్రంగా మండిపడ్డారు.
- ఇరవై ఏళ్ల తరువాత కూడా ఆ పార్టీ అధికారంలోకి రాదంటూ ఫైరయ్యారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 27: తెలంగాణ అస్తిత్వం అంటే అమరవీరులు మాత్రమేనని, కేసీఆర్ కాదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఈరోజు (ఆదివారం) సీఎల్పీ మీడియా సెంటర్ వేదికగా ఆయన బీఆర్ఎస్‌పై తీవ్రంగా మండిపడ్డారు. చావు నోట్లో కేసీఆర్ తలకాయ పెడితే తెలంగాణ వచ్చిందనేది అబద్ధమని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ ఎక్కడ తలకాయ పెట్టినా ఉపయోగం ఉండదని విమర్శించారు. తెలంగాణ అంటే తామే అన్న కల్వకుంట్ల కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాతాళానికి తొక్కారన్నారు. అలాగే ఈ సెప్టెంబర్‌లోనే రేవంత్ అడుగు సిరిసిల్లలో పడబోతోందని తెలిపారు. బంధువులు, అనుచరులతో కేసీఆర్ నిర్మించుకుంటున్న

## సిరిసిల్లలో బూతుల సంస్కృతి చూపించొద్దు
# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యుడు కేటీఆర్ సుదీర్ఘమైన 9 పేజీల బహిరంగ లేఖ రాశారు.
- రాష్ట్రాన్ని నడిపించే బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నామన్న సంగతి మరిచిపోయి,
- ఆరోపణలు నిరూపించలేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.
- బతుకమ్మ చీరల పథకాన్ని రద్దు చేసి నేతన్నల పొట్టకొట్టారని మండిపడ్డారు.



హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యుడు కేటీఆర్ సుదీర్ఘమైన 9 పేజీల బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ విఫల పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న తర్వాత తొలిసారిగా సిరిసిల్లకు వస్తున్న సీఎంకు స్వాగతం పలుకుతూనే, పర్యటనలలో ఉపయోగించే భాష, స్థానిక సమస్యలపై తీవ్రస్థాయిలో నిలదీశారు. రాష్ట్రాన్ని నడిపించే బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నామన్న సంగతి మరిచిపోయి, పర్యటించిన ప్రతిచోటా బూతు పురాణాలతో ప్రత్యర్థులపై బురదజల్లే సంస్కృతిని సిరిసిల్ల పర్యటనలో ప్రదర్శించవద్దని విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8,000 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, అందులోంచి 2,400 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని గతంలో అసెంబ్లీ వేదికగా రేవంత్ చేసిన ఆరోపణలను కేటీఆర్ పచ్చి అబద్ధాలుగా కొట్టిపారేశారు. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు జిల్లాలో కేవలం మిగతా..2లో

## బీజేపీ ఓటు చోరీ చేసి మోసం చేసింది



- బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు.

సూర్యాపేట జిల్లా, సెప్టెంబర్ 27 : బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. నిస్సందేహంగా రాహుల్ ప్రధాని కానున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి ఉత్తమ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు.

**పేదలకు మంచి క్వాలిటీ సన్నబియ్యాన్ని అందిస్తున్నాం..**

## భారతదేశపు తొలి రైలు- జెండా ఊపి ప్రారంభించిన అమిత్ షా



- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప మరేమీ జరగలేదని అమిత్ షా విమర్శ
- మోదీ పాలనలో రైల్వేలో సమూల మార్పులు జరిగాయని స్పష్టం
- గత 12 ఏళ్లలో మోదీపై ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారన్న షా

ఢిల్లీ : కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలు తప్ప మరేమీ జరగలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో రైల్వేలో సమూల మార్పులు జరిగాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మోదీపై

## అల్లకల్లోలంగా సముద్రం అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం

- ఎస్ ఐఆర్ దుమారం మధ్య రాహుల్ ఎక్స్ పోస్టు
- తన పదవికి రాజీనామా చేయాలన్న ప్రియాంక గాంధీ
- సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించిన కపిల్ సిబల్

ఢిల్లీ : "సముద్రం అల్లకల్లోలంగా ఉన్నప్పుడు అందులో ఈదడం నాకు చాలా ఇష్టం. ఎందుకంటే అల్లకల్లోలం కూడా ఒక రకమైన ప్రశాంతతేనని అది మనకు నేర్పుతుంది" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అయితే, ఆయన ఆ వ్యాఖ్యలను ఏ ఉద్దేశంతో చేశారనేది స్పష్టంగా పేర్కొనలేదు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించిన సమస్యలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, పదేపదే ప్రశ్నలు లేవనెత్తారన్న అంశంపై రాజకీయ దుమారం మధ్య ఈ పోస్ట్ వెలువడింది.




**తన పదవికి రాజీనామా చేయాలి!**

మరోవైపు, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కేరళ మాజీ ప్రధాన కార్యదర్శికి బీజేపీ టికెట్ ఆఫర్ చేశారన్న వార్తలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన సీఈసీ అధికార పార్టీకి అనుకూలంగా మిగతా..2లో

## ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం
## 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ

- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు



ఢిల్లి : ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిందని తెలిపారు. 2016 పాకిస్థాన్ లో ఉగ్రశిబిరాలపై భారత సైన్యం జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ అందుకు నిదర్శనమని అని అన్నారు. గాంధీ జయంతి వేళ స్వచ్ఛతకు సంబంధించి మిగతా..2లో

## దామా శేషాద్రి నాయుడు మనవడి ఉయ్యాల వేడుక.. హాజరైన మంత్రి లోకేశ్



- హైకోర్టు మాజీ న్యాయమూర్తి దామా శేషాద్రి నాయుడు మనవడి ఉయ్యాల వేడుక
- చిన్నారిని ఆశీర్వదించిన లోకేశ్
- కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ, మాజీ మంత్రి దగ్గుబాటి

అమరావతి : హైకోర్టు మాజీ న్యాయమూర్తి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు ఇంట జరిగిన వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు సందడి చేశారు. ఆయన మనవడి ఉయ్యాల వేడుక కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించి, దామా శేషాద్రి నాయుడు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

## ఈ నెల 29న 'పల్లె పండుగ
# 3.0' కార్యక్రమం ప్రారంభం


- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు




అమరావతి : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

## 'మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం' కరూర్ తొక్కిసలాట బాధితులకు విజయ్

- ★ విజయ్ ర్యాలీ సందర్భంగా జరిగిన ఘోర తొక్కిసలాట
- ★ ఇది మానని గాయం, తగ్గని అని పేర్కొన్న అన్న ముఖ్యమంత్రి
- ★ కరూర్ తొక్కిసలాట బాధితులకు విజయ్ నివాళి



ఢిల్లి : తమిళనాడులోని కరూర్ తొక్కిసలాటలో మరణించిన వారికి తమిళనాడు సి. జోసెఫ్ విజయ్ నివాళులు అర్పించారు. 2025 సెప్టెంబర్ 27న కరూర్ జిల్లాలో విజయ్ ప్రసంగించిన ర్యాలీ సందర్భంగా జరిగన ఘోర తొక్కిసలాట, తమిళనాడు ఇటీవల చరిత్రలో ఒక రాజకీయ సభలో జరిగిన అత్యంత ఘోరమైన భద్రతా విపత్తుల్లో ఒకటిగా నిలిచింది. ఆ విషాద ఘటన జరిగి ఒక సంవత్సరం పూర్తి కావడంతో విజయ్ ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు. "నా హృదయంలో నిలిచి ఉన్న వారందరికీ నమస్కారం. గత ఏడాది ఇదే రోజు అంటే 2025 సెప్టెంబర్ 27వ తేదీ నా జీవితంలో, మిగతా..2లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం

వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దామా శేషాద్రి నాయుడు మనవడి
## ఉయ్యాల వేడుక.. హాజరైన మంత్రి లోకేశ్

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఒకే వేదికపై పలువురు రాజకీయ ప్రముఖులు కనిపించడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రి లోకేశ్, ఇతర నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు. వ్యక్తిగత వేడుక అయినప్పటికీ, ప్రముఖుల రాకతో రాజకీయ వర్గాల్లో ఈ కార్యక్రమంపై ఆసక్తి నెలకొంది.

## అక్టోబరు 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు..

ఇటీవలే టీటీడీ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దసరా బ్రహ్మోత్సవాలకు సన్నద్ధమవుతోంది. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి వచ్చే అధికమాసం కారణంగా ఈ ఏడాది స్వామివారికి రెండోసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కన్యామాసంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగగా, దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆశ్వయుజ మాసంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయతీ. ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 16న అత్యంత కీలకమైన గరుడ వాహన సేవ, అక్టోబరు 19న స్వర్ణరథం, అక్టోబరు 20న చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. సాధారణంగా ఉదయం వాహన సేవలు 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. అయితే, గరుడ వాహన సేవ మాత్రం అక్టోబరు 16న సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు కన్నుల పండువగా జరగనుంది.

## బీజేపీ ఓటు చోరీ చేసి మోసం చేసింది

పేదలకు మంచి క్వాలిటీ సన్నబియ్యాన్ని తాము అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో దేనికి పనికిరాని దొడ్డు బియ్యం అందించారని.. వాటిని అందరూ అమ్ముకునేవారని అన్నారు. దేశంలో చాలా చోట్ల బీజేపీ అధికారంలో ఉందని.. కానీ ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యాన్ని కాంగ్రెస్ మాత్రమే అందిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో 90 శాతం మంది పేదలు సన్నబియ్యం తింటున్నారని చెప్పుకొచ్చారు.

### బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..

బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఎందుకు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లాలో మూడు లక్షలపై చిలుకు కొత్త కార్డులు అందిస్తున్నామని స్పష్టం చేశారు. పది లక్షల మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తవి లక్ష పైచిలుకు కార్డులు అందించామని తెలిపారు. దీని ద్వారా మూడు లక్షల మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## 20 ఏళ్లయినా బీఆర్ఎస్
## అధికారంలోకి రాదు: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ కేటీఆర్‌ను తీవ్రంగా విమర్శించారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తానని చెప్పి.. కేటీఆర్ తెలంగాణ ద్రోహిగా మారారని ధ్వజమెత్తారు. 'కేటీఆర్ మమ్మల్ని బెదిరిస్తావా..? ముందు నీ భవిష్యత్తు చూసుకో. రెండేళ్లే కాదు ఇరవై ఏళ్ల తరువాత కూడా మీ పార్టీ అధికారంలోకి రాదు'అంటూ ఆయన ఫైరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతితో సంపాదించిన డబ్బుతో విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దళితుణ్ని సీఎం చేస్తానన్న కేసీఆర్.. గెలిచిన తరువాత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దళితులకు భూమి ఇవ్వకపోగా.. వారికి ఇందిరమ్మ ఇచ్చిన భూములను బీఆర్ఎస్ నేతలు లాక్కున్నారని మండిపడ్డారు. అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు.. ఇలా వేటినీ వదలకుండా బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. అలాంటి కోట్ల రూపాయల విలువ చేసే భూములను హైడ్రా విముక్తి చేసిందని చెప్పారు. భూములను ఆక్రమించుకున్న తెలంగాణ ద్రోహులను కేసీఆర్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన విమర్శించారు.

## ఢిల్లీలో ఈ నెల 29న దళిత,
## ఆదివాసీ ఆత్మాభిమాన సమావేశం

మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు మల్లు రవి తెలిపారు. అలాగే కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు హాజరుకానున్నారని వెల్లడించారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జరిగిన అవమానకర ఘటనపైనా చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా 'ఖర్గేను అవమానించడం అంటే యావత్ దళిత వర్గాన్ని అవమానించడమే' అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, సామాజిక వివక్ష, వారి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఎంపీ రవి తెలిపారు. అలాగే ఆయా అంశాలకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమగ్రంగా, సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను కోరనున్నట్లు ఎంపీ మల్లు రవి వెల్లడించారు.

## ఇకపై రీఛార్జ్ సైకిల్ 30 రోజులు- డేటా లేకుండా కాల్స్‌కు
## ప్రత్యేక ప్లాన్లు- ఎంపీ రాఘవ్ చడా హర్షం

**ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు 30 రోజుల రీఛార్జ్ ప్లాన్లు- ఏడాదిలో 13 సార్లు రీఛార్జ్ చేయాల్సిన అవసరం ఉండదు- డేటా అవసరం లేనివారికి వాయిస్, ఎస్ఎంఎస్-ఓన్లీ ప్లాన్లు**

ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటివరకు 28 రోజుల చొప్పున ఉండే రీఛార్జ్ సైకిల్‌తో ఏడాదికి 13 సార్లు రీఛార్జ్ చేయాల్సి వచ్చేది. ఇకపై 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఏడాదికి 12 సార్లు రీఛార్జ్ చేస్తే సరిపోనుంది. ఈ నిర్ణయంపై బీజేపీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడా హర్షం వ్యక్తం చేశారు. టెలికాం వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. టెలికాం వినియోగదారుల రక్షణ (పదమూడవ సవరణ) నిబంధనలు, 2026 పేరుతో ఈ మార్పులను సెప్టెంబర్ 22న విడుదల చేసింది. దీని ప్రకారం టెలికాం సంస్థలు వినియోగదారులకు మరిన్ని రీఛార్జ్ ఆప్షన్లు అందించాల్సి ఉంటుంది. 28 రోజుల సైకిల్‌కు చెక్‌చాలా కాలంగా ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు 28 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని నెలవారీ ప్లాన్లుగా పరిగణించినా ఒక నెలలో సాధారణంగా 30 లేదా 31 రోజులు ఉంటాయి. దీంతో ఏడాదిలో 12 నెలలకు బదులుగా 13 సార్లు రీఛార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడేది. ఈ అంశాన్ని రాఘవ్ చడా మార్చి 11న పార్లమెంట్‌లో ప్రస్తావించారు. 12 నెలలు ఉన్న ఏడాదిలో 13 రీఛార్జ్‌లు ఎందుకు చేయాల్సి వస్తోందని ఆయన ప్రశ్నించారు. వినియోగదారులకు 30 రోజుల వ్యాలిడిటీతో కూడిన నెలవారీ రీఛార్జ్ ప్లాన్లు అందించాలని కోరారు. తాజాగా ట్రాయ్ తీసుకొచ్చిన నిబంధనల్లో 30 రోజుల వ్యాలిడిటీకి సంబంధించిన ఆప్షన్ కూడా ఉంది. దీంతో ప్రతి నెలా ఒకే తేదీన రీఛార్జ్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ఒక నెలలో ఆ తేదీ లేకపోతే ఆ నెల చివరి రోజున రెన్యువల్ జరిగేలా నిబంధనలు రూపొందించారు.

### డేటా అవసరం లేనివారికి ప్రత్యేక ప్లాన్లు

కొత్త నిబంధనల్లో మరో కీలక అంశం వాయిస్, ఎస్ఎంఎస్-ఓన్లీ స్పెషల్ టారిఫ్ వోచర్లు (రాఎం). ప్రస్తుతం టెలికాం సంస్థలు అందించే చాలా రీఛార్జ్ ప్లాన్లలో వాయిస్, ఎస్ఎంఎస్‌తో పాటు డేటా కూడా ఉంటుంది. అయితే ప్రతి వినియోగదారుడికి డేటా అవసరం ఉండదు. ముఖ్యంగా ఫోన్‌లో ఇంటర్నెట్ ఎక్కువగా ఉపయోగించని వారు కేవలం కాల్స్, ఎస్ఎంఎస్ కోసం రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారికి డేటా లేకుండా వాయిస్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉండే ప్రత్యేక ప్లాన్లు అందుబాటులోకి తీసుకురావాలని ట్రాయ్ నిర్ణయించింది. 30 రోజులు లేదా అంతకంటే తక్కువ వ్యాలిడిటీ ఉన్న వాయిస్, ఎస్ఎంఎస్, డేటా ఎస్‌టీవీలకు అనుగుణంగా వాయిస్, ఎస్ఎంఎస్-ఓన్లీ ఎస్‌టీవీలను కూడా టెలికాం ఆపరేటర్లు అందించాల్సి ఉంటుంది.

## అల్లకల్లోలంగా సముద్రం- అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం

మొదటి పేజి తరువాయి

పనిచేయటం దారుణమన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ప్రియాంక డిమాండ్ చేశారు. "ఇది పూర్తిగా చట్టవిరుద్ధం, పూర్తిగా అనైతికం. మన ఎన్నికల వ్యవస్థలో, ఎన్నికలను నిర్వహించే సంస్థల్లో అత్యున్నత స్థాయిలో ఉన్న ఈ వ్యక్తులకు పార్టీల పట్ల పక్షపాతం ఉందని ఇది స్పష్టంగా చూపిస్తోంది. వారికి పార్టీ పక్షపాతం ఉండటమే కాకుండా, ఆయా పార్టీల కోసం వారు క్రియాశీలకంగా ప్రచారం కూడా చేస్తున్నారు. అలాంటప్పుడు వారు నిష్పక్షపాతంగా ఎన్నికలను ఎలా నిర్వహించగలరు? ఈ పెద్దమనిషి చేసిన పూర్తిగా చట్టవిరుద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన పనుల పరంపరలో ఇది ఒకటి మాత్రమే. కాబట్టి వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలి. దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. ఢిల్లీతో పాటు ప్రతి జిల్లాలో మేం ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపాం."

**- ప్రియాంకాగాంధీ, వయనాడ్ ఎంపీ**

సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారు!

మరోవైపు, ఎస్ ఐఆర్ విషయంలో జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించిన రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్, ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గత పది నెలలుగా ఇతర ఎన్నికల కమిషనర్ల ప్రమేయం లేకుండా, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు. స్థానిక అధికారులను పక్కనపెట్టి ఢిల్లీలోని జు.జ.× చీజు ద్వారానే ఓటర్ల చేర్పులు, తొలగింపులు చేపట్టారని, ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండానే ఫారమ్-6లో మార్పులు చేశారని ఆయన విమర్శించారు. కొత్త చట్టం ప్రకారం సీఈసీకి నేర విచారణ నుంచి మినహాయింపు ఉన్నందున, చట్టబద్ధమైన రక్షణ లేని జుజ× చీజు నిర్వాహకురాలు సీమా ఖన్నాపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. చట్టవిరుద్ధంగా సాగిన ఈ నిర్ణయాల నేపథ్యంలో గత జూన్ నుంచి ఏప్రిల్ వరకు జరిగిన ఎన్నికలను రద్దు చేసే అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించాలని సిబల్ విజ్ఞప్తి చేశారు.

### సీజేపీకి మద్దతు తెలిపిన సోనమ్ వాంగ్‌చుక్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా అక్టోబర్ 2న 'కాక్రోచ్ జనతా పార్టీ' తలపెట్టనున్న ఆందోళనకు ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతు ప్రకటించారు. దేశంలో జవాబుదారీతనాన్ని, ఎన్నికల ప్రక్రియను మెరుగుపరిచేందుకు జరిగే ప్రయత్నాలకు తన మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ ఉద్యమంలో తాను భౌతికంగా పాల్గొనకపోవచ్చన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అనేది అత్యంత కీలకమని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. ఆ ప్రక్రియే దెబ్బతింటే, ఇక ప్రజాస్వామ్యానికి విలువేముంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వాలు తామిచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలన్నారు. లద్దాఖ్‌కు 6వ షెడ్యూల్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించి సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలను ఆయన పట్టించుకోలేదన్న మీడియా కథనాలతో దుమారం రేగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘంలో జవాబుదారీతనం కోరుతూ అక్టోబర్ 2న సీజేపీ ముంబయిలో ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించింది.

## సిరిసిల్లలో బూతుల సంస్కృతి చూపించొద్దు: సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

మొదటి పేజి తరువాయి



1,272 ఎకరాలు, సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమే భూపంపిణీ జరిగిందని గుర్తుచేశారు. అసెంబ్లీలో మాట్లాడిన ఆ 8,000 ఎకరాలు ఎక్కడున్నాయి, స్వాధీనం చేసుకున్నామని చెబుతున్న 2,400 ఎకరాల సర్వే నంబర్లు, గ్రామాలు, రైతుల వివరాలతో సమగ్రమైన శ్వేతపత్రం (వైట్ పేపర్) విడుదల చేసిన తర్వాతే సిరిసిల్లలో అడుగుపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆరోపణలు నిరూపించలేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. సిరిసిల్ల నేతన్నల సంక్షేమంపై లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ సీఎంకు సూటి ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏటా రూ. 250 కోట్ల నుంచి రూ. 1,000 కోట్ల టర్నోవర్‌తో కళకళలాడిన వస్త్ర పరిశ్రమ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తీవ్ర సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ చీరల పథకాన్ని రద్దు చేసి నేతన్నల పొట్టకొట్టారని మండిపడ్డారు. గతంలో ఇచ్చిన రూ. 300 కోట్ల బకాయిలకు గానూ ప్రభుత్వం ఇంకా చెల్లించాల్సిన రూ. 60 కోట్ల పెండింగ్ నిధులను ఎప్పుడు ఇస్తారో స్పష్టం చేయాలన్నారు. సిరిసిల్ల నేతన్నలకు 10 శాతం యార్న్ సబ్సిడీని ఎప్పుడు విడుదల చేస్తారు, నేతన్న బీమాను ఎందుకు పునరుద్ధరించడం లేదు, అపెరల్ పార్కును ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అలాగే రూ. 387.61 కోట్లతో ఏర్పాటు చేసిన వీవింగ్ పార్క్ షెడ్లను ఇతర అవసరాలకు కాకుండా నేతన్నలకే ఎప్పుడు కేటాయిస్తారో, పద్మశాలీ సంక్షేమ సంఘ భవన నిధులను ఎందుకు నిలిపివేశారో నిలదీశారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ హయాంలో రూ. 90 కోట్లతో 366 ఎకరాల్లో ప్రారంభించిన ఆక్వా పార్క్, నారాయణపూర్‌లో రూ. 100 కోట్లతో చేపట్టిన ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ పరిశ్రమలను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని కేటీఆర్ నిలదీశారు. రాజన్న సిరిసిల్ల ప్రాంతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన మెడికల్ కాలేజ్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ వంటి అనేక అభివృద్ధి పనులను కొనసాగించకుండా వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. సిరిసిల్ల పర్యటన సందర్భంగా జిల్లా అభివృద్ధికి కనీసం రూ. 1,000 కోట్ల నిధులు కేటాయించాలని, తన లేఖలోని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా కేవలం బూతులు మాట్లాడితే సిరిసిల్ల ప్రజలు తిప్పికొడతారని కేటీఆర్ హెచ్చరించారు.

## భారతదేశపు తొలి రైలు- జెండా ఊపి ప్రారంభించిన అమిత్ షా

మొదటి పేజి తరువాయి

ఎవరూ అవినీతి ఆరోపణలు చేయలేకపోయారని చెప్పారు. అర్థరహితంగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీని వాస్తవాలు, గణాంకాల ఆధారంగా చర్చకు రావాలని సవాలు చేయాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం గుజరాత్‌లోని సబర్మతి రైల్వే స్టేషన్ నుంచి భారతదేశపు (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ ) రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో షా ప్రసంగించారు. "2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వే వ్యవస్థలో అనేక నూతన సదుపాయాలను కల్పించడంతో పాటు వాటిని ఆధునీకరించారు. మోదీ ప్రభుత్వ హయాంలో 11,000 కిలోమీటర్ల రైలు కారిడార్‌ను 4-ట్రాక్ నెట్‌వర్క్‌గా మార్చే పనులు జరుగుతున్నాయి. దీనివల్ల రవాణా ఎంతో సులువు అవుతుంది. ప్రత్యేక సరకు రవాణా కారిడార్, ర్యాపిడ్ రైల్ సిస్టమ్, ప్రీమియం స్టేషన్లు, ఇవన్నీ మోదీ ప్రారంభించినవే. అంతేకాక, హైడ్రోజన్‌తో నడిచే రైలును కూడా ఆయనే ప్రారంభించారు. దీని ద్వారా సాంకేతికత కలిగిన టాప్ 4 దేశాల సరసన భారత్‌ను నిలబెట్టారు. సరుకు రవాణాను సులభతరం చేసి, రవాణా సామర్థ్యం పెంచేందుకు ముంబయి నుంచి వడోదరకు నడిపిన మొదటి 'లాంగ్ డబుల్ స్టాక్ కంటైనర్ రైలు' ట్రయల్ రన్ విజయవంతమైంది."



**- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

### 'ఆత్మనిర్భర్ భారత్' భావనలను బలోపేతం చేసిన మోదీ

మోదీ ప్రభుత్వం, రైళ్లలో 97 శాతం బయో-టాయిలెట్లను ఏర్పాటు చేసిందని, అలాగే 87 శాతం ఎూఎది కోచ్‌లను భారతదేశంలోనే తయారు చేశారని అమిత్ షా పేర్కొన్నారు. వీటితో పాటు రైల్వే విద్యుదీకరణ 70 శాతానికి పెరిగిందని, రైల్వే భద్రతకు సంబంధించి బడ్జెట్ 67 శాతం పెరిగిందని, అలాగే లోకోమోటివ్ (ఇంజిన్) తయారీ సామర్థ్యం కూడా 66 శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' భావనలను మోదీ బలోపేతం చేశారని చెప్పారు. '2015-16లో రైల్వేలు 293 కోట్ల లీటర్ల డీజిల్‌ను వినియోగించాయి. 2024-25 నాటికి ఇది 108 కోట్ల లీటర్లకు తగ్గింది. 2030 నాటికి ఇది సున్నాకి చేరుతుంది. ఫలితంగా విదేశీ కరెన్సీని ఆదా చేయగలుగుతాం' అని షా పేర్కొన్నారు. 2010-11లో ఏటా కేవలం 75 కి.మీ. మేర రైల్వే మార్గాల విద్యుదీకరణ జరగ్గా, 2023-24 నాటికి ఆ సంఖ్య 7,188 కి.మీ.కి పెరిగిందని షా చెప్పారు. అంతేకాదు, రైల్వే శాఖ 99.6 శాతం విద్యుదీకరణను పూర్తి చేసిందని, మిగిలిన 0.3 శాతాన్ని కూడా తాము పూర్తి చేస్తామని చెప్పారు. విద్యుదీకరణ విషయంలో చైనాలో 92 శాతం, స్పెయిన్‌లో 68 శాతం, ఫ్రాన్స్‌లో 60 శాతం, బ్రిటన్ వంటి దేశంలో 49 శాతం పురోగతి ఉంది. కానీ, భారత్‌లో మాత్రం దీన్ని 100 శాతానికి చేర్చే దిశగా తాము ముందుకు సాగుతామని షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూ.1500 కోట్లకు పైగా విలువైన ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు అమిత్ షా శంకుస్థాపన చేశారు. వీటిలో రైలు మార్గాల డబ్లింగ్ పనులు, రైలు ప్రమాదాలను నివారించే కవచ్ రక్షణ వ్యవస్థ, ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ, ఔూ+-12 ఎలక్ట్రిక్ లోకోమోటివ్ నిర్వహణ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఆయన ఇచ్చిన నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని మోదీ, ప్రజలను కోరారు. 138వ 'మన్ కీ బాత్'లో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు. భారత సైనికులు నియంత్రణ రేఖ దాటి ఉగ్రవాద స్థావరాలపై చర్యలు చేపట్టడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని మోదీ అన్నారు. దేశం చాలా కాలంగా ఉగ్రదాడుల వల్ల ఎదుర్కొన్న బాధకు ఈ చర్య నిర్ణయాత్మక ప్రతిస్పందనగా నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం 2016లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ ప్రపంచం ముందు భారత్ ఉగ్రవాద వ్యతిరేక విధానానికి ఒక కొత్త ఉదాహరణగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్‌లోని ఉరీలో ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి జరిగింది. ఈ దాడికి ప్రతిస్పందనగా సెప్టెంబర్ 28-29 రాత్రి నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌లపై భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది.

### జనగణనపై ప్రజలకు పిలుపు

'మన్ కీ బాత్'లో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను కూడా ప్రధాని ప్రస్తావించారు. జనగణనను జాతీయ బాధ్యతగా అభివర్ణించారు. ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని కోరారు. జనగణన సమయంలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని కూడా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. దేశ జనాభా, సామాజిక-ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమాచార సేకరణలో పౌరుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

### డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత

దేశంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు యువత ముందుకు రావడాన్ని ప్రధాని ప్రశంసించారు. 'నషా ముక్త్ యువ అభియాన్' ద్వారా యువత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తోందన్నారు. యువత తమంతట తామే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయడంతో పాటు, ఇతరులను కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారని మోదీ చెప్పారు. 'నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా యువత భాగస్వామ్యం పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.

### మోఢేరా గ్రామం ప్రస్తావన

గుజరాత్‌లోని చారిత్రాత్మక మోఢేరా సూర్య దేవాలయం వెయ్యేళ్ల ప్రస్థానాన్ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. విదేశీ దండయాత్రల సమయంలో ఈ ఆలయం ఎదుర్కొన్న విధ్వంసాన్ని, ఆ తర్వాత జరిగిన పునర్నిర్మాణాన్ని గుర్తుచేసుకున్నారు. అదే సమయంలో, ఈ గ్రామం దేశంలోనే మొట్టమొదటి 24×7 సోలార్ విలేజ్ గా మారడాన్ని ఆయన అభినందించారు. అలాగే మోఢేరాలో పర్యాటకుల కోసం అనేక వసతులను పెంచినట్లు ప్రధాని తెలిపారు. ఏటా జనవరిలో మకర సంక్రాంతి తర్వాత ఇక్కడ జరిగే 'మోఢేరా నృత్య ఉత్సవం'లో భారతీయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. భారతీయులందరూ జీవితంలో



ఒక్కసారైనా మోఢేరాను సందర్శించాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్‌లో ఓ యువకుడు నది పరిశుభ్రత చేపడితే సమాజం మొత్తం అండగా నిలిచిందని ప్రధాని మోదీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పురాతన బావులు, కోనేరులకు పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా పరిశుభ్రత కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఢిల్లీలో యువత పొడి, తడి చెత్తను వేర్వేరుగా సేకరించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జనగణన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ప్రతి పౌరుడు అందులో పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

### అశోక్ సింఘాల్‌కు నివాళి

విశ్వ హిందూ పరిషత్ మాజీ నేత అశోక్ సింఘాల్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనను స్మరించుకున్నారు. సమాజంలో ఉంటూనే సన్యాసిలా జీవితం గడిపారని పేర్కొన్నారు. రామజన్మభూమి ఉద్యమానికి సింఘాల్ అందించిన దిశ, అందులో ఆయన నింపిన శక్తిని మోదీ ప్రస్తావించారు. అయోధ్యలో నిర్మితమైన రామ మందిరాన్ని ఆయన కృషికి సంబంధించిన ఫలితంగా అభివర్ణించారు.

## 'మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం'- కరూర్ తొక్కిసలాట బాధితులకు విజయ్ నివాళి

మా కరూర్ బంధువుల జీవితాల్లోనూ, అలాగే తమిళనాడులోని మా ఆత్మీయుల హృదయాల్లోనూ మానని గాయంగా, చెరిగిపోని వేదనగా మిగిలిపోయిన ఒక విషాదకరమైన రోజు. మేము అంటే మేము, మా కరూర్ బంధువులు, అలాగే 'తమిళనాడు విక్టరీ అసోసియేషన్'కు చెందిన ఆత్మీయులు, అందరం కలిసి మాటల్లో చెప్పలేని దుఃఖాన్ని మోస్తున్నాం. మన హృదయాల్లో నిలుపుకున్న ఆత్మీయులను కోల్పోయి శోకిస్తున్న మనకు, మనమే పరస్పరం ఓదార్పుగా, అండగా, ఆశ్రయంగా నిలుద్దాం. జ్ఞాపకాలుగా నిలిచిపోయిన ఆ ఆత్మీయులందరికీ హృదయపూర్వక నివాళులు."

- విజయ్ , తమిళనాడు ముఖ్యమంత్రి

ప్రభుత్వ ఉద్యోగాలపై సుప్రీంకోర్టు స్టే

మరోవైపు, కరూర్ తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలన్న తమిళనాడు ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు నెల ప్రారంభంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. జస్టిస్ జెబీ పర్దివాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఆ అంశాన్ని పరిశీలించింది.

ఉపాధి కల్పించకుండా ఎందుకు?

తొక్కిసలాట ఒక దురదృష్టకర ఘటన అని, ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయారని ధర్మాసనం పేర్కొంది. ఈ ఘటనతో ప్రభావితమైన కుటుంబాలకు సహాయంగా ఉపాధి కల్పించకుండా ప్రభుత్వాన్ని ఎందుకు నిరోధించాలని ప్రశ్నించింది. మరణించిన వ్యక్తి కుటుంబానికి ఏకైక సంపాదనాపరుడిగా ఉన్న సందర్భంలో, బాధిత కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా ఎందుకు నిరోధించాలని ధర్మాసనం ప్రశ్నించింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించే అంశాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది.

హైకోర్టు ఏం చెప్పిందంటే?

మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ జులై 27న బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారు ఉన్నారని హైకోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 16 కింద ఉన్న హామీలకు ఈ నిర్ణయం విరుద్ధంగా ఉంటుందని హైకోర్టు అభిప్రాయపడింది. కరూర్ బాధితుల కుటుంబాల కోసం ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక విభాగాన్ని సృష్టించగలదా అనే అంశాన్ని కూడా పరిశీలించింది. ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాలతో పాటు కార్యనిర్వాహక అధికారాలు కూడా రాజ్యాంగ పరిమితులకు లోబడి ఉండాలని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

బంగారు ఉంగరాల పథకానికి విజయ్ శ్రీకారం

ఇదిలా ఉండగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని అందించే పథకానికి సీఎం విజయ్ సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. మదురైలోని రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఆసుపత్రి ఆడిటోరియంలో 25 మంది నవజాత శిశువులకు విజయ్ బంగారు ఉంగరాలను అందజేస్తారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలంటే బాలింతలు తమిళనాడు శాశ్వత నివాసులై ఉండాలని అధికారులు తెలిపారు. అలాగే గర్భధారణ, శిశు పర్యవేక్షణ వ్యవస్థలో నమోదు అయి ఉండటంతో పాటు =జ౧ ఐడీ కూడా కలిగి ఉండాలని చెప్పారు. తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే సమయంలో ప్రత్యేక సీరియల్ నంబర్ కలిగిన ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకింగ్‌లో ఉంగరాన్ని అందజేస్తామని అధికారులు వివరించారు. ఈ పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ.755 కోట్లు కేటాయించింది. తొలి విడతలో 1.28 లక్షల బంగారు ఉంగరాలను సిద్ధం చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే తల్లులు, శిశువులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు బంగారు ఉంగరాలను అందించే ఈ పథకం ద్వారా ప్రభుత్వ

# నిర్మల్ పోలీస్...మీ పోలీస్

**36 గంటల నిరంతర పోలీస్ బందోబస్తు.. ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవాలు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహణ**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27 (నిర్మల్) :** నిర్మల్ జిల్లాలో నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవాలు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ నాయకత్వంలో అత్యంత ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి. గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, ఇతర పోలీస్ అధికారులు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సుమారు 36 గంటల పాటు నిరంతరంగా విధుల్లో ఉండి, శాంతిభద్రతలను పటిష్టంగా పర్యవేక్షించారు. నిమజ్జన శోభాయాత్రలు జరిగే మార్గాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ ప్రాంతాల పర్యవేక్షణ, విగ్రహాల నిమజ్జన ప్రక్రియ, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ఎక్కడా చిన్న అవాంఛనీయ ఘటనకు కూడా తావులేకుండా నిమజ్జనోత్సవాలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా పూర్తి కావడానికి సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 36 గంటల పాటు నిర్విరామంగా విధులు నిర్వహించి గణేష్ నిమజ్జనోత్సవాలను ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి మలిదశ ఉద్యమాలలో ప్రజలను చైతన్యం చేసి, ఉద్యమ స్ఫూర్తిని నింపిన నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి, మలి ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా నల్లగొండ పాల కేంద్రం వద్ద గల వారి విగ్రహానికి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల మీడియా వారితో మాట్లాడుతూప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మలి ఉద్యమాల్లో ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన నాయకులని అన్నారు. ఉద్యమం కోసం తన ఇంటిని కార్యాలయంగా మార్చిన గొప్ప వ్యక్తి అని, ఆచార్య జయశంకర్ కొండా లక్ష్మణ్ బాపూజీ దస్ఫూర్తితోనే వారు చూపిన మార్గంలోని కెసిఆర్ రాజకీయ ప్రస్థానం సాగిందని, ఉద్యమ సమయంలో కానీ ప్రత్యేకత రాష్ట్ర సిద్ధి తర్వాత కానీ వాడు చూపిన మార్గంలోనే ముందుకు నడిచి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు, వారి ఆశయాలకు తూట్లు పొడుస్తూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు వారిని ఇంటికి సాగనంపటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు దత్త గణేష్, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్ నగరపార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ అధ్యక్షులు పల్రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, కార్పొరేటర్ మారగోని భవాని గణేష్, దొడ్డి రమేష్,.. ఎడవెల్లి సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, రావుల శ్రీనివాసరెడ్డి బొజ్జ వెంకటయ్య,మిరియాల యాదగిరి పెండెం ధనుంజయ, పెరిక కరణ్ జయరాజ్ మిర్యాల స్వామి, గంజి రాజేందర్, ఏఎస్ చక్రవర్తి.. వనపర్తి నాగేశ్వరరావు, చెరుపల్లి జయప్రకాష్, పున్న శ్రీహరి రాపోలు కరుణాకర్ జల్లా శీను, ఎండి నజీర్ రెండు విజయ్ వనం శేఖర్ కర్నాటి శివ వెంకన్న నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ అడుగుజాడల్లో రేవంత్ సర్కార్

**నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జన్మదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పాల కేంద్రం వద్ద ఉన్న బాపూజీ విగ్రహానికి నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ ఆశయ సాధనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిసి,ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,పేదలకు అందుబాటులో నూతన ఆసుపత్రులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, వివిధ కార్పొరేషన్లలో బీసీలకు పెద్దపీట వేసి వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నారని ఆయన కొనియాడారు. తన జీవిత ఆశయమైన సబ్బండ జాతుల తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఉద్యమ ఆకాంక్షలను, ఉద్యమకారులకు సరియైన గౌరవం ఇచ్చి వారికి తోడ్పాటు అందించిన రేవంత్ రెడ్డి నిజమైన దళిత బహు జన బంధువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ , ఆర్డిఓ యారాల అశోక్ రెడ్డి , ఎమ్మార్వో పరశురాం , రిటైర్ కలెక్టర్ చోల్లేటి ప్రభాకర్ పద్మశాలి ప్రముఖులు పొట్టబత్తిని సత్యనారాయణ , మిర్యాల యాదగిరి , దుడుకు లక్ష్మీనారాయణ , రాపోలు శరవయ్య , రాపోలు సతీష్ , రాపోలు పరమేశం , కర్నాటి యాదగిరి, మిర్యాల వెంకన్న , గంజి నాగరాజు , కొండూరు సత్యనారాయణ మరియు టీఎన్జీవో సంఘ నాయకులు, వివిధ ప్రముఖులు, పుర ప్రముఖులు, వివిధ సామాజిక సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు.

## పేట ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

**ఆసుపత్రి అందుబాటులో లేక మృత్యువాత పడుతున్న ప్రజలు**

**తక్షణ చర్యలు చేపట్టాలి**

**టి ఆర్ ఎస్ జిల్లా అద్యక్షుడు గవినోళ్ళ శ్రీనివాస్**



**లోకల్ గైడ్ :నారాయణపేట సెప్టెంబర్ 27 :** నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి పై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకు రావాలని తెలంగాణ రక్షణ సేన నారా యణపేట జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివా స్ డిమాండ్ చేశారు. ఆదివా రం టి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. జిల్లా ప్రభు త్వ ఆసుపత్రి సేవలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో లేకపోవ డంతో నారాయణపేట జిల్లాలోని ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుం బాలకు ఇది తీవ్ర ఆర్థిక భారంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఆసుపత్రి పరిస్థితి ని సమీక్షించి, అవసరమైన మౌలిక వసతులు, వైద్యు లు, వైద్య సిబ్బంది, మందు లు అత్యవసర వైద్య సేవల ను అందుబాటులోకి తీసు కురావాలని కోరారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన ప్రభు త్వ వైద్యం స్థానికంగానే అందేలా తగిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎలాంటి వైద్య సౌకర్యం అందుబా టులో లేక ప్రజలు అవస్థలు పడుతున్నారనీ తక్షణ వైద్యం అందక పట్టణానికి 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లే లోపే ప్రజలు మృత్యువాత పడుతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో తక్షణ వైద్యం కోసం ఆస్పత్రి ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా కార్యదర్శి పల్లెబండ నర్సిములు, నర్సాపూర్ లాలప్ప, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**లోకల్ గైడ్ :నారాయణపేట సెప్టెంబర్ 27:** దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నారాయణపేట బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ నివాసంలో వీక్షించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు ప్రతి అంశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతు సంక్షేమ పథకాల అమలు లో దేశ ప్రగతిలో పాలుపంచుకునే లా మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహిస్తున్న ఏకైక ప్రధాని నరేంద్రమోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కే.సత్య యాదవ్,కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ,ఎస్సీ మో ర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోశల్ వినోద్,కౌన్సిలర్ ప్రభాకర్,కే.శ్రీనివాస్,మోగులప్ప,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నల్గొండ జిల్లా దేవరకొండ కో ఆర్డినేటర్ గా మణికంఠ గౌడ్ నియామకం



**లోకల్ గైడ్ :నారాయణపేట సెప్టెంబర్ 27** :ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నియామకాలు చేపట్టింది. నల్గొండ జిల్లా నియోజకవర్గ దేవరకొండ నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా డా. మణి కంఠ గౌడ్ ను నియమిస్తూ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నియామకంపై జనసైనికు లు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డా. మణికంఠ గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పార్టీ అప్పగించిన నూతన బాధ్యతను సమర్థవంతం గా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్య పథకం వెల్నెస్ సెంటర్ లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మంలోని ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు**

**సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు దరఖాస్తు ఫారంలు జారీ**

**అక్టోబర్ 12 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఖమ్మం, సెప్టెంబర్-27: లోకల్ గైడ్:** ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్ ) వెల్నెస్ సెంటర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ -- 01 (రాజ-+), డెంటల్ డాక్టర్ -- 02 (రాజ-+), ఫిజియోథెరపిస్ట్ -- 02 (రాజ-+, దీజ-ూా-+) పోస్టులతో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు -- 01 (రాజ-+-××), నర్సింగ్ ఆఫీసర్ -03 (దీజ-ూా-+, రాజ-+, ా్షణ-ఎఱంఋుశ్రీ), ఫార్మసిస్ట్ - 02 (రాజ-+, దీజ-ూా-+) పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఫారంను సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 12 సాయంత్రం 4.00 గంటలలోపు సమర్పించాలని సూచించారు. నియామక ప్రక్రియ నిర్దేశిత నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనలకు లోబడి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారములు, నిబంధనలు, షరతుల కోసం ఖఖఖ.ప్రస్త్రప్రనెష్ఠుఎఘఎ.ఙశీఎ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కిలారి సుశీలకు ఎమ్మెల్యే సతీమణి నివాళి

**దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు పరామర్శ**



**కారేపల్లి , సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్ న్యూస్):** మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిలారి అప్పారావు మాతృమూర్తి కిలారి సుశీల ఇటీవల మృతి చెందగా, ఆదివారం మాదారంలోని ఆమె స్వగృహంలో దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సతీమణి మాలోత్ లలిత హాజరయ్యారు. సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కిలారి అప్పారావు కుటుంబ సభ్యులను మాలోత్ లలిత పరామర్శించి, సుశీల మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుశీలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హీరాలాల్, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, దారావత్ భీముడు, వాంకుడోత్ గాంధీ, కిలారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అధికారం దుర్వినియోగం

**తనిఖీ సందర్భంగా మహిళా టీచర్‌తో దురుసుగా వ్యవహరించారన్న ఫిర్యాదు.. సమగ్ర విచారణకు ఐఎఫ్‌టీయూ డిమాండ్**




**కారేపల్లి, సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్ న్యూస్) :** కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని కారేపల్లి మండలంలోని ఓ అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ సందర్భంగా మహిళా అంగన్వాడీ టీచర్‌తో అధికారులు దురుసుగా వ్యవహ రించారన్న ఫిర్యాదుపై ఐఎఫ్‌టీయూ స్పందించింది. ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఐఎఫ్‌టీయూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సుభహాన్ డిమాండ్ చేశారు. తనిఖీ సందర్భంగా శిశు అభివృద్ధి పథకం అధికారి, సంబంధిత పర్యవేక్షకురాలితో పాటు మరో సెక్టార్‌కు చెందిన పర్యవేక్షకురాలు కేంద్రానికి వచ్చినట్లు తెలిపారు. పరిశుభ్రత, కేంద్రం నిర్వహణ తదితర అంశాలపై టీచర్‌ను ప్రశ్నించిన సందర్భంలో ఆమెతో మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉందని సుభహాన్ పేర్కొన్నారు. గోడలపై ఉన్న పోస్టర్లను తొలగించడం, అభ్యంతరకర పదజాలం ఉపయోగించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయని తెలిపారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు విచారణ ద్వారానే వెలుగులోకి రావాల్సి ఉందని ఆయన అన్నారు. చిన్నారులు ఉన్న సమయంలో జరిగిన ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. తనిఖీలు నిర్వహించడం అధికారుల విధిలో భాగమేనని, కేంద్రాల నిర్వహణలో లోపాలు ఉంటే నిబంధనల ప్రకారం సూచనలు చేయడం, అవసరమైతే వివరణ కోరడం లేదా శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చని సుభహాన్ అన్నారు. అదే సమయంలో ఉద్యోగులతో వ్యవహరించే విధానం కూడా నిబంధనలకు అనుగుణంగా, గౌరవప్రదంగా ఉండాలని పేర్కొన్నారు. ఘటన సమయంలో కేంద్రంలో ఉన్న వారి వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు అందుబాటులో ఉన్న వీడియోలు, చిత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. విచారణలో ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ సిబ్బందికి గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాలని, అధికారిక తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సుభహాన్ కోరారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ సెంట్రల్ హాల్‌లో నేడు ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, విప్ అద్దంకి దయాకర్, శాసన సభ సెక్రెటరీ ఆర్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ "కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనియమని , స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ నేతగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం తన పదవులను సైతం త్యాగం చేసిన గొప్ప నాయకుడు బాపూజీ" అని అన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ఆనాడే గళమెత్తి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించిన నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా, తాను నమ్మిన సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడి పనిచేశారని కొనియాడారు. "పదవుల కంటే ప్రజల ఆకాంక్షలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా నిరూపించిన మహనీయుడు బాపూజీ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం బాపూజీ నిరంతరం కృషి చేశారని, సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభించాలన్నది ఆయన ఆకాంక్ష అని తెలిపారు. "కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆయన చూపిన ప్రజాసేవ, త్యాగం, సామాజిక న్యాయం మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం : కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టడంతో పాటు మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన ఆస్తులను సైతం దానం చేసిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఆయన సేవా, త్యాగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి. విజయలక్ష్మి, బీసీ సంఘ నాయకులు చిప్పా శ్రీనివాస్, ఇమ్మడి ఉదయ్ కుమార్, మోత్కూరి ధర్మారావు, బి. సత్యనారాయణ, గమలాపురం సత్యనారాయణ, కొదుమూరు సత్యనారాయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27 :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ అగ్రగామి నేత స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీపార్కు ఆనుకుని ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి, చిత్రపటానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలెక్టర్ ప్రజాప్రతినిధులు, బిసి, పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మగౌరవం, బడుగు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. పదవులు, అధికారాల కంటే ప్రజల హక్కులకే పెద్దపీట వేస్తూ ఆయన సాగించిన నిస్వార్థ ప్రజాసేవ, విలువలతో కూడిన రాజకీయ జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎంపీ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రక పాత్ర, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ఆయన పడిన తపన మరువలేనివని అన్నారు. యువత, కుల సంఘాలు అందరూ కలిసి పెద్ద ఎత్తున జయంతి కార్యక్రమాల్లో పాల్గొనాలని, మహనీయుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికీ చేరువ చేసేందుకు మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించుకున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐక్యమత్యంతో ఏదైనా సాధ్యమని, వచ్చే సంవత్సరం బాపూజీ జయంతి పెద్ద ఎత్తున నిర్వహించుకునే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమీకృత కలెక్టరేట్ భవనం, విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి సోనియా, బిసి, పద్మశాలి, వివిధ సంఘాల ప్రతినిధులు దత్తు, సత్యనారాయణ, రమేష్, రవీందర్, ఉషాన్న, ఆడెల్లు, ఆశమ్మ, పలువురు అధికారులు, సిబ్బంది, పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాబు111వ జయంతి సందర్భంగా నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దండలు తో నివాళులర్పించడం జరిగింది .బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ మాజీ మంత్రివర్యులు చేనేత పితామహుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న నామ్ మూడు తరాల ఉద్యమ నాయకుడు నిస్వార్థంతో ఉద్యమించినటువంటి నాయకుడు బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయవాద వృత్తి ఎన్నో కేసులువాదించినటువంటి నాయకుడు 97 ఏండ్ల వయసులో ఢిల్లీలో తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది అదిలాబాద్ జిల్లాలో అసిఫాబాద్ నియోజకవర్గంలో పూర్తి పెరిగి మన నల్గొండ ఉమ్మడి జిల్లాకు పెద్ద అనుబంధం కూడా ఏర్పరచుకున్నటువంటి నాయకులు గణనీయంగా ఉన్నటువంటి పద్మశాలీలకు ఏదో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాబూజీ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ .గంజి రాధా యాదగిరి కర్నాటి మచ్చ గిరి జేరిపోతుల లింగయ్య గౌడ్ తిరందాస్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ....

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవికి

రాజీనామా చేసిన త్యాగశీలి

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**ఖమ్మం సెప్టెంబర్ -27: లోకల్ గైడ్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా పాల్గొని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోష కరమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని, చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాస బాబు, జల్ల లక్ష్మీనారాయణ, పెండెం జనార్దన్, కమర్తపు గోపాలరావు, బండారు శ్రీను , మల్కా సురేష్, పిల్లలమర్రి కొండలరావు, పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం, పెండోట సోమేశ్వర చారి, జొల్ల వెంకటేశ్వర్లు, లింగన బోయిన పుల్లారావు, బాసటి హనుమంతరావు కూరపాటి సతీష్, మసనం సీతా రాములు, వల్లపు సోమరాజు, కోమటి లింగమూర్తి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలలో జన్మించి నాటి అన్యాయాన్ని ధిక్కరించిన వీర వనిత ఐలమ్మ.

చాకలి ఐలమ్మ పోరాటం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి కావాలి.

ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ కలిసి బెల్ట్ షాపులు లేకుండా చేయాలి.

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో జన్మించి నాటి అన్యాయాన్ని ధిక్కరించిన వీర వనిత ఐలమ్మ అన్నారు.చాకలి ఐలమ్మ పోరాటం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి కావాలి అని కోరారు.ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ కలిసి బెల్ట్ షాపులు లేకుండా చేయాలి అన్నారు.మునుగోడు ప్రాంతం గత కొన్ని ఏళ్లనుండి నుండి సాగునీరు లేక ఎడారిలా మారింది అన్నారు . గత ప్రభుత్వం శివన్న గూడెం రిజర్వాయర్ ఏర్పాటు చేస్తానని శంకుస్థాపన చేసి మధ్యలోనే వదిలేసింది అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సీఎం రేవంత్ రెడ్డి తో ఎన్నోసార్లు డిండి ప్రాజెక్టు నుండి వచ్చేలా ఏర్పాటు చేయాలని చెప్పాను .అదే విషయమై నకిరేకల్ సభలో సీఎంతో మాట్లాడి ఒప్పుకున్నాకే శాలువా కప్పాను. దానికి కూడా రేవంత్ రెడ్డిని మొన్నటి వరకు తిట్టి మంత్రి పదవి కోసమే కలిసానని బద్నాం చేస్తుండ్రు. తనకు మంత్రి పదవి ఇవ్వడం అనేది సీఎం రేవంత్ రెడ్డి చేతిలో లేదని, అధిష్టానం చేతిలోనే ఉంది అన్నారు . ఎల్బీనగర్ నుండి పోటీ చేస్తే రేవంత్ రెడ్డి తో పాటు అధిష్టానం మంత్రి పదవి ఇస్తానని చెప్పిన, మునుగోడు ప్రాంతం కోసమే ఇక్కడి నుండి పోటీ చేశా.నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంతో స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాట్లాడతాం .మిగిలిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ సమస్యలని తీర్చి అభివృద్ధి చేసుకోవాలి.

## ఆరు నెలలు అమెరికా పర్యటన ముగించుకొని చందానగర్ కు తిరిగి వస్తున్న

-మాజీ కౌన్సిలర్ కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి

-మనవరాలిని ఆశీర్వదించి సెప్టెంబర్ 28న విజయవంతంగా తిరిగి రానున్న సునీతమ్మ

-ఘన స్వాగతం సిద్ధమవుతున్న కుటుంబ సభ్యులు, అభిమానులు




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చందానగర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షురాలు, ప్రముఖ మహిళా నాయకురాలు కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి ఆరు నెలల అమెరికా పర్యటన ముగించుకుని సెప్టెంబర్ 28న ఉదయం హైదరాబాద్ కు తిరిగి రానున్నారు. ఆరు నెలల క్రితం అమెరికాలో ఉన్న తన కూతురు వద్దకు వెళ్లిన సునీత ప్రభాకర్ రెడ్డి, తన మనవరాలిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులతో గడిపి తిరిగి స్వదేశానికి వస్తున్నారు. ఆమె రాక సందర్భంగా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రభాకర్ రెడ్డి అభిమానులు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చందానగర్ డివిజన్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సునీత ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ గా ఉన్న సమయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. మహిళా సాధికారత, విద్య, వైద్య రంగాలలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం. అమెరికాలో ఉన్నప్పటికీ స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ వచ్చారు. సెప్టెంబర్ 28న ఉదయం హైదరాబాద్ చేరుకున్న అనంతరం నేరుగా చందానగర్ లోని తన నివాసానికి చేరుకోనున్నారు. ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున అభిమానులు, మహిళా సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తరలిరానున్నారు. కుటుంబ సభ్యులు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం.

## వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులలో అవగాహన.. రావ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రత్యేక ప్రదర్శన

-తడి-పొడి చెత్త వేరు పై పోస్టర్లతో చైతన్యం, 9వ తరగతి

-విద్యార్థుల వినూత్న ప్రదర్శనలకు ప్రశంసలు




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి ప్రతినిధి కృష్ణ):** పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు మియాపూర్‌లోని రావ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో వ్యర్థాల నిర్వహణ (వేస్ట్ మేనేజ్‌మెంట్) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు సమూహాలుగా పాల్గొని తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ-వ్యర్థాల వర్గీకరణతో పాటు వాటిని సరైన విధంగా నిర్వహించే పద్ధతులను పోస్టర్లు, నమూనాల ద్వారా ఆకట్టుకునేలా వివరించారు. "చెత్తను వేరు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రధానంగా ప్రచారం చేస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతను చాటిచెప్పారు. విద్యార్థులు వ్యర్థాలను ఇంటి నుంచే వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం వంటి అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. "మన చెత్త - మన బాధ్యత" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి విద్యార్థి తన ఇంటి నుంచే మంచి అలవాట్లను ప్రారంభించాలని పాఠశాల యాజమాన్యం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షవర్ధన్, మణీదీప్, దర్శన్, తనూజ, సన్యు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గంగారంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

రూ.53,001కు లడ్డూ వేలం.. దొంతి రవిశంకర్ ముదిరాజ్ కైవసం

శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు, యువత



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, సెప్టెంబరు 27 :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గంగారం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.లడ్డూ వేలంలో ఉత్సాహంగంగారంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు, యువత ఆసక్తిగా పాల్గొన్న వేలం పాటలో లడ్డూకు మంచి డిమాండ్ ఏర్పడింది. చివరకు రూ.53,001కు దొంతి రవిశంకర్ ముదిరాజ్ లడ్డూను కైవసం చేసుకున్నారు. నిర్వాహకులు ఆయనకు లడ్డూను అందజేశారు.నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా తరలించే సమయంలో భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేయడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో సాయి కిషోర్, దొంతి సాయి కృష్ణ, విశ్వతేజతో పాటు శ్రీకృష్ణ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

## సత్తుపల్లి మున్సిపాలిటీలో 6 వార్డుల్లో కలిపి సుమారు 3 కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు ప్రారంభించిన ....

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు .




**సత్తుపల్లి, సెప్టెంబర్,27: లోకల్ గైడ్:** సత్తుపల్లి మున్సిపాలిటీలో -- 7 వ వార్డ్, 9 వార్డ్, 16 వ వార్డ్,19 వ వార్డ్, 20 వ వార్డ్, 23 వ వార్డ్ లో ... సత్తుపల్లి మున్సిపాలిటీలో 7 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో మరియు 9 వ వార్డ్ లో 41 లక్షలు రూపాయలు తో మరియు 16 వ వార్డ్ లో 40 లక్షలు రూపాయలు తో మరియు 19 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో,20 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో మరియు 23 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో మొత్తం 6 వార్డ్ లు కలిపి సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్బంగా 3 కోట్లు రూపాయలు తో అభివృద్ధి పనులు ప్రారంభించిన... ...... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి గారు, డాక్టర్ మట్టా దయానంద్ గారు మరియు మున్సిపల్ చైర్మన్ రోహన బేగం కమల్ పాషా ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి గారికి, మంత్రివర్యులు శ్రీ తుమ్మల గారికి, శ్రీ పొంగులేటి గారికి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన.... రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ నరసింహ,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహన బేగం కమల్ పాషా,సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్,సీనియర్ నాయకులు బొంతు వేణు సుమలత,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ భూషణం, షరీఫ్, కర్నాటి విజయ్ కుమారి, దేవ జ్యోతి,తోట సుజాల రాణి,దేవి స్వీట్స్ శ్రీను, జగన్నాధం శ్రీను, శరత్, మట్టా ప్రసాద్, హకీమ్, పర్స రాము , పట్టణ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు , సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, అధ్యక్షులు సందీప్ గౌడ్, నాయకులు, ప్రజలు,లబ్ధిదారులు,మహిళలు పాల్గొన్నారు ....

## కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక యువజన కాంగ్రెస్.

గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలి.

పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వారికి తగిన ప్రాధాన్యత.

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన యువజన కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను గ్రామస్థాయిలో పటిష్టం చేయడానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నిటిని అర్హులైన వారికి చేరే విధంగా చూడాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీలో నిబద్ధతతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.నియోజకవర్గ, మండల కమిటీ లో ఉంటూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనని వారిని తొలగించి వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. సర్ కార్యక్రమంలో ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త భాగస్వాములై అర్హులైన ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. ఎక్కడైనా అరులైన ఓట్లు తొలగిస్తే తిరిగి వాటిని చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న నల్లగొండ-ఖమ్మం- వరంగల్ గ్రాడ్యుయేట్ ఎన్నికలు, ఖైరతాబాద్ ఉప ఎన్నికలలో యువజన కాంగ్రెస్ సత్తా చాటాల అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని నియమించిన వారి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇంచార్జ్ గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ లు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చురుకుగా పని చేస్తేనే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇప్పటికైనా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర గౌతమి, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి, కార్పొరేటర్ మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘునాథ్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్, నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మర్రెడ్డి భానుచందర్ రెడ్డి, కంచర్ల ఆనంద్ రెడ్డి ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

అంకమ్మ దేవాలయాల నిర్మాణాలకు 65 లక్షల రూపాయలు మంజూరు



**చింతకాని : లోకల్ గైడ్ ;** నాగులవంచ గ్రామంలో నాగులవంచ ఆర్ అండ్ బి రోడ్ రైల్వే కాలనీ అండర్ పాస్ వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క చెప్పారు. అంతేగాక నాగులవంచ లో అంకమ్మ దేవాలయాల నిర్మాణాలకు 65 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ , సునీల్ దత్, రాష్ట్ర గిదంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, రైల్వే కాలనీ గ్రామ సర్పంచ్ లేతాకుల నాగేంద్ర, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, నాగులవంచ సొసైటీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయమే బడుగు బలహీన వర్గాల బలం!

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి లో ఎమ్మెల్సీ కోదండరాం

ఆమనగల్లు లో ఘనంగా జయంతి వేడుకలు.. పాల్గొన్న పద్మశాలీలు, చేనేత కార్మికులు



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 27 :**స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు ఉద్యమించిన మహనీయుడు, పద్మశాలి ముద్దుబిడ్డ, చేనేత వర్గాల ఆత్మబంధువు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు ఆదివారం ఆమనగల్లు లో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితమంతా ప్రజా సేవకే అంకితం చేశారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులు సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నది బాపూజీ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ వర్గాల ఐక్యత, రాజకీయ సాధికారత కోసం బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికులు, పద్మశాలీల సంక్షేమం కోసం బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. పత్య నాయక్, ఆమనగల్లు జేఏసీ నాయకులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, స్థానిక ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు, గుర్రం కేశవులు, భీమనపల్లి దుర్గయ్య, గుజ్జరి శ్రీనివాస్, గుజ్జర్ తిరుపతయ్య, అప్పం శ్రీనివాస్, బాలాది పురుషోత్తం, ఎంగలి ప్రసాద్, అమ్మవారి పాండు, వెంకట్రావుపేట శేఖర్, భావనల శంకర్, బావల రమేష్, తెలంగాణ ఉద్యమ నాయకుడు పరమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పద్మశాలి కులబాంధవులు, చేనేత కార్మికులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఆమనగల్లు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఆమనగల్లు లో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**లోకల్ గెట్ ఆమనగల్లు సెప్టెంబర్27 :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని గ్రంథాలయం సమీపంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కౌన్సిలర్లు ఎంగలి భాగ్యమ్మ, నాగిళ్ల జగన్ ముఖ్య అతిథులుగా హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ఆయన అందించిన సమాజ సేవలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు చేసిన కృషి ఎన్నటికీ చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ చేసిన నిస్వార్థ సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో పద్మశాలి యువజన సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంగలి శ్రీధర్, గుద్దేటి మహేష్ నేత, ఎంగలి యాదగిరి, దోర్నాల ఈశ్వరయ్య, బావండ్ల భాస్కర్, చెరుకు యాదగిరి, ఎంగలి ప్రసాద్, సిరందాస్ గోపి, పాలాది శ్రీను, గుర్రం సురేష్, గాజుల తీర్పతయ్య, గుర్రం దినేష్, సొరంగ శివ, కోట అశోక్, బోడ నరేష్, అవ్వారి నిరంజన్, దోర్నాల గణేష్, కోట వివేక్, గుద్దేటి శివ, గాజుల వెంకటేష్, మాకం సాయి బాబా, గుర్రం సుధీర్, రచ్చ రామకృష్ణ, బాబు నేత, అంకం సత్యం, వనం యాదయ్య, మాకం శంకర్, పాలాది పురుషోత్తం, భీమనపల్లి సత్తయ్య, ఏలే కుమార్, భాను నేత, ఏలే సాయి, సురేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2026 కు దరఖాస్తుల ఆహ్వానం

### రూ.50 లక్షలకు పైగా ప్రైజ్ మనీ..డిసెంబర్ 11న హైదరాబాద్ లో గ్రాండ్ ఫినాలే

**పఠాన్ చేరు, సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** స్మార్ట్ ఐడియాథాన్ గా పేరొందిన గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2026 జాతీయ విద్యార్థి పిచింగ్ పోటీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినూత్న ఆలోచనలు, ప్రారంభ దశలో ఉన్న వెంచర్లను ప్రదర్శించేందుకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఇది చక్కని వేదిక. ఈ పోటీని గీతం ఐ-టీబీఐ, గీతం టెక్, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్, వధ్వాని ఫౌండేషన్, అమెరికాలోని బాలవికాస్ సహకారంతో గీతం వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), హైదరాబాద్, గీతం ఎంటర్ ప్రెన్యూర్స్ క్లబ్ (ఇ-క్లబ్) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఏడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఈ పోటీలో మొత్తం రూ.50 లక్షలకు పైగా బహుమతులు అందజేయనున్నారు. ఇందులో రూ.5.9 లక్షలకు పైగా నగదు బహుమతులు, రూ.44 లక్షలకు పైగా విలువైన వెంచర్ కోచింగ్, మెంటార్ షిప్, ఇంక్యుబేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రోగ్రాములు ఉన్నాయి. ఈ పోటీ రెండు విభాగాలలో నిర్వహిస్తారు. జూనియర్ ట్రాక్ 10-12 తరగతుల విద్యార్థుల కోసం కాగా, మెయిన్ ట్రాక్ 2025 నుంచి పట్టభద్రులైన, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఉద్దేశించారు. ప్లానెట్ అండ్ సస్టైనబిలిటీ, బయో ఎకానమీ అండ్ అగ్రికల్చర్, డీప్ టెక్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్, స్పోర్ట్స్ అండ్ ఫిట్ నెస్, డీ2సీ అండ్ కన్స్యూమర్ బ్రాండ్స్ అనే ఐదు అంశాలలో కాన్సెప్ట్, ప్రోటోటైప్ లేదా ఎంవీపీ దశలో ఆలోచనలను ప్రదర్శించవచ్చు. తొలుత ఆన్ లైన్ స్క్రీనింగ్, మెంటరింగ్ రౌండ్లు ఉంటాయి. జూనియర్ ట్రాక్ లో బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నంలో ప్రత్యక్ష ప్రాంతీయ రౌండ్లు నిర్వహిస్తారు. గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 11, 2026న గీతం హైదరాబాద్ క్యాంపస్ లో జరుగుతుంది. దరఖాస్తులకు చివరి తేది 2026 అక్టోబర్ 4 జూనియర్ ట్రాక్ కు రూ.499, మెయిన్ ట్రాక్ కు రూ.699 రిజిస్ట్రేషన్ ఫీజు. వివరాలకు http://gic.gitam.edu https://gevents.gitam.edu/registration/ODkyMg లింక్ ను సందర్శించాలని నిర్వాహకులు కోరారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మ దగ్ధం




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** దేశంలో ఓటు హక్కు ప్రక్రియను నాశనం చేస్తున్న కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ లోని క్లాక్ టవర్ సెంటర్లో జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వ చెప్పు చేతుల్లో ఉంటూ ఓటు హక్కును భ్రష్టు పట్టిస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల కమిషనర్ గా ఆయనను వెంటనే రాజీనామా చేయాలని లేని పక్షంలో తొలగించాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే దేశంలో బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరీ చేస్తుందని విమర్శించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ శ్యామ్ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర గౌతమి, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రామ్ సింగ్, యువజన కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కార్పొరేటర్ మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కె.వి.ఆర్ సతీష్, పవన్, రఘు మా రెడ్డి ,అజార్, రాము యాదవ్, భానుచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం చిన్న కలువల లో గౌరవెల్లి మురళీధర్ రావు చైర్మెన్ అధ్యక్షతన మహాజనసభ

**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 27(లోకల్ గైడ్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్న కలువల లో గౌరవెల్లి మురళీధర్ రావు చైర్మెన్ అధ్యక్షతన మహాజనసభ జరుపబడినది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు పాల్గొన్నారు.వారికి సంఘ కార్యదర్శి శాలువాతో సత్కరించారు అనంతరం సంఘ కార్యదర్శి వి రమేష్ సంఘం యొక్క జమా ఖర్చులు, ఆస్తులు అప్పులు, 2025 26 ఆడిట్ నివేదికలు, సంఘ వసూలు శాతం, ఇవ్వబడిన రుణములు, నిలువలు,చదివి వినిపించినారు ఈ సమావేశంలో హాజరైన వారి సమక్షంలో ఆమోదింపజేశారు. ముఖ్య అతిథులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ మాట్లాడుతూ గత పాలకవర్గాలు తీసుకున్న నిర్ణయాలతో సహకార సంఘం చాలా అభివృద్ధి చెందినది అన్ని గ్రామాలలో గోదాములు నిర్మాణం జరిగినవి.పెట్రోల్ పంపు నిర్మాణం.జరిగినవి సహకార సంఘం లో సకాలంలో రైతులకు సేవలు అందించారు. అలాగే నూతనంగా చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ వారి పాలకవర్గం శాసనసభ్యులు కి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా సహకార సంఘ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి రుణ వితరణ కానీ ఫర్టిలైజర్ యూరియా అమ్మకం నూతనంగా వ్యాపారాలు చేయుటకు సంఘమును మరింత అభివృద్ధి పరచుటకు శాసనసభ్యులు వారి ఆశీస్సుల తో తప్పకుండా ముందుకు తీసుకు వెళ్తామని తెలియజేసినారు.నూతనంగా చిన్నకలవల గ్రామంలో రైతు సోదరులకు అందుబాటులో వివాహ వేదిక నిర్మాణం తరుణంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారి సహకారంతో ఫంక్షన్ హాల్ నిర్మాణం రైతు సోదరులకు సంఘంలో గోల్డ్ లోన్ లాకర్ సౌకర్యం తోపాటు చిన్న బొంకూర్ గ్రామంలో మినీ మిల్క్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం నూతన గా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మురళీధర్ రావు కి పాలకవర్గ సభ్యులకు శాలువాతో సన్మానోత్సవం చేసినారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్ , సామ రాజేశ్వర్ రెడ్డి,సంఘ పరిధిలోని గ్రామాల సర్పంచులు ఏరుకొండ స్రవంతి రమేష్, మేకలపోచాలు, అబ్బోజు చారి, అట్ల కుమార్, సటు ఉత్తమ్ కుమారీ,ఆయా గ్రామాల ఉపసర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సహకార శాఖ అధికారులు అసిస్టెంట్ రిజిస్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, అనిల్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, తో పాటు సంఘ సభ్యులు రైతు సోదరులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహానికి ఆత్మీయ సత్కారం

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతకు ఘన సన్మానం



**మిడ్జిల్ , సెప్టెంబర్ 27, ( లోకల్ గ్రేట్):** మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో1994-1995 పదవ తరగతి బ్యాచ్ మున్ననూర్ గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహానికి గుర్తుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత విష్ణువర్ధన్ గౌడ్‌ను ఆయన బాల్య స్నేహితురాలు శ్రీమతి అవ్వారి శారద, ఆమె భర్త జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ బిక్షపతి ఆత్మీయంగా సన్మానించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనను ఘనంగా సత్కరించారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న బాల్య స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ జరిగిన ఈ సన్మానం మధురమైన జ్ఞాపకంగా నిలిచిందని పేర్కొన్నారు. విష్ణువర్ధన్ గౌడ్ ఉపాధ్యాయ వృత్తిలో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నీతి, నిజాయితీగా ముక్కు సూటిగా వ్యవహరిస్తూ న్యాయం, ధర్మం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. వారి ఆదర్శాలు భావితరాలకు అందించాల్సి ఉందన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో పాల కేంద్రం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1942 లో మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని,స్వాతంత్ర్యానంతరం ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారని తెలిపారు. నిక్కచ్చిగా, నీతి,నిజాయితీలతో ముక్కు సూటిగా వ్యవహరించిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ న్యాయాన్ని, ధర్మాన్ని పాటించాలని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ



కార్యాలయాలు, మండల కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయన సేవలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యం, తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. భువనగిరి నుంచి శాసనసభ్యుడిగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా



నిర్వహిస్తున్నారన్నారు .ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్ మామిడి కార్తీక్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబోతుల సత్యనారాయణ,బిసి జాతీయ నాయకుడు మిర్యాల యాదగిరి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూకుడు సత్యనారాయణ, పున్నా కైలాస్ నేత, ఎంబీసీ జాతీయ నాయకులు కొండూరు సత్యనారాయణ, ఎన్పిపి నాయకులు రషీద్, అధికారులు, బిసి సంగం నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘం చిన్న కలువల లో గౌరవెల్లి మురళీధర్ రావు చైర్మెన్ అధ్యక్షతన మహాజనసభ





**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 27(లోకల్ గైడ్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్న కలువల లో గౌరవెల్లి మురళీధర్ రావు చైర్మెన్ అధ్యక్షతన మహాజనసభ జరుపబడినది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు పాల్గొన్నారు.వారికి సంఘ కార్యదర్శి శాలువాతో సత్కరించారు అనంతరం సంఘ కార్యదర్శి వి రమేష్ సంఘం యొక్క జమా ఖర్చులు, ఆస్తులు అప్పులు, 2025 26 ఆడిట్ నివేదికలు, సంఘ వసూలు శాతం, ఇవ్వబడిన రుణములు, నిలువలు,చదివి వినిపించినారు ఈ సమావేశంలో హాజరైన వారి సమక్షంలో ఆమోదింపజేశారు. ముఖ్య అతిథులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ మాట్లాడుతూ గత పాలకవర్గాలు తీసుకున్న నిర్ణయాలతో సహకార సంఘం చాలా అభివృద్ధి చెందినది అన్ని గ్రామాలలో గోదాములు నిర్మాణం జరిగినవి.పెట్రోల్ పంపు నిర్మాణం.జరిగినవి సహకార సంఘం లో సకాలంలో రైతులకు సేవలు అందించారు. అలాగే నూతనంగా చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ వారి పాలకవర్గం శాసనసభ్యులు కి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా సహకార సంఘ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి రుణ వితరణ కానీ ఫర్టిలైజర్ యూరియా అమ్మకం నూతనంగా వ్యాపారాలు చేయుటకు సంఘమును మరింత అభివృద్ధి పరచుటకు శాసనసభ్యులు వారి ఆశీస్సుల తో తప్పకుండా ముందుకు తీసుకు వెళ్తామని తెలియజేసినారు.నూతనంగా చిన్నకలవల గ్రామంలో రైతు సోదరులకు అందుబాటులో వివాహ వేదిక నిర్మాణం తరుణంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారి సహకారంతో ఫంక్షన్ హాల్ నిర్మాణం రైతు సోదరులకు సంఘంలో గోల్డ్ లోన్ లాకర్ సౌకర్యం తోపాటు చిన్న బొంకూర్ గ్రామంలో మినీ మిల్క్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం నూతన గా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మురళీధర్ రావు కి పాలకవర్గ సభ్యులకు శాలువాతో సన్మానోత్సవం చేసినారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్ , సామ రాజేశ్వర్ రెడ్డి,సంఘ పరిధిలోని గ్రామాల సర్పంచులు ఏరుకొండ స్రవంతి రమేష్, మేకలపోచాలు, అబ్బోజు చారి, అట్ల కుమార్, సటు ఉత్తమ్ కుమారీ,ఆయా గ్రామాల ఉపసర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సహకార శాఖ అధికారులు అసిస్టెంట్ రిజిస్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, అనిల్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, తో పాటు సంఘ సభ్యులు రైతు సోదరులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు నిర్మల్ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిరసన



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27నిర్మల్ :** కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మహబూబ్నగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### జేపీఎన్‌సీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ నూతన చైర్మన్‌గా, రామకృష్ణ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(లోకల్ గైడ్ ప్రతినిధి) :** తెలంగాణ చౌరస్తాలోని రెడ్‌క్రాస్ భవన్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో జేపీఎన్‌సీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ నూతన చైర్మన్‌గా, రామకృష్ణ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ కె.ఎస్. రవికుమార్, వైస్ చైర్మన్ రామకృష్ణలను రక్తదాత, అన్నదాత, సామాజిక కార్యకర్త, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్, నేషనల్ ఉమెన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్, స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మణి మాణి ఆనంద్ కుమార్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మణి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి, పెద్దఎత్తున రక్తాన్ని సేకరించాలని కోరారు. రక్తం అవసరమైన రోగులకు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే యువతతో పాటు మరింత మంది రక్తదాతలను ప్రోత్సహించి, కొత్త రక్తదాతలను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ ప్రజలకు సేవలందించాలని నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులను కోరుతూ డాక్టర్ మణి ఆనంద్ కుమార్ వారికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్ట్ టి.కే. రమేష్‌కి ఘన నివాళి

### పీఏసీఎస్ సమావేశంలో రెండు నిమిషాలు మౌనం



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్) :** టీవీ9, సిటీ కేబుల్ సీనియర్ జర్నలిస్ట్ టి.కే. రమేష్ మృతి తీరని లోటని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోగల ఎలిగేడు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సర్వసభ్య సమావేశంలో రమేష్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే పాత్రికేయుడిగా టికే రమేష్ సుల్తానాబాద్, ఎలిగేడు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో సేవలు అందించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన రమేష్ ఇక లేరనే వార్త ఎంతో బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు, ఎలిగేడు మండల,విలేకరులు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అడ్డ కూలీల కష్టాలు

### సిబ్బంది లేక తెరుచుకోని కార్మిక సంక్షేమ సహాయ కేంద్రం



రెక్కాడితే కానీ డొక్కాడని భవన నిర్మాణ రంగ కార్మికులు రోడ్లపైన ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకేంద్రంలో కూలీ పనుల కోసం ఉదయం నుంచే పడిగాపులు కాస్తున్నారు. వారి కోసం ప్రత్యేకంగా ఆర్అండ్బి విశ్రాంతి భవనం సమీపంలో కార్మిక సంక్షేమ సహాయ కేంద్రాన్ని నిర్మించారు. 15 రోజుల కిందట రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వర్చువల్ విధానంలో దీన్ని ప్రారంభించారు. కార్మికులకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలు అందించేందుకు ఆ కేంద్రంలో సిబ్బందిని నియమించకపోవడంతో అందుబాటులోకి రావడం లేదు. ఆదిలాబాద్ పట్టణంలో నేతాజీ కూడలి, పంజాబౌచౌక్. శివాజీ కూడలి, దస్నాపూర్ పెట్రోల్ బంక్ సమీప ప్రాంతం కూలీల అడ్డాలుగా పేరుగాంచాయి. పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది కార్మికులు ఉదయం అడ్డాల వద్దకు చేరుకుని పనుల కోసం ఎదురు చూస్తుంటారు. ఎండలు మండినా, వర్షాలు కురిసినా వారికి ప్రత్యేకంగా ఆశ్రయం అంటూ ఏదీ లేకపోవడంతో ఇన్నాళ్లూ ఇబ్బందులు పడ్డారు. వారి కోసం ప్రభుత్వం రూ.35 లక్షలతో కార్మిక సంక్షేమ సహాయ కేంద్రాన్ని నిర్మించింది. మూత్రశాలల నిర్మాణ పనులు పూర్తి కాకున్నా ప్రారంభించారు. కార్మిక సంక్షేమ సహాయ కేంద్రంలో కార్యకలాపాలు కొనసాగాలంటే డాటా ఎంట్రీ ఆపరేటర్తో పాటు వాచ్మెన్, స్వీపర్ను నియమించాల్సి ఉంది. తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి కేంద్రం నిర్వహణ, సిబ్బంది జీతభత్యాలు చెల్లించాలి. మండలి ప్రత్యేకంగా సమావేశమై సిబ్బంది నియామకంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కేంద్రం ప్రారంభోత్సవానికి ముందే సిబ్బందిని నియమించాల్సి ఉండగా ఆలస్యం జరగడంతో కేంద్రానికి తాళం వేసి ఉంది. త్వరగా కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కార్మికులు కోరుతున్నారు. లేఖ రాశాం ముత్యంరెడ్డి, కార్మికశాఖ సహాయ కమిషనర్ కార్మిక సంక్షేమ సహాయ కేంద్రంలో సిబ్బందిని నియమించాలని భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలికి లేఖ రాశాం. సిబ్బంది నియామకం పూర్తి కాగానే కేంద్రంలో కార్యకలాపాలు ప్రారంభం అవుతాయి.

## రైతుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం కృషి

### రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని

### సూపర్ ఎల్ నినో ప్రభావం

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్) :** ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్లో ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 137 వ సర్వసభ్య సమావేశంలోముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా టీవీ9 సిటీకేబుల్ పాత్రికేయమిత్రులు టికే రమేష్ మృతిపట్ల వారికి సంతాపన్ని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కేసీఆర్ కుటుంబానికే వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని అలాగే ధరణి పేరుతో పదేళ్లలో భూదోపిడీ జరిగిందని ఆరోపించారు అలాగే ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికే మేలు జరిగిందని పేదల భూములు గల్లంతయ్యాయని అన్నారు.22ఏూపై రాద్ధాంతం చేసిన బీఆర్ఎస్ నేతల ఆస్తులుబయటపడుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు.బినామీ పేర్లతో కేసీఆర్ కుటుంబానికి ఇంకా ఎన్ని వేల కోట్ల ఆస్తులు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఈ సందర్భంగా అన్నారు అలాగే 22ఏూ పరిధిలో ఉన్నది 3 లక్షల 76 వేల ఎకరాలు మాత్రమే కోటి ఎకరాలంటూ హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క కూడా రాలేదని కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. అలాగే సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉన్నందున వర్షాలపై ప్రభావంఉంటుందని.ఖరీఫ్‌లో అవసరాల మేరకు రెండు తడులకు ఎస్సారెస్పీ నీరు అందించి పంటలను కాపాడతామని హామీ ఇచ్చారు. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీ. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
www.localguidenews.com
సోమవారం -28 - సెప్టెంబర్ - 2026

# రోలర్ కోస్టర్ రైడ్ వల్ల మెదడుపై ప్రభావం ఉంటుందా?

కాలిఫోర్నియాలో ఎక్స్2 రోలర్ కోస్టర్‌పై కేసులు

100 మందికిపైగా గాయాలైనట్లు ఫిర్యాదులు

రైడ్‌లో వేగం, ఆకస్మిక మలుపుల వల్ల మెడ, మెదడుపై ప్రభావం

తల వేగంగా కదలడం వల్ల మెదడుపై ఒత్తిడి

అరుదుగా మెదడులో రక్తస్రావం



ఒక్కసారిగా ఆకాశంలోకి దూసుకెళ్లడం.. క్షణాల్లో కిందికి జారిపడటం.. మలుపుల మీద మలుపులు తిరగడం.. ఇదే రోలర్ కోస్టర్ థ్రిల్. కానీ అదే వేగం, అదే ఉత్కంఠ కొన్నిసార్లు శరీరంపై తీవ్ర ప్రభావం చూపొచ్చు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఓ రోలర్ కోస్టర్‌పై వచ్చిన ఫిర్యాదులు ఇప్పుడు ఈ అంశంపై మళ్లీ చర్చకు తెరతీశాయి.

100 మందికి పైగా ఫిర్యాదులు

కాలిఫోర్నియాలోని సిక్స్ ఫ్లాగ్స్ మ్యాజిక్ మౌంటెన్‌లో ఉన్న 'ఎక్స్2' రోలర్ కోస్టర్‌పై పలువురు కేసులు వేశారు. ఈ రైడ్ కారణంగా మెదడుకు గాయాలయ్యాయని బాధితులు ఆరోపించారు. 100 మందికిపైగా ఇదే తరహా సమస్యలను నివేదించినట్లు వారి తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. జులై 12 నుంచి ఈ రైడ్‌ను మూసివేశారు. కొంతమంది తీవ్ర తలనొప్పి, అయోమయం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలతో ఆసుపత్రికి వెళ్లారు. ఓ మహిళకు మెదడులో రక్తస్రావం జరగడంతో అత్యవసర శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది.

అసలు గాయం ఎలా అవుతుంది?

రోలర్ కోస్టర్‌లో వేగం ఒక్కసారిగా పెరగడం, వెంటనే తగ్గడం సాధారణమే. దీంతో తల కూడా వేగంగా కదులుతుంది. ముఖ్యంగా తల ముందుకు, వెనక్కి, పక్కలకు బలంగా కదలడం మెడపై ఒత్తిడిని పెంచుతుంది. కొన్ని రైడ్లలో సీట్లు కూడా తిరుగుతుంటాయి. ఎక్స్2లో ప్రయాణికుల సీట్లు 360 డిగ్రీలు తిరుగుతూ ముందుకు సాగుతాయి. ఇలాంటి భ్రమణ కదలికలు తలపై అదనపు ప్రభావం చూపొచ్చు.

### మెదడులో రక్తస్రావం.. అరుదైన ముప్పు

చాలా సందర్భాల్లో తీవ్రమైన సమస్యలు కనిపించకపోయినా, అరుదుగా మెదడు చుట్టూ రక్తస్రావం, రక్తనాళాలకు గాయాల వంటి సమస్యలు నమోదయ్యాయి. రక్తనాళం చిట్లితే రక్తం గడ్డకట్టి స్ట్రోక్‌కు దారితీసే అవకాశం కూడా ఉంటుంది. మెడ, వెన్నెముకకు గాయాలు కూడా సంభవించొచ్చు. ముఖ్యంగా మెడ సమస్యలు, గతంలో తలకు గాయాలు, నరాల సంబంధిత సమస్యలు ఉన్నవారు హై-ఇంటెన్సిటీ రైడ్ల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

రైడ్ తర్వాత ఈ లక్షణాలుంటే?

రోలర్ కోస్టర్ నుంచి దిగిన తర్వాత తీవ్రమైన తలనొప్పి, పదేపదే వాంతులు, తల తిరగడం, అయోమయం, స్పృహ కోల్పోవడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత, మాట తడబడటం, చూపు సమస్యలు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. సాధారణంగా వచ్చేదే అనుకుని నిర్లక్ష్యం చేయకూడదు. థ్రిల్ కోసం రైడ్ ఎక్కే ముందు పార్క్ నిర్వాహకులు ఇచ్చే వయసు, ఎత్తు, ఆరోగ్య హెచ్చరికలను తప్పకుండా పాటించడం మంచిది.

# జెన్-ఆల్ఫాకి ఎప్పటికీ దీని గురించి తెలియకపోవచ్చు!




జెన్-ఆల్ఫా (2010 నుంచి 2025 మధ్య జన్మించిన వారు) పెరుగుతున్న ప్రపంచంలో స్క్రీన్‌లు, స్మార్ట్ డివైస్‌లు జీవితంలో సహజ భాగాలు. వారికి ఇంటర్నెట్ లేకుండా గడిచిన రోజులు కథల్లో వినే విషయాల్లా అనిపించే అవకాశం ఉంది. డిజిటల్ కనెక్షన్ ఎప్పుడూ అందుబాటులో ఉండటంతో "ఆఫ్‌లైన్ జీవితం" అనే భావనే ఈ కొత్త తరానికి అపరిచితంగా మారుతోంది. జెన్ ఆల్ఫా వాళ్లు ఇంటర్నెట్, డిజిటల్ పరికరాలను వాడుతూనే పెరుగుతున్నారు. అది వారి రోజువారీ జీవితంలో సహజ భాగంగా మారిపోయింది. వారు చదవడం, వినోదం పొందడం, కొత్త విషయాలు తెలుసుకోవడం, విసుగొచ్చినప్పుడు లేదా ఒంటరిగా అనిపించినప్పుడు మాట్లాడడం వంటి పనులన్నీ ఎక్కువగా డిజిటల్ పరికరాలు, ఆన్‌లైన్ వేదికల ద్వారానే చేస్తున్నారు. అంతకుముందున్న తరాలవారికి ఆన్‌లైన్‌లో ఉండటం ఒక కార్యకలాపం. వారు లాగిన్ అయ్యేవారు, అంతర్జాలంలో కొంత సమయం గడిపేవారు, తర్వాత లాగ్ ఆఫ్ అయ్యేవారు. జెన్ ఆల్ఫాకు మాత్రం ఇంటర్నెట్ అనేది వారు పెరిగే వాతావరణంగా మారిపోయింది. జెన్ ఆల్ఫా తరం కంటే ముందు ఉన్న తరాలు ఇంటర్నెట్ లేకుండా కూడా జీవితాన్ని గడిపాయి. ప్రత్యక్షంగా మనుషులను కలుసుకోవడం, బయట ఆటలు ఆడటం, పుస్తకాల ద్వారానే సమాచారం తెలుసుకోవడం వంటి "ఆఫ్‌లైన్" జీవన విధానాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేని తొలి తరంగా జెన్ ఆల్ఫా తరం మారవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. అంటే ఇంటర్నెట్ లేని జీవితం ఎలా ఉండేదో జెన్ ఆల్ఫా వారికి పూర్తిగా తెలియకపోవచ్చు. అంటే పిల్లల జీవితంలోని అన్ని దశల్లో, అన్ని విధాలుగా వర్చువల్ సంస్కృతి పెరుగుతోంది. డిజిటల్ ప్రపంచంలో జరిగే సామాజిక, విద్యా, వినోద కార్యకలాపాలకే వారు పరిమితం అవుతున్నారు. జెన్ ఆల్ఫాకు సాంకేతికత కేవలం వినోదం లేదా అభ్యాసానికి ఉపయోగించే సాధనం కాదు. సమాచారం పొందడం, సంభాషించడం, తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అనుభవించడం వంటి విషయాల్లో అది ప్రధాన మార్గంగా మారుతోంది.

### బ్లాక్‌బోర్డుల నుంచి స్మార్ట్‌బోర్డుల వరకు..

కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళ్తే.. మనం బ్లాక్‌బోర్డులను ఉపయోగించేవాళ్లమని గుర్తుకు వస్తుంది. ఉపాధ్యాయులు బోర్డులపై రాసేవారు. విద్యార్థులు వాటిని కాపీ చేసేవారు. యువతపై ప్రభావం చూపుతూ వేగవంతమైన సాంకేతికత ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తోంది. 2025లో భారత్‌లోని స్కూళ్లలో తరగతి గదుల??లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. బ్లాక్‌బోర్డుల స్థానంలో స్మార్ట్‌బోర్డులు వచ్చాయి. ఇప్పుడు విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించడానికి ఎక్కువగా రాయడం లేదు. వీడియోలు చూపిస్తున్నారు, పీడీఎఫ్‌లు తెరిచి బోధిస్తున్నారు. మన తల్లిదండ్రులు మన చిన్నతనంలో చెప్పిన "ఫోన్ ఎక్కువగా చూడొద్దు, కళ్లపై ప్రభావం పడుతుంది" లేదా "స్క్రీన్ సమయం తగ్గించు" అనే మాటలు ఇప్పుడు పనిచేయడం లేదు. ఒకప్పుడు దృష్టి మళ్లించే వస్తువులుగా భావించిన అదే స్క్రీన్లు ఇప్పుడు తరగతి గదులు, గ్రంథాలయాలు, చదువులో భాగస్వాములుగా మారాయి.

### బియ్యం బస్తాల్లా బ్యాగులు ఉండేవి కదా..

పాఠశాల బ్యాగు పరిస్థితి మీకు గుర్తుండే ఉంటుంది. బియ్యం బస్తాల్లా బ్యాగులను మోసుకెళ్లేవాళ్లం. 6వ తరగతికే వెన్నునొప్పి వచ్చేది. ఐదారు సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు ఉండేవి. జెన్ ఆల్ఫా పిల్లల సంగతే వేరు. తేలికైన బ్యాగులు ఉంటున్నాయి. కొన్ని స్కూళ్లకు పిల్లలు బ్యాగులు లేకుండానే వెళ్తున్నారు. ఎందుకంటే పాఠ్యపుస్తకం ఇప్పుడు పీడీఎఫ్ రూపంలో ఉంది. నోట్స్ గూగుల్ డాక్‌లో ఉన్నాయి. హోం వర్క్ గూగుల్ క్లాస్‌రూమ్‌లో ఇస్తున్నారు. చదువుకు సంబంధించిన అనేక విషయాలు వాట్సాప్ గ్రూపుల్లో లింక్ రూపంలో వస్తున్నాయి. అన్నీ టాబ్లెట్ లేదా ల్యాప్‌టాప్‌లోని ఒక ఫోల్డర్‌లో క్రమబద్ధంగా, సెర్చ్ చేయడానికి సులభంగా ఉంటాయి. గత తరాలు పుస్తకాలను చదవడం నేర్చుకున్నాయి. నేటి విద్యార్థులు వీడియోలు, సామాజిక మాధ్యమాలు, ఆగ్మెంటెడ్ రియాలిటీ, కృత్రిమ మేధస్సు ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం నేర్చుకుంటున్నారు. ఆగ్మెంటెడ్ రియాలిటీ అంటే డిజిటల్ చిత్రాలు, సమాచారం జోడించి చూపే సాంకేతికత. జెన్ ఆల్ఫా, స్క్రీన్ల మధ్య బంధం ఇప్పటికే పెరుగుతుండగా, కోవిడ్-19 మహమ్మారి దాన్ని మరింత వేగవంతం చేసింది. దాదాపు మూడు సంవత్సరాలు విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. తరగతులకు హాజరయ్యారు, పరీక్షలకు సిద్ధమయ్యారు, అసైన్‌మెంట్‌లు సమర్పించారు, స్నేహ సంబంధాలు కూడా పరికరాల ద్వారానే కొనసాగించారు. స్క్రీన్లు ఆప్షన్‌గా కాకుండా అత్యవసరంగా మారాయి. దీనిలో ఉన్న మంచి విషయం నిజమే. వీడియోలో అగ్నిపర్వత విస్ఫోటనాన్ని చూసే పిల్లవాడు లేదా రంగులతో కూడిన కిరణజన్య సంయోగక్రియ చలనచిత్రాన్ని చూసే పిల్లవాడు... బోర్డుపై గీసిన చాక్ చిత్రాన్ని చూసే పిల్లవాడితో పోల్చితే దాన్ని భిన్నంగా అర్థం చేసుకుంటాడు. ఇప్పుడు "పుస్తకం ఇంట్లో మరిచిపోయాను" అనే మాట లేదు. "అన్నీ నా చేతిలోనే ఉన్నాయి" అనే పరిస్థితి వచ్చింది. విద్యార్థులు అదే స్క్రీన్‌పై వారు యూట్యూబ్ చూస్తారు, స్నేహితులతో సంభాషిస్తారు. జెన్ ఆల్ఫా పిల్లవాడికి ఏదైనా అర్థం కాకపోతే పేరాను మళ్లీ చదవడు.. వీడియో కోసం వెతుకుతాడు. అది 8 నిమిషాల కంటే ఎక్కువ ఉంటే, అవసరమైన భాగానికి నేరుగా వెళ్లిపోవచ్చు. ఇప్పుడు దాదాపు ప్రతి ప్రశ్నకు వెంటనే సమాధానం లభిస్తుంది. మిలీనియల్స్, జెన్ జెడ్ తరాలకు ఆఫ్‌లైన్‌లో ఉండటం రోజువారీ జీవితంలో సాధారణ భాగం. జెన్ ఆల్ఫాకు "ఆఫ్‌లైన్" క్రమంగా ఒక అనుభవం కంటే ఒక భావనగా మారవచ్చు. వారు దాని గురించి వింటారు గానీ, తరచుగా అనుభవించకపోవచ్చు.

# రైళ్లలో గర్భిణులకు లోయర్ బెర్త్.. ఆన్‌లైన్‌లో కేటాయించకపోయినా పొందే మార్గం ఇదే!

రైళ్లలో ప్రయాణించే గర్భిణులకు లోయర్ బెర్త్‌పై ప్రాధాన్యత

ఖాళీగా ఉన్న బెర్త్‌లను మెడికల్ సర్టిఫికెట్‌తో టీటీఈ ద్వారా పొందే వెసులుబాటు

గర్భిణులకు ఆన్‌లైన్‌లో ఆప్షన్ కల్పించాలని ఢిల్లీ హైకోర్టులో పిటిషన్





వివిధ కోచ్‌లలో గర్భిణులు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక కోటా

రైళ్లలో ప్రయాణించే గర్భిణులకు భారతీయ రైల్వే నిబంధనల ప్రకారం లోయర్ బెర్త్ పొందేందుకు పూర్తి హక్కు ఉంది. ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో లోయర్ బెర్త్ కేటాయించకపోయినా, వారు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దాన్ని పొందవచ్చు. ఈ అంశంపై ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో దీనికి సంబంధించిన నియమ నిబంధనలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం ఉన్న రైల్వే నిబంధనల ప్రకారం.. సీనియర్ సిటిజన్లు, 45 ఏళ్లు పైబడిన మహిళలు, గర్భిణులకు లోయర్ బెర్త్‌ల కేటాయింపులో ఆటోమేటిక్ విధానంలో ప్రాధాన్యత ఇస్తారు. స్లీపర్ క్లాస్ కోచ్‌లో దాదాపు ఆరు నుంచి ఏడు లోయర్ బెర్త్‌లను, 3ఏసీ కోచ్‌లో నాలుగు నుంచి ఐదు, 2ఏసీ కోచ్‌లో మూడు నుంచి నాలుగు లోయర్ బెర్త్‌లను ఈ కేటగిరీల కోసం ప్రత్యేకంగా రిజర్వ్ చేస్తారు. ఈ కోటా ద్వారా చాలా మందికి ప్రయాణం సులభతరం అవుతుంది. అయితే, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్‌లో టికెట్లు బుక్ చేసుకునేటప్పుడు గర్భిణులు నేరుగా లోయర్ బెర్త్ కోసం అభ్యర్థించేందుకు లేదా గ్యారెంటీగా పొందేందుకు ప్రస్తుతం ఎలాంటి ఆప్షన్ లేదు. ఆటోమేటిక్ అలాట్‌మెంట్‌లో లోయర్ బెర్త్ రాని గర్భిణులు, ప్రయాణానికి ముందు తమ గర్భాన్ని ధ్రువీకరించే మెడికల్ సర్టిఫికెట్‌తో సమీపంలోని రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను సంప్రదించి అభ్యర్థించవచ్చు. ప్రయాణం ప్రారంభమయ్యాక, ట్రైన్‌లోని ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ)ని కూడా సంప్రదించవచ్చు. రద్దు కావడం వల్ల గానీ, ఇతర కారణాల వల్ల గానీ ఏదైనా లోయర్ బెర్త్ ఖాళీగా ఉంటే, టీటీఈ దానిని నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో గర్భిణులకు కేటాయించే అధికారం కలిగి ఉంటారు. ఈ ఆన్‌లైన్ సమస్యపై ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. గర్భిణులు డిజిటల్‌గా లోయర్ బెర్త్‌ను అభ్యర్థించేందుకు వీలుగా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు, ఐఆర్‌సీటీసీలను హైకోర్టు ఆదేశించింది. రైల్వే పాలసీలో ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో దానికి తగిన సౌకర్యం లేకపోవడాన్ని కోర్టు గమనించింది. గర్భంతో ఉన్న సమయంలో పై బెర్త్‌లు ఎక్కడం కష్టంగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రయాణికుల సౌకర్యం కోసం ఈ నిబంధనలను రూపొందించారు.

# ఉదయం లేవగానే ఫోన్ చూడొద్దు.. 5 నిమిషాలు ఇలా చేస్తే రోజంతా ప్రశాంతంగా!

శ్వాసపై దృష్టి పెట్టి ప్రశాంతంగా కూర్చోవాలి

సహజంగా వచ్చే ఆలోచనలను ఆపొద్దు

చుట్టూ వినిపించే శబ్దాలను గమనించాలి

శరీరంలో ఒత్తిడి ఉందో లేదో గుర్తించాలి



5 నిమిషాలు కుదరకపోతే 2 నిమిషాలతో మొదలుపెట్టొచ్చు

ఉదయం నిద్ర లేవగానే చాలామందికి ముందుగా గుర్తొచ్చేది ఫోనే. ఒక్కసారి స్క్రీన్ ఆన్ చేస్తే చాలు.. మెసేజ్‌లు, నోటిఫికేషన్లు, వార్తలు, సోషల్ మీడియా పోస్టులు వరుసగా మన దృష్టిని ఆకర్షిస్తాయి. మన రోజు మొదలయ్యేలోపే మనసు ఎన్నో విషయాలతో నిండిపోతుంది. అయితే.. ఫోన్ అందుకునే ముందు కేవలం ఐదు నిమిషాలు ప్రశాంతంగా గడిపితే ఎలా ఉంటుంది? పెద్దగా ఏమీ చేయాల్సిన అవసరం లేదు. మెడిటేషన్ యాప్ అవసరం లేదు. ప్రత్యేకమైన మ్యూజిక్ కూడా అక్కర్లేదు. ఆ ఐదు నిమిషాలు స్క్రీన్‌కు దూరంగా ఉంటే చాలు.

మనసుకు సమయం ఇవ్వండి

సౌకర్యంగా కూర్చోండి. ఫోన్‌ను కాస్త దూరంగా పెట్టండి. కళ్లు మూసుకోవచ్చు లేదా కిటికీలోంచి బయటకు చూడొచ్చు. నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ దానిపై కాసేపు దృష్టి పెట్టండి. మనసులో ఆలోచనలు రావడం సహజమే. ఏదైనా పని గుర్తొచ్చినా, రోజు గురించి ఆలోచించినా ఇబ్బంది లేదు. ఆ ఆలోచనను బలవంతంగా ఆపాల్సిన అవసరం లేదు. మళ్లీ శ్వాసపై లేదా చుట్టూ వినిపించే శబ్దాలపై దృష్టి పెట్టండి.

మొదట్లో ప్రశాంతంగా అనిపించకపోవచ్చు

మొదటి రోజే మనసు ప్రశాంతంగా అయిపోతుందని అనుకోవద్దు. పెండింగ్ పని గుర్తుకు రావచ్చు. ఎవరికో పంపాల్సిన మెసేజ్ గుర్తు రావచ్చు. ఆఫీస్ పని గురించి ఆలోచనలు మొదలవ్వొచ్చు. ఐదు నిమిషాలు ఎప్పుడు పూర్తవుతాయో కూడా చూడాలనిపించొచ్చు.

ఇదంతా సహజమే. మైండ్‌ఫుల్‌నెస్ అంటే అసలు ఆలోచనలు లేకుండా కూర్చోవడం కాదు. మన దృష్టి ఎక్కడికి వెళ్లిందో గుర్తించి.. దాన్ని మెల్లగా ప్రస్తుత క్షణంపైకి తీసుకురావడం.



మైండ్‌ఫుల్‌నెస్ ఆధారిత విధానాలు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడొచ్చని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే వివిధ అధ్యయనాల్లో ఫలితాలు ఒకేలా లేవని, నిర్దిష్ట పద్ధతులు, ఫలితాలపై మరింత పరిశోధన అవసరమని పరిశోధకులు చెబుతున్నారు.

ఇలా ప్రయత్నించండి

మొదటి నిమిషం: ప్రశాంతంగా కూర్చొని సహజంగా శ్వాస తీసుకోండి.

తర్వాత రెండు నిమిషాలు: చుట్టూ వినిపించే శబ్దాలను గమనించండి. పక్షుల శబ్దం, వాహనాల శబ్దం, ఫ్యాన్ శబ్దం.. ఏదైనా కావచ్చు.

నాలుగో నిమిషం: మీ శరీరం ఎలా ఉందో గమనించండి. భుజాలు బిగుసుకున్నాయా? దవడ దగ్గర ఒత్తిడి ఉందా? ఇంకా నిద్ర మత్తు ఉందా?

చివరి నిమిషం: ఆ రోజు మీరు సాధించాలనుకునే ఒక్క విషయాన్ని గుర్తు చేసుకోండి. పెద్ద లక్ష్యం కావాల్సిన అవసరం లేదు. ఓ ముఖ్యమైన పని పూర్తి చేయడం కావచ్చు. ఎవరి మీదా తొందరపడకుండా మాట్లాడటం కావచ్చు. ఆ తర్వాత ఫోన్ తీసుకోండి.

ఐదు నిమిషాలే.. కానీ క్రమం మారుతుంది. ఇక్కడ ముఖ్యమైన విషయం ఐదు నిమిషాల వ్యవధి కాదు. నిద్ర లేవగానే ప్రపంచం నుంచి సమాచారం తీసుకోవడం కంటే ముందు.. మీకు మీరు కొంత సమయం ఇవ్వడం.

రోజూ ఐదు నిమిషాలు సాధ్యంకాకపోతే రెండు నిమిషాలతో మొదలుపెట్టొచ్చు. కుర్చీలో కూర్చున్నా సరే. కిటికీ దగ్గర ఉన్నా సరే. ధ్యానం కోసం ప్రత్యేకమైన ప్రదేశం, పరుపు, సువాసన కొవ్వొత్తులు అవసరం లేదు.

ఉదయం లేచిన వెంటనే ప్రతిదానికీ స్పందించకుండా.. కాసేపు ఆగడం మాత్రమే ఈ చిన్న అలవాటు ఉద్దేశం. కొన్ని రోజుల తర్వాత ఆ ప్రశాంతమైన ఐదు నిమిషాల కోసం మీరు ఎదురుచూసే సమయం రావచ్చు.

# 'మెటాలో ఇక భారీ తొలగింపులు ఉండకపోవచ్చు'




సోషల్ మీడియా దిగ్గజం మెటా కృత్రిమ మేధస్సు ఆధారిత సంస్థగా రూపాంతరం చెందే క్రమంలో ఉద్యోగులకు సంబంధించి కొన్ని పొరపాట్లు జరిగాయని దాని అధినేత మార్క్ జుకర్‌బర్గ్ అంగీకరించారు. అంతర్గత మెమోలో ఉద్యోగులను ఉద్దేశించి, వేగంగా మారుతున్న ఏఐ ప్రపంచంలో ఇలాంటి సవాళ్లు సహజమని జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. "ఈ మార్పుల సంక్లిష్టత దృష్ట్యా మేము తప్పులు చేశాం. భవిష్యత్తులో కూడా కొన్ని తప్పిదాలు జరిగే అవకాశం ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మెటా సంస్థ తన వ్యాపార వ్యూహాన్ని పూర్తిగా ఏఐ చుట్టూ పునర్వ్యవస్థీకరిస్తోంది. ఇందుకోసం డేటా సెంటర్లు, ఏఐ మౌలిక సదుపాయాలు, సూపర్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులపై వందల బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. ఈ క్రమంలో సంస్థలో విస్తృత స్థాయి పునర్నిర్మాణం చేపట్టింది. మే నెలలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 శాతం ఉద్యోగులను తొలగించగా, మరో 7,000 మంది ఉద్యోగులను ఏఐ సంబంధిత బృందాలకు బదిలీ చేసింది. అయితే ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను తగ్గించే ప్రయత్నంలో జుకర్‌బర్గ్ కీలక హామీ ఇచ్చారు. "ఈ ఏడాది సంస్థవ్యాప్తంగా మరోసారి భారీ స్థాయి ఉద్యోగ కోతలు ఉంటాయని మేము భావించడం లేదు" అని స్పష్టం చేశారు. ప్రపంచ పరిస్థితులు వేగంగా మారుతున్నందున అతిగా హామీలు ఇవ్వలేనప్పటికీ, సంస్థాగత స్థిరత్వాన్ని కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏఐ మోడళ్ల శిక్షణ కోసం బదిలీ చేసిన ఉద్యోగులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. అవసరమైతే కొన్ని విభాగాల్లో తగ్గించిన సిబ్బందిని తిరిగి ఇతర బృందాలకు మార్చే అవకాశమూ ఉంటుందని చెప్పారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగుల నైపుణ్యాలను వినియోగించుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మెటాలో జరిగిన ఏఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణపై కొంత అసంతృప్తి కూడా వ్యక్తమవుతోంది. కొత్తగా ఏర్పాటైన ఏఐ విభాగాల్లో పని స్వరూపం, బాధ్యతలపై కొందరు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు జూలైలో భారీ ఏఐ హ్యాకథాన్, టీమ్ ఈవెంట్లు నిర్వహించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఏఐ పోటీలో ముందంజలో నిలవాలన్న లక్ష్యంతో మెటా దూసుకెళ్తున్నప్పటికీ, ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, సంస్థాగత మార్పులను సమతుల్యం చేయడం కంపెనీకి ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారింది.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com


# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి.. 11 మంది మృతి

పాకిస్థాన్‌లో పోలీసు చెక్‌పోస్ట్‌పై ఆత్మాహుతి దాడి

ఈ ఘటనలో 11 మంది మృతి, 30 మందికి గాయాలు

పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడి

దాడికి బాధ్యత ప్రకటించుకున్న తెహ్రీక్-ఇ-తాలిబన్

ఢిల్లీ: పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి మారణహోమం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం చోటుచేసుకున్న ఆత్మాహుతి దాడిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోగా,



మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని ఒక రహదారి పక్కన ఉన్న పోలీసు చెక్‌పోస్ట్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో నింపిన వాహనంతో వచ్చిన ఆత్మాహుతి బాంబర్, చెక్‌పోస్ట్ సమీపంలోకి రాగానే తనను తాను పేల్చుకున్నాడు. ఈ పేలుడు ధాటికి ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. ఈ ఘటనలో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘాతుకానికి తమదే బాధ్యతని పాకిస్థానీ తాలిబన్‌గా పిలిచే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ప్రకటించింది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయి. ప్రధానంగా టీటీపీ, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి వేర్పాటువాద సంస్థలు వరుస దాడులకు పాల్పడుతున్నాయి. ఈ తాజా ఘటనతో దేశంలోని భద్రతా వ్యవస్థలోని లోపాలపై మరోసారి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ‘పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు’..

# ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?


బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు

విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి

పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ

వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు

పెట్టుబడికి భౌతిక బంగారం కన్నా ఈటీఎఫ్‌లు మేలంటున్న నిపుణులు



ఢిల్లీ: అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున్న ధన్‌తేరస్, దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాన్ని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాన్ని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన్న ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాన్ని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతున్నారు. పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉన్నవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు. కేవలం పెట్టుబడి కోసమైతే, భౌతిక బంగారానికి బదులుగా గోల్డ్ ఈటీఎఫ్‌లు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఉత్తమ ప్రత్యామ్నాయాలని ఆయన వివరించారు. ఏదేమైనా, ప్రధాని పిలుపునకు అసలైన పరీక్ష రాబోయే పండగల సీజన్‌లోనే ఎదురుకానుంది.

## టూరిజంలో దూసుకెళుతున్న భారత్..

# ఏకంగా రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం

భారత పర్యాటక రంగంలో భారీ వృద్ధి నమోదు

2025లో 428 కోట్లకు చేరిన దేశీయ పర్యాటకుల సంఖ్య

విదేశీ పర్యాటకుల రాకతో రూ. 2.76 లక్షల కోట్ల ఆదాయం

ఈ-వీసా, ఏఐ టెక్నాలజీతో డిజిటల్ టూరిజంకు పెద్దపీట

దేశ జీడీపీలో 5.22% వాటాతో 8.46 కోట్ల ఉద్యోగాల కల్పన

ఢిల్లీ: భారత పర్యాటక రంగం గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక చోదకశక్తిగా మారుతోంది. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2025 సంవత్సరంలో దేశీయ పర్యాటకుల సంఖ్య ఏకంగా 428.55 కోట్లకు చేరుకోగా, విదేశీ పర్యాటకుల సంఖ్య 2.53 కోట్లకు పెరిగింది. దీని ద్వారా దేశానికి రూ. 2,76,831 కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించింది. 2023-24 ఆర్థిక



సంవత్సరంలో పర్యాటక రంగం దేశ జీడీపీకి 5.22% వాటాను అందించడంతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా 8.46 కోట్ల మందికి ఉపాధి అవకాశాలను కల్పించిందని ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యాటక రంగం 2024లో గ్లోబల్ జీడీపీలో 10% వాటాను (10.9 ట్రిలియన్ డాలర్లు) కలిగి ఉండటం గమనార్హం. ఈ ఏడాది ‘డిజిటల్ ఎజెండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్’ థీమ్‌తో పర్యాటక దినోత్సవం జరగనుండగా, ఆ దిశగా భారత్ ఇప్పటికే కీలక అడుగులు వేస్తోంది. ఈ-వీసా, ‘ఇన్‌క్రెడిబుల్ ఇండియా’ డిజిటల్ ప్లాట్‌ఫామ్, నిధి వంటి కార్యక్రమాలతో డిజిటల్ టూరిజం వ్యవస్థను బలోపేతం చేస్తోంది. ముఖ్యంగా 2014లో 43 దేశాలతో ప్రారంభమైన ఈ-వీసా సౌకర్యం ఇప్పుడు 172 దేశాల పౌరులకు అందుబాటులోకి వచ్చింది. దేశంలోని 37 విమానాశ్రయాలు, 38 ఓడరేవులు సహా మొత్తం 88 అంతర్జాతీయ పోర్టుల ద్వారా ప్రవేశానికి అనుమతి ఇస్తున్నారు. ప్రస్తుతం భారత్ జారీ చేస్తున్న మొత్తం వీసాలలో 78% ఈ-వీసాలే ఉండటం, 95% దరఖాస్తులను 72 గంటల్లోనే ప్రాసెస్ చేస్తుండటంతో విదేశీ పర్యాటకులకు ప్రయాణం సులభతరమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ‘ఇన్‌క్రెడిబుల్ ఇండియా’ ప్లాట్‌ఫామ్ ద్వారా పర్యాటకులకు వర్చువల్ అనుభూతిని అందిస్తున్నారు. దీని సహాయంతో రియల్-టైమ్ వాతావరణ సమాచారం, నగరాల విశేషాలు, ఇతర ప్రయాణ సేవలను వ్యక్తిగతంగా అందించడం సాధ్యమవుతోంది. వీటితో పాటు స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్, క్రూయిజ్ టూరిజం వంటి పథకాల ద్వారా కొత్త పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ స్థానికులకు జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నారు. దేశంలో పర్యాటక రంగం ఆర్థిక ప్రభావాన్ని ‘టూరిజం శాటిలైట్ అకౌంట్’ (టీఎస్ఏ) ద్వారా అధికారికంగా లెక్కిస్తున్నారు.

# చందమామ చిక్కేదెవరికి?

మానవసహిత ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్న చైనా

అమెరికాకు పోటీగా పరిశోధనలు

దశాబ్దాల తర్వాత జాబిల్లిపై అమెరికా దృష్టిసారించిన మరుక్షణమే చైనా సైతం తన అంతరిక్ష పరిశోధనలకు చందమామను కేంద్రస్థానంగా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా రాకెట్లు, వ్యోమనౌకలు, ల్యాండర్‌లతో రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతోంది. 2028కల్లా చంద్రునిపై ‘ఆర్టిమిస్ ప్రోగ్రామ్’ద్వారా మానవసహిత ప్రయోగాలను పునరుద్ధరించాలని అమెరికా ప్రణాళికలు రచించింది. ప్రతిరంగంలో అమెరికాతో పోల్చుకుని ఆ దిశగా పావులు కదిపే చైనా ఇప్పుడు శాస్త్ర పరిశోధనలు, అంతరిక్ష వనరులు, దేశ ప్రయోజనాలే పరమావధిగా ముందడుగు వేస్తోంది. దీంతో ఒక్కసారిగా చంద్రుని కేంద్రంగా అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనల పోటీకి తెరలేచింది.

చైనా ఎలా సంసిద్ధమవుతోంది?

మానవసహిత ప్రయాణాలు సాధ్యమయ్యేలా అత్యంత శక్తివంతమైన లాంగ్ మార్చ్--10 రాకెట్‌ను చైనా అభివృద్ధి చేస్తోంది. దీనికి సంబంధించిన తక్కువ కాలానికి ఇంజిన్‌ను పూర్తి లేదా పాక్షిక సామర్థ్యంతో మండించడం(క్రిటికల్ స్టాటిక్ ఫైర్), ప్రయోగశాలలో రాకెట్ సామర్థ్యాన్ని పరీక్షించడం(లో ఆటి?టట్యూట్ డెమోన్?రస్టేషన్ టెస్ట్)లను విజయవంతంగా పూర్తిచేసింది. వ్యోమగాములను మోసుకెళ్లే పునర్ వినియోగ క్యాపర్?స్యల్ ‘ది మెంగ్‌జోయూ’ను చైనా పరీక్షిస్తోంది. ఈ క్యాప్సూల్‌తో డైనమిక్ ప్రెషర్ విధానంలో వ్యోమగాములు తప్పించుకునే టెస్ట్‌ను విజయవంతంగా పరీక్షించింది. ప్రయోగవేదిక నుంచి వ్యోమనౌక గాల్లోకి లేచేటప్పుడు హఠాత్తుగా అగ్నిప్రమాదం లాంటివి జరిగితే వ్యోమగాములు తప్పించుకునే మ్యాక్స్ క్యూ అబోర్ట్ టెస్ట్‌నూ విజయవంతంగా పరీక్షించింది. చైనా వ్యోమగాముల(టైకోనాట్స్)ను చందమామ ఉపరితలం మీదకు తీసుకెళ్లే తిరిగి కక్ష్యలోకి తీసుకొచ్చే ‘ది లాన్యే లూనార్’ల్యాండర్‌నూ చైనా పరీక్షిస్తోంది. లాన్యే అంటే చందమామను హత్తుకోవడం. ఈ పదాన్ని మావో జెడాంగ్ తన కవితలో తొలిసారిగా ఉపయోగించారు. సిమ్యులేషన్ సమయంలో ఈ ల్యాండర్.. ల్యాండింగ్, టేకాఫ్‌లను అత్యంత ఖచ్చితత్వంతో పూర్తిచేసిందని చైనా ఇటీవలే ప్రకటించింది. చందమామపైకి లాంగ్ మార్చ్--10 రాకెట్ పలు మార్లు ప్రయోగాలకు అనువుగా ప్రయోగవేదికలను విస్తరిస్తున్నారు. లాంచ్‌ప్యాడ్లు, ట్రాకింగ్ స్టేషన్లు, అనుబంధ భవనాలను నిర్మిస్తున్నారు. దీంతో హైనాన్‌లోని వెన్‌చాంగ్ స్పేస్‌క్రాఫ్ట్ లాంచ్‌సైట్‌లో



నిర్మాణపనులు వేగవంతమయ్యాయి. వ్యోమగాములతో కూడిన డీప్--స్పేస్ ఆపరేషన్ల కోసం ఇతర కీలక వసతులను అందుబాటులోకి తెస్తున్నారు.

చందమామ మీదకు వెళ్లేది ఎప్పుడు?

మరో నాలుగేళ్లలో తొలి వ్యోమగాముల బృందాన్ని చందమామ మీద దింపాలని చైనా లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకు సంబంధించిన పనులన్నీ షెడ్యూల్ ప్రకారం చకచకా జరుగుతున్నాయని ‘ది చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ’ప్రకటించింది. “ప్రయోగ పరీక్షలు అన్నీ విజయవంతమవుతూ, మౌలికసదుపాయాల కల్పన పూర్తవుతూ లక్ష్యాన్ని చేరువచేస్తున్నాయి. అంతరిక్ష చరిత్రలో సరికొత్త మైలురాయిని త్వరలో చేరుకోబోతున్నాం”అని స్పేస్ ఏజెన్సీ పేర్కొంది.

ఈ ఏడాది బిజీబిజీ..

2026లో బిజీ షెడ్యూల్‌తో చైనా దూసుకుపోతోంది. సొంతంగా నిర్మించుకున్న అంతరిక్ష కేంద్రం ‘తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్’కు రెండు సార్లు వ్యోమగాములను పంపనుంది. సరకులను పంపేందుకు ఒక ప్రయోగం చేయనుంది. ఒక టైకోనాట్‌ను ఒక పూర్తి ఏడాదికాలం అక్కడే ఉంచనుంది. తద్వారా సుదీర్ఘకాలంపాటు అంతరిక్షంలో ఉంటే ఎలాంటి అనారోగ్య పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావొచ్చు? అనే అంశంపై అధ్యయనంచేయనుంది. కొత్త మాడ్యూళ్లను తీసుకెళ్లేందుకు హాంకాంగ్, మకావూ నుంచి ఇద్దరు టైకోనాట్స్‌ను అంతరిక్ష కేంద్రానికి పంపనుంది. పాకిస్తాన్ వంటి అంతర్జాతీయ భాగస్వామ్య దేశాల వ్యోమగాములకు చైనా స్పేస్‌స్టేషన్ స్వాగతం పలకనుంది.

నాసా మిషన్‌లో వచ్?చన మార్పులేంటి?

2027లో దిగువ కక్ష్యలో తొలుత ఒక వ్యోమనౌకను ప్రయోగించనుంది. వాణిజ్య ల్య?యదర్లతో అనుసంధానం కోసం రిహార్సల్ చేయనుంది. ఈ కమర్షియల్ ల్యాండర్లను స్పేస్‌ఎక్స్, బ్లూ ఆరిజిన్ సంస్థలు రూపొందిస్తున్నాయి. మరో రెండు నెలల్లో ఆర్టిమిస్--2 ప్రాజెక్ట్‌ను అమెరికా చేపట్టనుంది. వ్యోమగాములతో బయల్దేరే వ్యోమనౌక చంద్రుని సమీప కక్ష్యలోకి వెళ్లి అక్కడి నుంచి జాబిలి సమాచారాన్ని సేకరిస్తుంది. చంద్రుని స్వల్ప గురుత్వాకర్షణ శక్తినే వడిసెలా వాడుకుని తిరిగి భూమి దిశలో పయనించనుంది. 2027లో ఆర్టిమిస్--3 ఆ తర్వాత 2028లో ఆర్టిమిస్--4ను అమలుచేయనుంది.

మళ్లీ చందమామపై దృష్టి ఎందుకు సారించారు?

చంద్రుని దక్షిణ ధృవంలోని బిలాల్లో ఘనరూప నీరు ఉందని తాజా పరిశోధనలు బలంగా చెబుతున్నాయి. ఈ నీటిని ఉపయోగించుకుని అక్కడ వ్యోమగాముల కోసం స్థిరనివాసాలు ఏర్పాటుచేయాలని అమెరికా భావిస్తోంది. అక్కడి నుంచి అంతరిక్ష ప్రయోగాలు చేయాలని ఆశిస్తోంది. అరుణ గ్రహంపై యాత్రకు జాబిలిని మజిలీగా మార్చుకోవాలని భావిస్తున్నారు. హీలియం--3 అనే అరుదైన ఐసోటోప్ చందమామపై సమృద్ధిగా ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వ్యోమగాములు అక్కడ స్థిరపడ్డాక ఈ ఐసోటోప్‌తో కేంద్రక సంలీన చర్య ద్వారా నిరంతరాయంగా కరెంట్‌ను ఉత్పత్తిచేసి విద్యుత్ అవసరాలను తీర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# కొన్ని క్యాన్సర్లను నివారించొచ్చు

38% కేసులకు ముందస్తుగా అడ్డుకట్ట

ఏటా 71 లక్షల మందిని కాపాడవచ్చు

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వెల్లడి

స్పెషల్ డెస్క్: క్యాన్సర్.. ప్రపంచాన్ని వణికిస్తున్న అత్యంత భయంకరమైన వ్యాధి. ఏటా ఒక కోటి మంది ఈ వ్యాధి బారినపడి కన్నుమూస్తున్నారంటే ముప్పు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కొత్త క్యాన్సర్ కేసుల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ నివారించదగినవే. అంటే ఏటా 71 లక్షల మందిని ఈ మహమ్మారి బారిన పడకుండా కాపాడవచ్చన్నమాట. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) శాస్త్రవేత్తల నివేదిక ప్రకారం.. 2022లో 1.87 కోట్ల మందికి కొత్తగా క్యాన్సర్ సోకింది. ఇందులో సుమారు 38% కేసులు ఇన్ఫెక్షన్లు (అంటువ్యాధులు), జీవనశైలి అలవాట్లు, పర్యావరణ కాలుష్య కారకాల వల్ల సంభవించాయని అంచనా. ఇవన్నీ నివారించదగినవే. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే గర్భాశయ క్యాన్సర్లను సకాలంలో టీకాలు వేయడం ద్వారా అడ్డుకోవచ్చు. అలాగే స్మోకింగ్ వల్ల కలిగే అనేక కణితులను ధూమపానం మాన్పించడం ద్వారా చెక్ పెట్టవచ్చు. ఇలా లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చడానికి ‘శక్తివంతమైన అవకాశం’ఉందని పరిశోధకులు అంటున్నారు.

## కొన్ని క్యాన్సర్లు అనివార్యం..

వయసు పెరిగే కొద్దీ మన డీఎన్ఏలో అనివార్యంగా జరిగే నష్టం లేదా వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచే జన్యువులు వారసత్వంగా రావడం వల్ల కొన్ని క్యాన్సర్లు అనివార్యం. అయితే 10లో దాదాపు నాలుగు కేసులను నివారించవచ్చన్న అంశం జనంలో ఆసక్తి రేకెత్తిస్తోందని పరిశోధకులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే 30 నివారించగల కారకాలను డబ్ల్యూహెచ్ఓలో భాగమైన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ అనే సంస్థ విశ్లేషించింది. ధూమపానం, అతినీలలోహిత (అల్ట్రావయోలెట్) కిరణాలు వీటిలో ఉన్నాయి. ఇవి మన డీఎన్ఏను నేరుగా




దెబ్బతీస్తాయి. ఊబకాయం, శరీరంలో వాపు, హార్మోన్లను మార్చే అతి తక్కువ శారీరక శ్రమ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతోంది. వాయు కాలుష్యం వల్ల నిద్రాణమైన క్యాన్సర్ కణాలు మేల్కొంటాయని ఏజెన్సీ వెల్లడించింది.

## ధూమపానం ప్రధాన కారణం

క్యాన్సర్‌కు దారితీసే తొమ్మిది ఇన్ఫెక్షన్లను కూడా ఏజెన్సీ నివేదించింది. వీటిలో హెచ్‌పీవీ, కాలేయ క్యాన్సర్‌కు దారితీసే హెపటైటిస్ వైరస్‌లు, కడుపు నొప్పి, అల్సర్స్, తీవ్రమైన గ్యాస్ సమస్యలకు కారణం అయ్యే హెలికోబాక్టర్ పైలోరి బ్యాక్టీరియా ఉన్నాయి. పరిశోధన బృందం 2022 నుండి 36 రకాల క్యాన్సర్ కేసుల డేటాను.. అలాగే 185 దేశాలలో 2012--22 మధ్య ఈ వ్యాధికి మూలమైన 30 ప్రమాద కారకాల సమాచారాన్ని విశ్లేషించి నివేదికను రూపొందించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక క్యాన్సర్ కేసులకు ధూమపానం ప్రధాన కారణమని వెల్లడించింది. ఆ తరువాతి స్థానాల్లో ఇన్ఫెక్షన్లు, మద్యపానం ఉన్నాయి. భవిష్యత్తులో క్యాన్సర్ భారాన్ని తగ్గించుకోవడానికి ప్రమాద కారకాలను నివారించడం అత్యంత శక్తివంతమైన మార్గాలలో ఒకటి అని పరిశోధన వెల్లడించింది.

## దేశాలకు అనుగుణంగా..

పురుషుల క్యాన్సర్లలో 45% నివారించదగినవిగా ఉండగా.. మహిళల్లో ఇది 30% ఉంది. నివారణ స్థాయి పురుషులలో అధిక స్థాయిలో ఉండడానికి కారణం.. ధూమపాన ప్రియులు పురుషుల్లో ఎక్కువగా ఉండడమే. యూరప్‌లో నివసించే మహిళల్లో క్యాన్సర్ దరి చేరకుండా ఫుల్‌స్టాప్ పెట్టే మొదటి మూడు కారణాల్లో ధూమపానం, ఇన్ఫెక్షన్లు, ఊబకాయం ఉన్నాయి. సబ్--సహారా ఆఫ్రికాలో మహిళల్లో నివారించగల క్యాన్సర్లలో ఇన్ఫెక్షన్ల వాటా దాదాపు 80% ఉంది. అంటే ఈ క్యాన్సర్లను పరిష్కరించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు తీసుకునే చర్యలు ప్రతి ప్రాంతం లేదా దేశానికి అనుగుణంగా ఉండాలని నివేదిక వివరించింది.

## సగం వాటా వాటిదే..

నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ నివేదిక ప్రకారం ధూమపానం, వాయు కాలుష్యంతో ఊపిరితిత్తుల క్యాన్సర్, హెలికోబాక్టర్ పైలోరి ఇన్ఫెక్షన్‌తో ముడిపడి కడుపు క్యాన్సర్, హ్యూమన్ పాపిలోమా వైరస్‌తో గర్భాశయ క్యాన్సర్.. నివారించగల మొత్తం క్యాన్సర్ కేసుల్లో ఇవి దాదాపు సగం ఉంటాయి. ధూమపానం నియంత్రణ, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టిన దేశాల్లో క్యాన్సర్ కేసులు తగ్గాయని నివేదిక తెలిపింది. ధూమపానం ప్రపంచవ్యాప్తంగా పురుషుల్లో అతిపెద్ద ముప్పుగా పరిణమించింది.

## మహిళల్లో 30% నివారించవచ్చు..

నివేదిక ప్రకారం.. మహిళల్లో 92 లక్షల కొత్త క్యాన్సర్ కేసుల్లో సుమారు 30% నివారించవచ్చు.

సబ్ సహారా ఆఫ్రికా వంటి తక్కువ, మధ్యస్థాయి ఆదాయ దేశాల్లో సర్వై?వకల్ క్యాన్సర్ కేసులు అధికం.

అధిక ఆదాయ దేశాలైన ఉత్తర అమెరికా, యూరప్‌లో మహిళల్లో క్యాన్సర్‌కు స్మోకింగ్ ప్రధాన కారణం.

పురుషుల్లో 43 లక్షల నివారించదగ్గ క్యాన్సర్ కేసుల్లో 25% ధూమపానం కారకంగా నిలిచింది.

ఇన్ఫెక్షన్‌తో కూడిన క్యాన్సర్ కేసులు పురుషుల్లో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికాలో ఎక్కువ.

# స్పామ్ కాల్స్.. ఇక బ్లాక్!

ఫిర్యాదుల అవసరం లేకుండానే నిషేధం

స్పామ్ నంబర్‌గా టెల్కోలు గుర్తిస్తే చర్యలు

కసరత్తు చేస్తున్న టెలికం నియంత్రణ సంస్థ

అవాంఛిత, మోసపూరిత కాల్స్, సందేశాలు ప్రపంచానికి సవాల్‌గా మారాయి. వ్యక్తుల భద్రతకు ముప్పుగా పరిణమించడంతోపాటు ఆర్థిక నష్టాలకూ ఇవి కారణం అవుతున్నాయి. మన దేశంలో 95% మంది మొబైల్ యూజర్లకు ప్రతిరోజూ స్పామ్ కాల్స్, సందేశాలు వెల్లువెత్తుతున్నాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్) సిద్ధమవుతోంది. కస్టమర్ అందుకున్న కాల్, మెసేజ్‌ను టెలికం కంపెనీ స్పామ్‌గా గుర్తిస్తే ఆ నంబర్‌ను బ్లాక్ లిస్టులోకి చేర్చాలని భావిస్తోంది. అలాగే అధికారిక ఫిర్యాదు లేకపోయినా స్పామ్ మెసేజ్‌లు పంపే మొబైల్ నంబర్‌ను డిస్‌కనెక్ట్ చేయాలన్న ప్రతిపాదనపై ట్రాయ్ కసరత్తు చేస్తోంది. టెలికం కంపెనీలతో ఈ మేరకు చర్చిస్తోంది. ప్రస్తుతం టెల్కోలు 10 రోజుల వ్యవధిలో ఐదు ప్రత్యేక ఫిర్యాదులను స్వీకరిస్తే స్పామర్‌పై చర్య తీసుకుంటున్నాయి. తాజా ప్రతిపాదన ప్రకారం ఒక నంబర్‌ను వరుసగా 10 రోజులపాటు అనుమానిత స్పామ్‌గా ఏఐ టెక్నాలజీ గుర్తిస్తే.. ఆ నంబర్‌కు వ్యతిరేకంగా ఎటువంటి ఫిర్యాదు లేకపోయినా కూడా చర్య తీసుకోవచ్చు. ఇది అమల్లోకి వస్తే స్పామ్ కాల్స్, మెసేజెస్ కట్టడికి టెలికం కంపెనీలు చేపడుతున్న చర్యలకు మరింత ఊతం ఇచ్?చనట్టు అవుతుంది.




## రియల్ టైమ్‌లో విశ్లేషించి..

ప్రస్తుతం దేశంలో ఏదైనా అవాంఛిత సమాచారాన్ని స్పామ్‌గా గుర్తించడానికి నిర్దిష్ట నియమాలు లేవు. కాల్స్, సందేశాలు పంపినవారి రోజువారీ వినియోగ తీరు, కాల్స్ ఎంత సమయం మాట్లాడుతున్నారు, ఎన్ని సందేశాలు పంపిస్తున్నారు, ఎవరెవరికి, ఏ ప్రాంతంలో ఉన్నవారికి ఈ కాల్స్ చేస్తున్నారు వంటి అంశాలను టెల్కోలు ఉపయోగిస్తున్న ఏఐ సాంకేతికత రియల్ టైమ్‌లో విశ్లేషించి.. అవాంఛిత కాల్స్, మెసేజెస్‌ను గుర్తించి వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నాయి. కాల్‌ను అంగీకరించడం లేదా తిరస్కరించడం అనేది కస్టమర్ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. అయితే అనుమానిత స్పామ్‌గా గుర్తించిన అనేక కాల్స్ నిజమైన కాలర్ల నుంచి వచ్?చనవే ఉంటున్నాయి. వాటిలో గిగ్ వర్కర్లతోపాటు ఇతర వాణిజ్య సంస్థలు ఉన్నాయి.

## వ్యవస్థీకృతంగా మోసాలు..

2024 సెపట?టంబర్ నుంచి 2026 జనవరి మధ్య 7,100 కోట్ల స్పామ్ కాల్స్, 290 కోట్ల స్పామ్ సందేశాలను గుర్తించినట్లు ఎయిర్‌టెల్ ప్రకటించింది. 8 లక్షలకుపైగా మోసపూరిత లింక్స్‌ను బ్లాక్ చేసినట్లు వెల్లడించింది. సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ కాల్ సెంటర్లతో వ్యవస్థీకృతంగా మోసపూరిత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్ల కారణంగా ప్రపంచవ్యాప్తంగా రూ. 92.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని భారతీ ఎయిర్‌టెల్ చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్ రాహుల్ వాట్స్ వెల్లడించారు. 250కిపైగా కొలమానాలను పరిగణనలోకి తీసుకొని స్పామ్ కాల్స్, సందేశాలను గుర్తిస్తున్నట్టు చెప్పారు.

టెల్కోలు ఏఐ సొల్యూషన్స్ సాయంతో ప్రతి నెలా సుమారు 40 కోట్ల కాల్స్, సందేశాల ను అనుమానిత స్పామ్‌గా గుర్తిస్తున్నాయి.

నమోదు కాని టెలీమార్కెటర్ల నుంచి వస్తున్న వాటిలో 7.5 కోట్ల కాల్స్, ఎస్ఎంఎస్‌లు ప్రతిరోజూ బ్లాక్ అవుతున్నాయి.

స్పామర్లపై టెల్కోలకు రోజుకు సగటున 10,000 ఫిర్యాదులు మాత్రమే అందుతున్నాయని సమాచారం.

2025 ఫిబ్రవరిలో 1,16,213 స్పామ్ ఫిర్యాదులు టెల్కోలకు అందగా 2025 డి సెంబర్‌లో ఆ సంఖ్య 3,34,317కు చేరింది.

ఫిర్యాదులలో ఎక్కువ భాగం నమోదు కాని టెలిమార్కెటర్లపైనే ఉంటున్నాయి.

టెలిమార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు సాధారణంగా 10 అంకెల మొబైల్ నంబర్ ద్వారా కాల్స్ చేస్తున్నారు.

భారత్‌లో 116 కోట్ల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. వారిలో అవాంఛిత కాల్స్‌ను నివారించేందుకు ట్రాయ్ తీసుకొచ్?చనడు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ) సేవలను 22 కోట్ల మంది మాత్రమే ఎంపిక చేసుకున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## కిడ్నాప్, మతమార్పిడి, పెళ్లి.. పాకిస్తాన్ కోర్టు బయట హిందూ బాలికల కన్నీళ్లు!



పాకిస్తాన్‌లో మైనారిటీ హిందూ, క్రిస్టియన్ ప్రజలకు రక్షణ లేకుండా పోతోంది. ముఖ్యంగా సింధ్ ప్రావిన్స్‌లో హిందూ బాలికల అపహరణ, మతమార్పిడి. బలవంతంగా పెళ్లి చేసుకోవడం నిత్యకృత్యంగా మారుతోంది. అక్కడి పోలీస్, న్యాయ వ్యవస్థ కూడా ఈ అమ్మాయిలకు సాయం చేయడం లేదు. తాజాగా ఇద్దరు హిందూ బాలికలు తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్తామని కన్నీరు పెట్టుకున్నా కూడా కోర్టు వారిని షెల్టర్ హోమ్‌కు పంపించింది. తమ కుమార్తెలను అపహరించి, ఇస్లాంలోకి మార్చి బలవంతంగా ఇద్దరు యువకులు పెళ్లి చేస్తుకున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.సింధ్‌లోని టాండో అల్లహ్యార్ జిల్లాకు చెందిన 13, 14 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు బాలికల్ని అమ్జద్ సోలంగి, మన్సూర్ సోలంగి అనే ఇద్దరు వ్యక్తులు వివాహం చేసుకున్నట్లు హక్కుల కార్యకర్తలు, బాధిత కుటుంబీకులు ఆరోపించారు. కిడ్నాప్ కేసులో ఇద్దరు బాలికల్ని కోర్టులో హాజరుపరిచారు. విచారణ తర్వాత తల్లిదండ్రులతో పంపించకుండా రెండు రోజుల పాటు సేఫ్ హౌజ్‌లకు తరలించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు వెలుపల బాలికలు కన్నీరు పెట్టుకుంటూ తమను ఇంటికి పంపించాలని పదేపదే వేడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 10 రోజుల్లో ఆరుగురు హిందూ బాలికల అపహరణ..ఈ ఘటనపై చర్చ జరుగుతున్న సమయంలోనే టాండో అల్లాహ్యార్ జిల్లాలో 14 ఏళ్ల బాలిక పాన్సీ కోహ్లీ సెప్టెంబర్ 9న కిడ్నాప్‌కు గురైనట్లు హక్కుల కార్యకర్త తెలిపారు. 10 రోజుల వ్యవధిలో ఈ జిల్లాలో ఆరుగురు హిందూ మైనర్ బాలికలు అపహరణకు, మతమార్పిడికి గురైనట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా కోహ్లీ, భీల్, మేఘ్వార్ వంటి అణగారిన వర్గాలకు చెందిన పేద కుటుంబాలు పోలీసు వ్యవస్థ, న్యాయ సహాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో తక్కువ అవకాశాలతో మరింత సున్నిత పరిస్థితుల్లో ఉన్నాయని మైనారిటీ హక్కుల కార్యకర్తలు చెబుతున్నారు. అమ్నెస్టీ ఇంటర్నేషన్ కూడా పాకిస్తాన్‌లో వందలాది మంది హిందూ బాలికలు కిడ్నాప్‌కు గురవుతున్నారని, బలవంతపు వివాహాలను ఎదుర్కొంటున్నారని చెబుతోంది.బాలికల వయసు 13, 14 ఏళ్లుగా తేలితే, సింధ్ చైల్డ్ మ్యారేజెస్ రెస్ట్రెయింట్ యాక్ట్, 2013 ప్రకారం వారు పిల్లలుగా పరిగణించబడతారు. ఈ చట్టం ప్రకారం పురుషులు, మహిళలు ఇద్దరికీ వివాహ కనీస వయసు 18 సంవత్సరాలు. ఇప్పుడు వీరి వయసును నిర్ధారించాల్సి ఉంది.

## స్నేక్ రిపెల్లెంట్ స్ప్రేలు, కొన్ని మొక్కలు.. నిజంగా పాములను తరిమికొడతాయా




స్నేక్ ప్లాంట్‌గా పిలిచే మొక్కఇల్లు, తోట, వ్యవసాయ భూముల్లోకి పాములు రాకుండా అడ్డుకుంటాయని చెబుతూ ఇంటర్నెట్‌లో రకరకాల స్ప్రేలు, రసాయన పదార్థాలను విక్రయిస్తున్నారు. కానీ, అవి నిజంగా పాములను తరిమికొడతాయా శాస్త్రీయ పరిశోధనలు ఈ విషయాన్ని నిరూపించాయా "స్నేక్ రిపెల్లెంట్" అని ఇంటర్నెట్‌లో వెతికితే, "పాములను ఇంట్లోకి రానివ్వకుండా అడ్డుకుంటాయి. ఒక నిర్దిష్ట ప్రాంతంలోకి పాములు రాకుండా చూస్తాయి" అని క్లెయిమ్ చేస్తూ విక్రయించే వివిధ ఉత్పత్తులు కనిపిస్తాయి.ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంచిన ఆ వస్తువుల వివరాలను గమనిస్తే.. కొన్నింటిలో ఎసెన్షియల్ ఆయిల్స్, మరికొన్నింటిలో సల్ఫర్, నాఫ్తలీన్ లాంటి రసాయనాలు వాడినట్లు రాసి ఉంటుంది. తమ ఉత్పత్తుల నుంచి వచ్చే ఘాటైన వాసన కారణంగా పాములు ఆ ప్రాంతం దరిదాపుల్లోకి కూడా రావని కొన్ని సంస్థలు ప్రకటనలు ఇస్తున్నాయి.కానీ, ఒక వస్తువుకు ఘాటైన వాసన ఉండటం మాత్రమే పాములను తరిమికొడుతుందనడానికి నమ్మకమైన ఆధారం కాదని మదురైకి చెందిన 'ఊర్వనం' సంస్థ వ్యవస్థాపకుడు విశ్వనాథ్? చెబుతున్నారు.పాముల జీవనశైలి, పాము-మనిషి ఎదురుపడే పరిస్థితులపై 15 ఏళ్లకు పైగా పరిశోధనలు చేస్తున్న ఆయన, పాములను రక్షించే పనిలో ఉన్నారు.డీఆర్‌డీఓ అధ్యయనం ఏం చెబుతోంది భారతదేశంలో దీనిపై జరిగిన ముఖ్యమైన పరిశోధనల్లో రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) పరిశోధకులు చేసిన అధ్యయనం కూడా ఒకటి.2012 జులై 29న 'సైంటిఫిక్ రిపోర్ట్స్' అనే జర్నల్‌లో ఇది ప్రచురితమైంది. భారతదేశంలోని ప్రధాన విషసర్పాలైన నాగుపాము, కట్లపాము, రక్తపింజర వంటి కొన్ని పాములను పారదోలుతాయని చెబుతున్న (రిపెల్లెంట్) ఉత్పత్తులను వారు పరీక్షించారు.ప్రయోగశాల వాతావరణంలో జరిగిన ఈ పరీక్షల్లో, కొన్ని ఉత్పత్తులు పాములను దరిచేరనివ్వకుండా చేశాయి. ముఖ్యంగా కొన్ని ఉత్పత్తులతో పాటు లవంగాల నూనెలో ఉండే యూజినాల్ లాంటి వాటిని పరీక్షించారు.ఇలాంటి ఉత్పత్తులను వాడినా, వాటిని పూర్తి స్థాయి భద్రతా చర్యగా గానీ పద్ధతిగా గానీ పూర్తిగా నమ్మకూడదని ఈ అధ్యయనం హెచ్చరించింది.బయటి వాతావరణంలోనూ పనిచేస్తాయాస్నేక్ రిపెల్లెంట్స్ పేరుతో విక్రయిస్తున్న ఉత్పత్తుల గురించి తలెత్తే ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే.. అవి బయటి వాతావరణంలో పనిచేస్తాయా లేదా 2008లో సరీసృపాల పరిశోధనలకు సంబంధించిన 'అప్లైడ్ హెర్పెటాలజీ' జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో, నాఫ్తలీన్, సల్ఫర్ (గంధకం) కలిపిన మిశ్రమాన్ని పాములపై ప్రయోగించి చూశారు.సహజమైన బయటి వాతావరణాన్ని తలపించేలా ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో చాలా తక్కువ పాములు మాత్రమే రసాయనాలు వాడిన ప్రాంతం వైపు వెళ్లకుండా దారి మళ్లాయి. అదే సమయంలో, ఎన్నో పాములు ఆ రసాయనాలు ఉన్న ప్రాంతాన్ని దాటుకుని వెళ్లి ఎప్పటిలాగే సాధారణంగా ప్రవర్తించాయి.పాములను ఇలాంటి 'స్నేక్ రిపెల్లెంట్' మిశ్రమాలు పూర్తిగా తరిమికొట్టలేవని పరిశోధకులు చెప్పారు.సహజ నూనెలతో తయారైన స్ప్రేలు ఇంటర్నెట్‌లో అమ్ముడవుతున్న ఎన్నో కొత్త ఉత్పత్తులను "సహజ పద్ధతిలో తయారైనవి" అని ప్రచారం చేస్తున్నారు. దాల్చినచెక్క, పుదీనా, లవంగం, దేవదారు లాంటి నూనెలు వీటిలో ఉంటున్నాయి. ఇటీవల, 'ఫ్రాంటియర్స్ ఇన్ పబ్లిక్ హెల్త్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం, ఆఫ్రికాలో విక్రయిస్తున్న.. పాములను పారదోలే మిశ్రమ ఉత్పత్తులను పరిశీలించింది.వాటిలో చాలా ఉత్పత్తుల్లో ఎసెన్షియల్ ఆయిల్స్‌తో పాటు రకరకాల రసాయనాలు ఉన్నాయని, అయితే అవి బాగా పనిచేస్తాయనడానికి తగిన శాస్త్రీయ ఆధారాలు తక్కువగా ఉన్నాయని పరిశోధకులు చెప్పారు. బయటి వాతావరణంలో నిర్వహించిన కొన్ని పరీక్షల్లో, పరీక్షించిన ఏ ప్రోడక్ట్ మెరుగ్గా పాములను తరిమికొట్టలేకపోయిందని ఆ అధ్యయనం స్పష్టం చేసింది. ప్రతీకాత్మక చిత్రం పాములను తరిమికొట్టే మొక్కలున్నా అమెరికాలోని మేరీల్యాండ్ యూనివర్సిటీ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ నిపుణుల మార్గదర్శకత్వంలో ఎన్నో స్నేక్ రిపెల్లెంట్లను పరీక్షించినప్పటికీ, "ఏదీ నిలకడగా ఒకే విధమైన సామర్థ్యాన్ని చూపించలేదు" అని వారు పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలను 2021 ఏప్రిల్ 2న విడుదల చేశారు."స్నేక్ ప్లాంట్, సర్పగంధి, కలబంద లాంటి మొక్కలు పాములను పారదోలుతాయని మన గ్రామాల్లో నమ్ముతారు. కానీ, అందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారం ఇప్పటివరకు లభించలేదు. పైగా ఈ మొక్కల మధ్యే పాములు తిరగడం మేం చూశాం" అని విశ్వనాథ్ తెలిపారు."ఇళ్ల చుట్టూ పిల్లలు ఆడుకోవడం, తిరగడం రోజూ ఎక్కువగా ఉంటుంది. ఎక్కడైనా కింద పడిన బంతిని వారు తీసుకున్నప్పుడు లేదా వాళ్లంతట వాళ్లే ఏదైనా ప్రదేశాల్లో చేతులు పెట్టినప్పుడు ఆ రసాయనాలు వాళ్ల చేతులకు అంటుకోవచ్చు" అన్నారు. నేలవేము, పెద్ద నేలవేము లాంటి మొక్కలు ఉంటే పాములు రావనే సాధారణ నమ్మకం ఉన్నప్పటికీ అది నిజం కాదని 'ఊర్వనం' సంస్థ వ్యవస్థాపకుడు విశ్వనాథ్? చెప్పారు.పాములను తరిమికొట్టే స్ప్రేలతో ప్రయోజనం లేదా ఇళ్ల చుట్టూ ఇలాంటి స్ప్రేలు చల్లడం వల్ల పాములు కచ్చితంగా రావని చెప్పడానికి తగిన ఆధారాలు ఇప్పటివరకు లేవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి, ఇంటర్నెట్‌లో విక్రయిస్తున్న స్నేక్ రిపెల్లెంట్ స్ప్రేలను పాముల నుంచి రక్షించే బలమైన భద్రతా కవచంగా భావించడం తప్పుడు విధానమని ఊర్వనం సంస్థ వ్యవస్థాపకుడు విశ్వనాథ్ స్పష్టం చేస్తున్నారు.నివాస ప్రాంతాల్లో పాములతో పొంచి ఉన్న ప్రమాదాలను నివారించడానికి, "అవి ప్రవేశించే దారులను మూసివేయడం, ఇంటి చుట్టూ ఉన్న పొదలు, చెత్తను తొలగించడం, ఎలుకల లాంటి ఎర జంతువులను నియంత్రించడం లాంటి ఆచరణాత్మక చర్యలే అత్యంత నమ్మకమైన నివారణ పద్ధతులుగా ఉంటాయి" అని పాముల రక్షణ నిపుణుడు, వన్యప్రాణి ప్రేమికుడు సామ్సన్ కృపాకరన్ బీబీసీ తమిళంతో వివరించారు దీదీజసరీసృపాల ప్రకృతి, జంతు సంరక్షణ కమిటీ వ్యవస్థాపకుడు విశ్వనాథ్ ఇళ్లలోకి పాములు రాకుండా ఏం చేయాలి "గాలి కోసం వేసవిలో చాలామంది నేలపై పడుకుంటారు. ఆ సమయంలో చుట్టూ దోమతెర లాంటి రక్షణ ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరి. కొన్ని పాములు తలుపుల ద్వారా లోపలికి వస్తాయి. వంటగదిలో గిన్నెలు కడిగే సింక్ పైపుల నుంచి కూడా రావచ్చు. అలా వచ్చిన కొన్ని పాములను మేం పట్టుకున్నాం. ఆ పైపులకు మూతలు పెట్టడం చాలా అవసరం" అని పాముల రక్షణ నిపుణుడు విశ్వనాథ్? బీబీసీతో చెప్పారు."ఇంటి బయట షూస్ వదిలేయకుండా, ఏదైనా మేకుకు వేలాడదీయడం మంచిది. లేదంటే వాటిలో చిన్న పాములు దూరుతాయి. ఎంత దులిపినా బయటకు రావు. చలికాలంలో కార్ల లోపలికి చేరుతాయి. తారు రోడ్లు పగటిపూట వేడిని గ్రహించి రాత్రిపూట బయటకు వదులుతాయి కాబట్టి పాములు రోడ్ల మీదే పడుకుంటాయి. అందుకే రాత్రిళ్లు టార్చ్‌లైట్ లేకుండా బయట తిరగకూడదు" అని విశ్వనాథ్? అన్నారు."ఏ కాలమైనా సరే పాములు జనావాసాల వైపు రావడం సహజమే. పాములు ఇంట్లోకి వస్తే వాటిని కొట్టడానికి గానీ, తరిమికొట్టడానికి గానీ ప్రయత్నించకూడదు. వెంటనే దగ్గర్లోని అటవీ శాఖ లేదా అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడం ఉత్తమం. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం" అని చెన్నై స్నేక్ పార్క్ నిర్వాహకుడు, సరీసృపాల పరిశోధకుడు గణేశన్ తెలిపారు.

## ఇజ్రాయెల్‌పై యుద్ధంలో ఇరాన్‌కు బిగ్ షాక్




లెబనాన్: గోటి చుట్టు రోకటి పోటులా ఇరాన్ అనుకూల ఉగ్రవాద సంస్థ హెజ్‌బొల్లాకు కోలుకోలేని బిగ్ షాక్ తగిలింది. ఇటీవల ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' లో తమ అధినేత హాసన్ నస్రల్లాను పోగొట్టుకుని తీవ్ర సంక్షోభంలో ఉన్న ఆ సంస్థకు..ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరో కోలుకోలేని దెబ్బకొట్టింది. దక్షిణ లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ ఆర్మీ సృష్టించిన భీకర 'కృత్రిమ భూకంపం' ధాటికి హెజ్‌బొల్లాకు చెందిన అత్యంత కీలకమైన వ్యూహాత్మక భూగర్భ స్థావరాలు, కమాండ్ సెంటర్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి.అంతర్జాతీయ కథనాల ప్రకారం.. దక్షిణ లెబనాన్ సరిహద్దు ప్రాంతంలో ఒక్కసారిగా భూమి తీవ్రంగా కంపించింది. రిక్టర్ స్కేలుపై 4.1 తీవ్రతతో ఈ భూప్రకంపనలు నమోదయ్యాయి. అయితే, ఇది ప్రకృతి సిద్ధంగా వచ్చిన భూకంపం కాదని, ఇజ్రాయెల్ సైన్యం జరిపిన అత్యంత భారీ భూగర్భ పేలుళ్ల వల్లే ఈ ప్రకంపనలు సంభవించాయని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వేతో పాటు అంతర్జాతీయ మీడియా సంస్థలు ధృవీకరించాయి.సరిహద్దుల్లో ఇరాన్ మద్దతు గల హెజ్‌బొల్లా నిర్మించుకున్న భారీ భూగర్భ సొరంగాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యం ఈ వినాశకర దాడి చేపట్టింది. అలీ అల్-తాహర్ పర్వత శ్రేణి సమీపంలో ఏకంగా 1,100 టన్నుల (1.1 మిలియన్ కిలోల) అత్యంత శక్తివంతమైన పేలుడు పదార్థాలను ఉపయోగించి హెజ్‌బొల్లా బంకర్లను ఒకేసారి పేల్చివేశారు.ఈ భారీ పేలుడు ధాటికి పుట్టిన షాక్‌వేవ్స్ భూమి లోపల 10 కిలోమీటర్ల లోతు వరకు ప్రయాణించడంతో, ఆ తీవ్రతకు సరిహద్దు ప్రాంతాలు దద్దరిల్లాయి.

ఇరాన్ ఆర్థిక,సాంకేతిక సాయంతో గత రెండు దశాబ్దాలుగా (20 ఏళ్లుగా) హెజ్‌బొల్లా నిర్మించుకున్న దాదాపు 2 కిలోమీటర్ల పొడవైన అత్యాధునిక అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్ ఈ దాడిలో నాశనమైంది.ఇది హెజ్‌బొల్లాకు చెందిన అత్యంత కీలకమైన 'బద్ర్'ప్రాంతీయ విభాగానికి ప్రధాన కమాండ్ సెంటర్‌గా వ్యవహరిస్తోంది. ఇక్కడే భారీగా దాచి ఉంచిన క్షిపణులు, డ్రోన్లు, యాంటీ-ట్యాంక్ ఆయుధాలు, వందలాది ల్యాండ్ మైన్స్ ఈ పేలుడుతో పాటు గాల్లో కలిసిపోయాయి.భూగర్భంలో ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో పేలుడు సంభవించడంతో ఆ ప్రకంపనలు పదుల కిలోమీటర్ల దూరంలో ఉన్న లెబనాన్ నగరాల వరకు తాకాయి. ముఖ్యంగా దక్షిణ లెబనాన్‌లోని నబాటియా ప్రాంత పరిధిలో ఉన్న భవనాలు తీవ్రంగా ఊగిపోవడంతో, స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. భూగర్భంలో జరిగిన ఈ భారీ విస్ఫోటనం వల్ల స్థానికంగా భూమిపై పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడ్డాయని, పర్యావరణానికి భారీ నష్టం వాటిల్లిందని రక్షణ నిపుణులు,శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

## "గగనతలం మూసివేతతో తీవ్ర ఉద్రిక్తత!"

### ఇరు దేశాల మధ్య ముదిరిన భీకర వైరం.. నివ్వెరపోయిన అంతర్జాతీయ నేతలు..!!!



ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ, దక్షిణాసియాలోని రెండు పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకోవడం అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.ఇరు దేశాల మధ్య చిరకాలంగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాలు, సరిహద్దు దాటి జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. దీంతో ఇరు దేశాలు తమ దౌత్య సంబంధాలను పూర్తిగా తెంచుకునే దిశగా అడుగులు వేశాయి. అంతేకాకుండా, పరస్పరం తమ గగనతలాన్ని (ఎయిర్‌స్పేస్) వినియోగించకుండా నిషేధం విధించి మూసివేయడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది.సరిహద్దుల్లో నిరంతరం ఉగ్రవాదుల చొరబాట్లు జరుగుతున్నాయని పాకిస్తాన్ ఆరోపిస్తుండగా, ఇటీవల ఆఫ్ఘనిస్తాన్ భూభాగంలోని సరిహద్దు ప్రాంతాలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన ఆకస్మిక వైమానిక దాడులే ఈ సరికొత్త ఘర్షణకు తక్షణ కారణమయ్యాయి.ఈ వైమానిక దాడులకు ప్రతీకారంగా ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్ సైన్యం కూడా పాక్ సరిహద్దు పోస్టులపై తీవ్రస్థాయిలో కాల్పులు జరిపింది. ఇరు పక్షాల ప్రతిస్పందనలతో ఆగ్రహం పెల్లుబకడంతో, రాయబార కార్యాలయాల అధికారులను వెనక్కి పిలిపించడంతో పాటు వ్యాపార, రవాణా మార్గాలను, ఎయిర్‌స్పేస్‌ను నిలిపివేసి తమ తీవ్ర శత్రుత్వాన్ని ప్రదర్శించాయి.సరిహద్దులను పంచుకునే ఈ రెండు పొరుగు దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు ఆ ప్రాంతంలో అశాంతిని రేకెత్తించడమే కాకుండా, అమాయక ప్రజల జీవనాధారాన్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టాయి. గగనతలం మూసివేత ప్రభావం అంతర్జాతీయ విమాన రాకపోకలు, వాణిజ్య నడవాలపై తీవ్రంగా పడటంతో, సరిహద్దు వెంబడి ఎప్పుడేం జరుగుతుందోనన్న యుద్ధ భయాందోళనలు నెలకొన్నాయి.అంతర్జాతీయ సమాజం మరియు ఐక్యరాజ్యసమితి రంగంలోకి దిగి ఉద్రిక్తతలను తగ్గించేందుకు సంప్రదింపులు జరుపుతున్న తరుణంలో, ఈ తీవ్ర భౌగోళిక రాజకీయ పరిణామం ప్రపంచవ్యాప్తంగా వార్తా మాధ్యమాల్లో, సోషల్ మీడియాలో దావానలంలా వైరలవుతోంది.

## కొల్హాపూర్‌కు 'మాధురి' ఏనుగు పునరాగమనం.. వంతారా కీలక ప్రకటన

**కొల్హాపూర్‌కు 'మాధురి' ఏనుగు పునరాగమనం.. వంతారా కీలక ప్రకటన**



కొల్హాపూర్‌లో 'మహాదేవి'గా భక్తులు, ప్రజల నుంచి అపారమైన ప్రేమను పొందిన 'మాధురి' ఏనుగును తిరిగి కొల్హాపూర్‌కు పంపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని గుజరాత్‌లోని వంతారా ప్రాజెక్ట్ నిర్వహణ విభాగం స్పష్టం చేసింది. హై పవర్డ్ కమిటీ (హ్రూజ) జారీ చేసిన ఆదేశాలను పూర్తిగా గౌరవిస్తూ, మాధురి సంక్షేమం మరియు ఆరోగ్య భద్రతకు అవసరమైన అన్ని చర్యలనూ కొనసాగిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.

### హెచ్‌పీసీ ఆదేశాల మేరకే బాధ్యతలు

2025 జులై 30న మాధురిని జామ్‌నగర్‌లోని వంతారాకు తరలించడం తమ సొంత నిర్ణయం కాదని, హై పవర్డ్ కమిటీ ఆదేశాల మేరకే స్వీకరించి అత్యుత్తమ సంరక్షణ అందించామని వంతారా స్పష్టం చేసింది. కొల్హాపూర్ ప్రజలకు ఈ ఏనుగుతో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని తాము సంపూర్ణంగా గౌరవిస్తున్నామని, ఈ విషయాన్ని 2025 ఆగస్టు 6న మహారాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, స్థానికులతో జరిపిన చర్చల సందర్భంలోనే తేల్చిచెప్పామని గుర్తుచేసింది.తాజాగా సుప్రీంకోర్టు సూచనల మేరకు అన్ని వర్గాల వాదనలను విన్న హై పవర్డ్ కమిటీ, నందనిలోని మాధురి పాత నివాస ప్రాంతాన్ని కూడా పరిశీలించింది. అనంతరం 2026 సెప్టెంబర్ 9న ఏనుగును తిరిగి కొల్హాపూర్‌కు తరలించేందుకు షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేసింది.

### విధింపులు వైద్య పర్యవేక్షణ:

ఊరేగింపులపై నిషేధం: మాధురిని ఇకపై ఎలాంటి ఊరేగింపులు, పబ్లిక్ ఈవెంట్లు లేదా ఇతర కార్యక్రమాల్లో ఉపయోగించకూడదు.

### 24 గంటల సంరక్షణ:

ఏనుగుకు నిరంతర పర్యవేక్షణ మరియు ప్రతి రెండు వారాలకు ఒకసారి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించాలి. వైద్య నివేదికలు: వంతారా పశువైద్యుల బృందం ప్రతి 15 రోజులకు ఒకసారి కొల్హాపూర్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, నివేదికలను అధికారులకు సమర్పిస్తుంది.

### దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి

మాధురి ఆరోగ్య పరిస్థితిపై వంతారా స్పందిస్తూ.. నిరంతర పశువైద్య సంరక్షణ ద్వారా ఏనుగు పరిస్థితిని ప్రస్తుతం స్థిరీకరించగలిగామని, అయితే దానికున్న దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు పూర్తిగా నయం కాలేదని తెలిపింది. కొల్హాపూర్‌కు వెళ్లిన తర్వాత కూడా తమ బాధ్యత ముగియదని, అవసరమైన వైద్య పరికరాలు, మందులు మరియు సహాయక సంరక్షణ సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉంచుతామని పేర్కొంది.

### నందని వసతి ప్రాంతం మెరుగుదల

మాధురి నివసించే నందని ఎన్‌క్లోజర్‌ను అందుబాటులో ఉన్న వనరులతో మెరుగ్గా తీర్చిదిద్దినట్లు తెలిపింది. స్థానిక పట్టణ ప్రణాళిక పరిమితులు, ట్రస్ట్ భూమి మీదుగా వెళ్లే రహదారి కారణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు స్థలం పరిమితంగా ఉందంది. రాబోయే రోజుల్లో మఠానికి అవసరమైన సాంకేతిక, మౌలిక వసతుల సహాయం అందించేందుకు, కోర్టు లేదా అధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది."జంతు సంక్షేమం అనేది కేవలం భావోద్వేగాలకు పరిమితం కాకూడదు. వాస్తవాలు, పశువైద్య శాస్త్రం, చట్టపరమైన నిబంధనలను గౌరవిస్తూ ముందుకు సాగడమే నిజమైన సంరక్షణ" అని వంతారా పేర్కొంది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు, బాంబే హైకోర్టు, హెచ్‌పీసీ, మహారాష్ట్ర-గుజరాత్ ప్రభుత్వాలు, మఠం నిర్వాహకులు, ఇండియా మరియు కొల్హాపూర్ ప్రజలకు వంతారా యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.

## భారత్ అమ్ములపొదిలో 190 అణు వార్‌హెడ్లు.. తయారీ దశలో మరో 35



గాలి, నేల, సముద్రం ఈ మూడు మార్గాల ద్వారా ఒకేసారి అణ్వాయుధాలను ప్రయోగించగల 'న్యూక్లియర్ ట్రయాడ్' వ్యవస్థలను భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చేస్తోందని హాన్స్ క్రిస్టెన్సెన్ అన్నారు. 2026 ప్రారంభం నాటికి భారత్ వద్ద సుమారు 730 కిలోల వెపన్- గ్రేడ్ ప్లుటోనియం ఉన్నట్లు అంచనా వేశారు. ఒక్కో వార్‌హెడ్‌కు 4 కిలోల ప్లుటోనియం అవసరం అనుకున్నా ఈ నిల్వలు 140 నుంచి 225 వార్‌హెడ్ల తయారీకి సరిపోతాయని తెలిపారు. అయితే భారత్ తన వద్ద ఉన్న ప్లుటోనియం మొత్తాన్ని ఆయుధాల తయారీకే వాడకపోవచ్చని, కొంత రిజర్వ్‌గా ఉంచుకునే అవకాశం ఉందని తెలిపారు.

### భారత్ వద్ద ప్లుటోనియం నిల్వలు ఎంత

2026 ప్రారంభం నాటికి భారత్ వద్ద సుమారు 730 కిలోల వెపన్-గ్రేడ్ ప్లుటోనియం ఉన్నట్లు అంచనా వేశారు. ఒక్కో వార్‌హెడ్ తయారీకి సుమారు 4 కిలోల ప్లుటోనియం అవసరమని భావిస్తే, ఈ నిల్వలు భవిష్యత్తులో 140 నుండి 225 అణు వార్‌హెడ్‌లను తయారు చేయడానికి సరిపోతాయి. అయితే, భారత్ తన వద్ద ఉన్న మొత్తం ప్లుటోనియాన్ని కేవలం ఆయుధాల తయారీకే పూర్తిగా ఉపయోగించకపోవచ్చని, భవిష్యత్తు అవసరాల కోసం కొంత భాగాన్ని రిజర్వ్‌గా ఉంచుకునే అవకాశం ఉందని ఆయన విశ్లేషించారు. ఆయుధ సంపత్తిని క్రమంగా పెంచుకుంటున్నప్పటికీ, భారత్ తన ప్రాథమిక విదేశాంగ, రక్షణ విధానాలకు మాత్రం ఎప్పుడూ కట్టుబడి ఉంది. 1998లో నిర్వహించిన పోఖ్రాన్-అణుపరీక్షల తర్వాత భారత్ అధికారికంగా 'నో ఫస్ట్ యూజ్' (ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుగా అణ్వాయుధాలను ప్రయోగించబోం) సిద్ధాంతాన్ని ప్రకటించింది. తమ వద్ద ఉన్న అణ్వాయుధాలు కేవలం శత్రు దేశాల దాడులను నిలువరించడానికి మాత్రమే ఉపయోగపడతాయని భారత ప్రభుత్వం పార్లమెంటు వేదికగా అనేకసార్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం మరికొన్ని నూతన క్షిపణి వ్యవస్థలు వివిధ దశల్లో అభివృద్ధిలో ఉన్నందున, రాబోయే రోజుల్లో భారత్ అణ్వాయుధాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని రక్షణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### అణ్వాయుధాలు ఉన్న దేశాలు తొమ్మిది

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, యుద్ధ వాతావరణం కారణంగా ఇటీవలి కాలంలో చాలా దేశాలు తమ సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటున్నాయి. ప్రధాన అణు శక్తి దేశాలన్నీ తమ ఆయుధ సంపత్తిని, క్షిపణి వ్యవస్థలను ఆధునీకరించుకునే పనిలో నిమగ్నమయ్యాయి. అత్యధిక సంఖ్యలో అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశాల జాబితాలో అమెరికా, రష్యా తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశాలు మొత్తం తొమ్మిది మాత్రమే ఉన్నాయి. ఈ తొమ్మిది దేశాల వద్ద కలిపి 12 వేలకు పైగా అణ్వాయుధాలు అందుబాటులో ఉన్నాయి. కేవలం ఏడాది వ్యవధిలో భారత్ మరో 10 వార్‌హెడ్లను అదనంగా సమకూర్చుకుని తన ఆయుధాగారాన్ని బలోపేతం చేసుకుంది. చైనా విషయానికి వస్తే, ఆ దేశం వద్ద ఏకంగా 620 అణ్వాయుధాలు ఉన్నట్లు సిప్రి నివేదికలో వెల్లడించింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com


## 22ఏ ఒక దుర్మార్గం.. 30 వేల ఎకరాలపై సీఎం కన్ను : హరీష్ రావు



దిశ, వెబ్‌డెస్క్: 22ఏ పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన దుర్మార్గమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.తెలంగాణ భవన్లో శుక్రవారం 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. భూ భారతి పేరుతో.. భూ హారతికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి భూమిని కాజేయడమే పనిగా పాలన చేస్తున్నారని, 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారని ఆరోపించారు.భూ సమస్యలను ఫోన్ చేస్తే పరిష్కరిస్తామని చెప్పారు కానీ.. ఫోన్ కాదు కదా.. డైరెక్ట్ గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినే కలిసినా పరిష్కారం దొరకలేదన్నారు. హైడ్రా పేరుతో.. పేదల ఇళ్లను కూల్చుతున్నవారికి బడా బాబుల నివాసాలు కనిపించవనన్నారు. పొంగులేటికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నుంచి సీఎం ఇంటిని తొలగించినపుడు.. సామాన్యుల ఇళ్లను ఎందుకు లిస్టు నుంచి తీయడం లేదని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల్ని వెంటనే ఆ లిస్టు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నిషేధిత లిస్టు నుంచి ప్రజల ఆస్తుల్ని తొలగించేంతవరకూ బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని హరీష్ రావు స్పష్టం చేశారు.

## 'ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపండి'.. పుతిన్‌తో ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: ఉక్రెయిన్ సంక్షోభానికి దౌత్యపరమైన చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిపిన ద్వైపాక్షిక సమావేశంలో ప్రధాని మోదీ యుద్ధాన్ని తక్షణమే ఆపి, శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇరు దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ తన వంతు సహాయసహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు విచ్చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఢిల్లీలోని 'భారత్ మండపం' వేదికగా ఇరు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యన్ భాషలోకి అనువదించిన ప్రముఖ తమిళ ప్రాచీన కావ్యమైన 'తిరుక్కురళ్' ప్రతిని పుతిన్‌కు ప్రత్యేక బహుమతిగా అందజేశారు. దాదాపు రెండు వేల ఏళ్ల నాటి ఈ గ్రంథంలోని మానవతా విలువలను మోదీ ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు.రాజకీయ, ఆర్థిక, రక్షణ, ఇంధన, అంతరిక్ష రంగాల బలోపేతంపై ఇరు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.రష్యాలో జరగబోయే 24వ ఇండో-రష్యా వార్షిక శిఖరాగ్ర సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని అధ్యక్షుడు పుతిన్ అధికారికంగా ఆహ్వానించగా.. ఆయన ఆ ఆహ్వానాన్ని స్వీకరించారు. దీనికి సంబంధించిన తుది తేదీలను దౌత్య అధికారులు త్వరలోనే ఖరారు చేయనున్నారు.

## నవరాత్రుల్లో ముహూర్తం.. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై కేంద్రం కసరత్తు!



నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ(డిలిమిటేషన్) బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను అధికారికంగా వాయిదా వేయలేదు. దీని ఫలితంగా ప్రభుత్వం ప్రత్యేక సమావేశాలను పిలిచే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ బిల్లులపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, ఇప్పటి వరకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు సంబంధించి కేంద్రం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. బ్రిక్స్ సమావేశాల అనంతరం ప్రభుత్వం ప్రత్యేక సమావేశాన్ని పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నవరాత్రుల సమయంలో పార్లమెంట్ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ సమావేశాల తర్వాత స్పెషల్ సెషన్ ఏర్పాటు చేయాలా వద్దా. అనే దానిపై కేంద్రం తన నిర్ణయాన్ని వెలువరించవచ్చు.ఇదిలా ఉంటే, వర్షకాల సమావేశాలు ముగిసి 29 రోజులు గడిచినా, సభను వాయిదా వేయకపోవడంపై కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ప్రశ్నించారు. ప్రభుత్వం తన సొంత రికార్డును తానే బద్ధలు కొడుతుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాన్ని భయపెట్టాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోందని, కాని అది జరగలేదని అన్నారు. ఈ వర్షాకాల సమావేశాలో గందరగోళం నెలకొంది. రోజుకు ఆరు గంటల చొప్పున సమావేశాలు జరుగుతాయని భావిస్తే, 15 రోజుల్లో 90 గంటలు పనిచేయాల్సి వస్తుంది. అయితే, ఈ సమావేశాల్లో లోక్‌సభ కేవలం 15 గంటల 36 నిమిషాలు, రాజ్యసభ 15 రోజుల్లో 24 గంటల 21 నిమిషాలు మాత్రమే జరిగింది. జంతర్ మంతర్ నిరసనలు, విద్యార్థుల సమస్యలు, విద్యార్థులపై పోలీసులు బలప్రయోగంపై కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్షాలు సభలో నిరసన తెలియజేశాయి.

## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు..



గ్రూప్‌పై సోదాలు.. హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి.

గ్రూప్‌కు సంబంధించిన ప్రాంగణాల్లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కోల్‌కతాలో నమోదైన ఓ కేసు దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోల్‌కతా నుంచి వచ్చిన ప్రత్యేక ఈడీ బృందాలు హైదరాబాద్‌లోని ‾ూవీ=కు సంబంధించిన ఆస్తులు, కార్యాలయాలు, ఇతర ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, జార్ఖండ్, కోల్‌కతాలోనూ ఈడీ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

### యజమాని ఇంట్లో లగ్జరీ కార్ల కలకలం

ఈ సోదాల్లో‾ూవీ= యజమాని ఏ. మహేష్ రెడ్డి ఇంటి నుంచి భారీగా లగ్జరీ వాహనాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మొత్తం 11 ఖరీదైన కార్లను సీజ్ చేసినట్లు తెలుస్తోంది. వీటిలో అత్యంత ఖరీదైన ప్రీమియం కార్లు ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### మేబ్యాక్ నుంచి ఫెరారీ వరకు.. 11 కార్లు

ఈడీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం అందుతున్న వాహనాల్లో మెర్సిడెస్-మేబ్యాక్ 580, లెక్సస్ ‾ాశ 500ఎ, లంబోర్ఘిని, నిస్సాన్ ఫెరారీ 488 ఫెరారీ 812 కాంపిటిజియోన్ ఉన్నాయి. వీటితో పాటు లెక్సస్ ‾ావీ350ష్ట ‾ూఔెణ, టయోటా ఇన్నోవా క్రిస్టా ‾ాశ ఎజుఎ, టయోటా ల్యాండ్ క్రూయిజర్ ఎ8, టయోటా ల్యాండ్ క్రూయిజర్‾ాశ, దీవీఔ వీ వాహనాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకే చోట మేబ్యాక్, లెక్సస్, లంబోర్ఘిని, నిస్సాన్, ఫెరారీ, టయోటా, బీఎండబ్ల్యూ వంటి బ్రాండ్లకు చెందిన ఖరీదైన వాహనాలు ఉండటం ఈ సోదాల్లో ఆసక్తికర అంశంగా మారింది. ముఖ్యంగా ఫెరారీకి చెందిన రెండు మోడళ్లు, లంబోర్ఘిని, నిస్సాన్ మేబ్యాక్ వంటి కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వస్తున్న సమాచారం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. కేసుతో లింకులు ఉన్నాయా ప్రస్తుతం జరుగుతున్న ఈడీ సోదాలు సంబంధించిన కేసు దర్యాప్తుతో అనుసంధానమై ఉన్నట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కోల్‌కతా ఈడీ యూనిట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ‾ూవీ=కు సంబంధించిన ప్రాంగణాల్లో ఈ తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. సోదాల్లో లభించిన పత్రాలు, ఆస్తులు, వాహనాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. 11 లగ్జరీ వాహనాలను ఎందుకు స్వాధీనం చేసుకున్నారు వాటి కొనుగోలుకు ఉపయోగించిన నిధుల మూలం ఏమిటి? వాటికి దర్యాప్తులోని ఆర్థిక లావాదేవీలతో ఏమైనా సంబంధం ఉందా అనే అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అయితే ఈ వివరాలపై ఈడీ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

### 2022లోన పై ఈడీ సోదాలు

‾ూవీ=కు సంబంధించిన ప్రాంగణాల్లో ఈడీ సోదాలు జరగడం ఇదే తొలిసారి కాదని తెలుస్తోంది. 2022 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని ‾ూవీ= మైనింగ్ లిమిటెడ్ కార్యాలయంపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. అప్పట్లో జమ్మూకశ్మీర్‌లో 2010లో నమోదైన ఒక కేసు దర్యాప్తులో భాగంగా ఈ తనిఖీలు జరిగినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కమలాపురి కాలనీలో ‾ూవీ= మైనింగ్ కార్యాలయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కంపెనీని ఏ. మహేష్ రెడ్డి ప్రమోట్ చేస్తున్నట్లు అప్పటి వివరాలు పేర్కొన్నాయి. ఆయన ‾ూవీ= ఇండియా, ఈస్టర్న్ బిల్డర్స్ సహా పలు సంస్థలతో అనుబంధం కలిగి ఉన్నట్లు సమాచారం. 2010లో జరిగినట్లు చెబుతున్న నిధుల బదిలీలు, అప్పటి జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించిన అధికారుల పాత్రకు సంబంధించిన అంశాలపై ఆ దర్యాప్తు సాగినట్లు తెలుస్తోంది. దాదాపు రూ.60 కోట్ల విలువైన ఆర్థిక లావాదేవీలను దర్యాప్తు సంస్థ పరిశీలించినట్లు అప్పటి సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న తాజా సోదాల్లో ఎలాంటి కీలక పత్రాలు, ఆస్తులు లేదా ఆర్థిక లావాదేవీల వివరాలు బయటపడ్డాయన్నది ఈడీ అధికారిక ప్రకటన తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా 11 లగ్జరీ కార్ల స్వాధీనం అంశంపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది.

## బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి భారీ లాభం.. రూ.1 లక్షకు రూ.3.04 లక్షలు!



సావరిన్ గోల్డ్ బాండ్స్ లో పెట్టుబడి పెట్టిన వారికి భారీ లాభం వచ్చింది. 2020-21 ‾ావతీఅవం పెట్టుబడిదారులకు దాదాపు 204 శాతం క్యాపిటల్ గెయిన్ లభించింది.ఈ సిరీస్‌కు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ధరను గ్రాముకు రూ.15,384గా నిర్ణయించింది.అంటే 2020లో ఆన్‌లైన్ ద్వారా సుమారు రూ.5,067 ధరకు ఒక గ్రాము సావరిన్ గోల్డ్ బాండ్స్ కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిసింది. ఇప్పుడు దాని విలువ ఏకంగా 3 రెట్లకు పైగా పెరిగింది. ఉదాహరణకు, అప్పట్లో మీరు రూ.1 లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ప్రస్తుతం దాని రిడెంప్షన్ విలువ సుమారు రూ.3.04 లక్షలు అవుతుంది. ఇందులో బాండ్స్ ద్వారా వచ్చిన వడ్డీని కలపలేదు.

### రూ.5,067 నుంచి రూ.15,384కు..

సావరిన్‌గోల్డ్ బాండ్స్ 2020-21 ‾ావతీఅవం ‾ుని 8 సెప్టెంబర్ 2020న జారీ చేశారు. దీని అసలు ఇష్యూ ధర గ్రాముకు రూ.5,117గా ఉంది. అయితే ఆన్‌లైన్‌లో డిజిటల్ పేమెంట్ చేసిన వారికి గ్రాముపై రూ.50 డిస్కౌంట్ లభించింది. దీంతో వారి ప్రభావవంతమైన కొనుగోలు ధర రూ.5,067గా ఉంది. ఇప్పుడు ఆర్బీఐ నిర్ణయించిన ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ధర గ్రాముకు రూ.15,384. అంటే ఒక్క గ్రాముపై రూ.10,317 విలువ పెరిగింది.

**రూ.1,00,000 ఐ (రూ.15,384**

**రూ.5,067) = సుమారు రూ.3,03,612**

అంటే రూ.1 లక్ష పెట్టుబడి సుమారు రూ.3.04 లక్షలకు పెరిగినట్లు లెక్క ఇది దాదాపు 203.6 శాతం క్యాపిటల్ గెయిన్.

### 204% రిటర్న్‌తో పాటు 2.5% వడ్డీ

పెట్టుబడి పెట్టిన వారికి కేవలం బంగారం ధర పెరగడం వల్లే లాభం రాలేదు. ఈ బాండ్లపై ఏటా 2.5 శాతం వడ్డీ కూడా లభిస్తుంది. ఈ వడ్డీని సాధారణంగా ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తారు. ఉదాహరణకు రూ.1 లక్ష విలువైన ఎస్జీబీ కొనుగోలు చేసిన పెట్టుబడిదారుడికి సంవత్సరానికి సుమారు రూ.2,500 వడ్డీ లభిస్తుంది. ఆరు సంవత్సరాల పాటు అదే పెట్టుబడిని కొనసాగించినట్లయితే, సుమారు రూ.15,000 వడ్డీ అవుతుంది. అయితే వాస్తవ వడ్డీ మొత్తం పెట్టుబడి వివరాలు, చెల్లింపు తేదీలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల 204 శాతం క్యాపిటల్ గెయిన్ మాత్రమే కాకుండా, పెట్టుబడిదారులకు వడ్డీ ఆదాయం కూడా అదనంగా వచ్చింది.

### రిడెంప్షన్ ధర ఎలా నిర్ణయించింది

సావరిన్ గోల్డ్ బాండ్స్ ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ ధరను రిజర్వ్ బ్యాంకు నేరుగా నిర్ణయించదు. నిర్దిష్ట విధానం ప్రకారం 999 స్వచ్ఛత కలిగిన బంగారం గత మూడు పని దినాల ముగింపు ధరల సగటు ఆధారంగా రిడెంప్షన్ ధరను నిర్ణయిస్తారు. ఇందుకోసం ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) ప్రచురించే బంగారం ధరలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈ సిరీస్‌కు 8 సెప్టెంబర్ 2026 రిడెంప్షన్ పరిగణనలోకి తీసుకుని, సెప్టెంబర్ 3, 4, 7 తేదీల్లోని బంగారం ధరలను ఆధారంగా చేసుకున్నారు. ఆ లెక్క ప్రకారం రిడెంప్షన్ ధరను రూ.15,384 గ్రాముగా నిర్ణయించారు.

### ఐదేళ్ల తర్వాత ముందుగానే డబ్బులు తీసుకోవచ్చు

సావరిన్ గోల్డ్ బాండ్ సాధారణ మెచ్యూరిటీ కాలం 8 సంవత్సరాలు. అయితే పెట్టుబడిదారులకు ఐదేళ్లు పూర్తయిన తర్వాత నిర్దిష్ట వడ్డీ చెల్లింపు తేదీల్లో ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ‾ాఅ 2020-21 ‾ావతీఅవం ‾ుని 8 సెప్టెంబర్ 2020న జారీ చేశారు. దీంతో 8 సెప్టెంబర్ 2026 నుంచి ఈ సిరీస్‌లో ప్రీమెచ్యూర్ రిడెంప్షన్ అవకాశం వచ్చింది. ఈ సిరీస్ అసలు మెచ్యూరిటీ తేదీ 8 సెప్టెంబర్ 2028. అంటే ముందుగానే రిడీమ్ చేసుకునే పెట్టుబడిదారులు మెచ్యూరిటీకి దాదాపు రెండేళ్ల ముందే బయటకు రావచ్చు. గమనిక: రూ.3.04 లక్షల లెక్కలో 204% క్యాపిటల్ గెయిన్ మాత్రమే పరిగణించారు. పెట్టుబడిదారులకు ఇప్పటికే చెల్లించిన 2.5% వార్షిక వడ్డీ ఇందులో కలపలేదు. అలాగే పన్ను నిబంధనలు రిడెంప్షన్ విధానం, కొనుగోలు సమయం వంటి అంశాలపై ఆధారపడవచ్చు.

## శతాబ్దం నాటి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు!

రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో వివిధ కారణాలతో అనేక భూములు వివాదాల్లోకి వెళ్లాయని పేర్కొన్న సీఎం.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారం కాని భూ సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజు సమావేశంలో రెవెన్యూ, నైపుణ్యాభివృద్ధి, విద్య, వైద్యం, పురపాలక, విద్యుత్ తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్య పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో 22ఏ జాబితాకు సంబంధించిన 232 అంశాలను పరిష్కరించామని.. వీటి విలువ సుమారు రూ.5 వేల కోట్లు ఉంటుందని సీఎం వెల్లడించారు. మొత్తంగా సుదీర్ఘకాలంగా వివాదంలో ఉన్న 31 వేల ఎకరాల భూములకు విముక్తి కల్పించామని తెలిపారు.

### 120 ఏళ్ల నాటి సమస్యకూ పరిష్కారం

భూ సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవతో పాటు ప్రజల్లో నమ్మకం పెంచేలా చర్యలు ఉండాలని చంద్రబాబు సూచించారు. అంబాజీపేటలో గ్రౌండ్ రెంట్ భూములకు సంబంధించిన సమస్య 120 ఏళ్ల నాటిదని.. అలాంటి సమస్యను కూడా పరిష్కరించగలిగామని చెప్పారు. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను పరిష్కారం చూపితే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు.

భూ వివాదాల పరిష్కారంలో ఎక్కడా అవినీతికి తావు ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. అధికారులు, మంత్రులు పరిష్కరించిన సమస్యలను ప్రజలకు వివరించాలని సూచించారు. రీసర్వే పూర్తయిన భూములకు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ద్వారా భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 1 నుంచి రియల్‌టైమ్‌లో ఇంటిగ్రేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

### పరిశ్రమలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యాలు

రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. పరిశ్రమలు వస్తున్నాయి.. ఉద్యోగాలు వస్తాయనే ఆశ యువతలో ఉందని, అయితే ఆ ఉద్యోగాలను పొందే స్థాయిలో వారికి నైపుణ్యాలు ఉండాలని అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి అనేది ఒకసారి నిర్వహించే కార్యక్రమం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని స్పష్టం చేశారు.

సీఎం సేతు కార్యక్రమాన్ని విశాఖపట్నంతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించి యువతకు మరిన్ని నైపుణ్యాలు అందించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులను కూడా నైపుణ్యాభివృద్ధికి వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల్లో నైపుణ్యం కలిగిన స్థానిక యువతకే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు దక్కేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.

### నియోజకవర్గాల వారీగా జాబ్ ఫెయిర్లు

యువతకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడానికి నియోజకవర్గాల వారీగా జాబ్ ఫెయిర్లు నిర్వహించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు 4.98 లక్షల మంది యువత నైపుణ్య పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై యువతతో పాటు తల్లిదండ్రులు, ప్రజల్లోనూ విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు.స్థానిక యువతకు ఉద్యోగాలు రావాలంటే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ముందుగానే గుర్తించి శిక్షణ ఇవ్వాలని సీఎం అన్నారు. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానం చేసి అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కూడా నైపుణ్య శిక్షణ అందించాలని ఆదేశించారు.

### 2027 నాటికి వందశాతం అక్షరాస్యత

రాష్ట్రంలో 2027 నాటికి అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా వందశాతం అక్షరాస్యత సాధించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సీఎం తెలిపారు. ఏపీని లిటరేట్, లెర్న్ స్టేట్‌గా తీర్చిదిద్దాలని అధికారులను సూచించారు. విద్యా రంగంలో మౌలిక వసతులతో పాటు విద్యార్థుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.స్కూల్ బిల్డింగ్ సేఫ్టీపై ఆడిటింగ్ నిర్వహించి ప్రమాదకరంగా ఉన్న భవనాలను గుర్తించాలని.. అవసరమైన మరమ్మతులు చేపట్టి పాఠశాల భవనాలను సురక్షితంగా మార్చాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని సీఎం అన్నారు.

### ఆరోగ్య సేవల్లో టెక్నాలజీ వినియోగం

ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన అంశమని చంద్రబాబు చెప్పారు. ప్రతి నెలా ఒక రోజు సంజీవని కార్యక్రమం ద్వారా వైద్యారోగ్య సేవలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. వైద్య సేవల్లో టెక్నాలజీని మరింతగా అనుసంధానం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రాథమిక స్థాయిలోనే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని అన్నారు.

### గుంటూరుకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రెండో స్థానం

పర్యావరణ పరిరక్షణలో ఏపీ నగరాలు మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. నేషనల్ క్లీన్ ఎయిర్ సిటీస్‌గా గుంటూరు, విజయవాడలోని వార్డులకు అవార్డులు లభించాయని చెప్పారు.ఈ ఏడాది రాష్ట్రంలోని నగరాలు జాతీయ స్థాయిలో ఐదు అవార్డులు సాధించాయని, రూ.1.05 కోట్ల నగదు ప్రోత్సాహకాలు కూడా దక్కాయని సీఎం తెలిపారు. గుంటూరు, ఏలూరు, విజయనగరం, విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూరు నగరాలు అత్యుత్తమ పనితీరు కనబరిచాయని పేర్కొన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు స్థానిక సంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

### విద్యుత్ డిమాండ్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి మార్గాలపై దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. జిల్లా కలెక్టర్లు పీఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఏర్పాటును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సీఎం చెప్పారు. ఎంత ఎక్కువగా సోలార్ ఇన్‌స్టలేషన్లు జరిగితే అంతగా విద్యుత్ ఉత్పత్తిపై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద వ్యవసాయ కనెక్షన్లకు కూడా సౌరవిద్యుత్ ఏర్పాటు చేయాలని సూచించారు.

### 28 జిల్లాల్లో 47 మెగావాట్ల సోలార్

రాష్ట్రంలోని పాఠశాల భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 28 జిల్లాల్లోని 2,932 భవనాలపై 47 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

## సీఎం విజయ్ యూటర్న్.. గంటల్లోనే వెనక్కి తగ్గిన సర్కార్!




చెన్నై: సమాచార హక్కు చట్టం పరిధిలోకి శాంతిభద్రతల విభాగాన్ని తీసుకురాకుండా మినహాయింపునిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులు తీవ్ర దుమారం రేపాయి. ప్రజా సంఘాలు, ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున సీఎం విజయ్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. రాష్ట్రంలోని పబ్లిక్,శాంతిభద్రతల విభాగాన్ని ఆర్‌టీఐ చట్టం పరిధి నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం ముందుగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే పోలీసు కస్టడీ మరణాలు, సామాజిక ఘర్షణలు, నిరసనలు, పోలీసు కాల్పులు వంటి సున్నితమైన అంశాలకు సంబంధించిన రికార్డులను పౌరులు ఆర్‌టీఐ ద్వారా అడిగి తెలుసుకునే అవకాశం కోల్పోతారు. దీనివల్ల ప్రభుత్వ పాలనలో పారదర్శకత లోపిస్తుందని, ప్రజాస్వామ్య హక్కులకు విఘాతమని రాజకీయ పార్టీలు, హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రజాగ్రహం,తీవ్ర విమర్శల నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం.. వివాదం ముదరకముందే ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ వివాదానికి తాత్కాలికంగా తెరపడింది.ం

## యూపీలో వర్ష బీభత్సం..15 మంది మృతి



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గత 48 గంటల్లో వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 15 మంది మృతి చెందగా.. 17 మంది గాయపడ్డారు. పలు జిల్లాల్లో వరదలు, నీట మునిగిన ప్రాంతాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దక్షిణ--తూర్పు యూపీలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తూర్పు యూపీతో పాటు మధ్య, తరాయ్ ప్రాంతాల్లో ఆకస్మిక వరదల ముప్పు ఉందని తెలిపింది. శనివారం ఒక్కరోజే రాష్ట్రంలోని 63 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. గత 24 గంటల్లో సాధారణం కంటే దాదాపు 19 రెట్లు అధిక వర్షం కురిసింది. లక్నోలో 21 గంటల్లో 125.8 మి.మీ., ఫతేగఢ్‌లో 224 మి.మీ., బాందాలో 227.6 మి.మీ., నాన్పారాలో 217 మి.మీ. వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలు, ఈదురుగాలులకు చెట్లు, మట్టి ఇళ్లు కూలడంతో పాటు 117 ఇళ్లు దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాల్లో పంటలు కూడా దెబ్బతిన్నాయి. మురాదాబాద్‌లోని జిల్లా పశువైద్య ఆసుపత్రిలోకి సైతం వరదనీరు చేరింది. ఆజంగఢ్, బలియా, గాజీపూర్, గోరఖ్‌పూర్, బస్తీ, సుల్తాన్‌పూర్, అయోధ్య, గోండా, హర్దోయ్, లక్నో, ఉన్నావ్, రాయ్‌బరేలీ, బారాబంకీ, అమేథీ, కౌశాంబీ, చిత్రకూట్ తదితర జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాల్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో ప్రత్యేక నిఘా పెట్టారు. వర్షాలు, వరదల పరిస్థితిపై సీఎం యోగి ఆదిత్యనాథ్ సమీక్షించారు. మృతుల కుటుంబాలకు, ఇళ్లు కోల్పోయిన వారికి, పంటలు నష్టపోయిన రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, అత్యవసర సమస్యల కోసం 1912 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాదు.. బ్యాక్ బోన్

### - వైఎస్సార్‌సీపీ నేతలు



తూర్పుగోదావరి : వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్, బొత్స సత్యనారాయణ, విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. ఈ సందర్భంగా రాజ్యాధికారం ఉంటేనే సమాజం ముందుకెళ్లే అవకాశం ఉంటుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారంతోనే ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో బలంగా ఉండగలమని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత బీసీలను ఏ ప్రభుత్వాలు గుర్తించాయి. ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందనే అంశాన్ని ప్రజలు బేరీజు వేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను బ్యాక్‌వర్డ్ కాదు బ్యాక్‌బోన్ అని చెప్పిన ఏకైక నాయకుడు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రమేష్ యాదవ్ కొనియాడారు. యాదవ సమాజంలో ఇద్దరికి మంత్రివర్గంలో స్థానం కల్పించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, ఉప ముఖ్యమంత్రి పదవిని బీసీ వర్గానికి కేటాయించాలని సభ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాము కూడా కింది స్థాయి నుంచి వచ్చిన వాళ్లమేనని పేర్కొన్న మాజీ మంత్రి విడదల రజిని.. ప్రస్తుత ప్రభుత్వంలో బీసీలకు ఎక్కడెక్కడ గుర్తింపు లోపించిందనే దానిపై అధ్యయనం జరగాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టం ఇప్పటిదాకా రాలేదని, మహిళలకు అందిస్తామన్న సహాయం అందలేదని, లబ్ధిదారులకు పింఛన్లు కూడా తగ్గిపోయాయని మండిపడ్డారు.ం

## రాహుల్.. ఇదేం విచిత్రమైన ప్రేమకథ: కేటీఆర్



హైదరాబాద్: "తెలంగాణలో కాంగ్రెస్--బీజేపీ అపవిత్ర బంధానికి రెండేళ్లు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసాలపై ఈడీ దాడులకు రెండేళ్లు" అంటూ మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. "2024 సెప్టెంబర్ 27న 16 ప్రాంతాల్లో ఈడీ సోదాలు. దాడుల సమయంలో నగదు లెక్కించే యంత్రాల తరలింపుపై వార్తలు. ఈడీ దాడుల్లో ఏం స్వాధీనం చేసుకున్నారో ఇప్పటికీ వెల్లడించలేదు. దాడుల ఫలితాలపై ఈడీ, కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తున్నాయి?" అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. "ప్రతిపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించే బీజేపీ.. కాంగ్రెస్ మంత్రిపై దాడుల విషయంలో మాత్రం ఎందుకీ మౌనం?. కాంగ్రెస్ మంత్రి పొంగులేటికి బీజేపీ ఎందుకు రక్షణ కల్పిస్తోంది?. రాహుల్ గాంధీ.. ఇదేం విచిత్రమైన ప్రేమకథ" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఏఐ రూపం.. భూమికి శాపం

- ఏఐ వీడియోలతో తీవ్ర నీటి కరువు
- 10 సెకన్ల వీడియో తయారీకి 4.1 లీటర్ల నీరు ఆవిరి
- ఏఐ ఇచ్చే సాధారణ టెక్ట్స్ మెసేజ్‌కి 25 ఎంఎల్ నీరు ఖర్చు
- ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు ఏటా వినియోగిస్తున్న నీరు 4.5 ట్రిలియన్ లీటర్లు.. 2027 నాటికి ఇది 6.6 ట్రిలియన్ లీటర్లకు పెరుగుదల
- భారత్‌లో 38 శాతం ఏఐ వినియోగం సరదా కోసమే.. ఏఐ దుర్వినియోగంలో జెన్--జీ యువతే అత్యధికం
- యునైటెడ్ నేషన్స్ వర్సిటీ, కాలిఫోర్నియా వర్సిటీల పరిశోధనలో వెల్లడి
- డిజిటల్ విచక్షణ లేకపోతే ముప్పు తప్పదని హెచ్చరిక




అమరావతి : స్మార్ట్‌ఫోన్ తెరపై ఒక్క క్లిక్.. క్షణాల్లో 80ల నాటి రెట్రో రూపం, సరదాగా మాట్లాడే యానిమేషన్ అవతార్, సోషల్ మీడియా రీల్స్‌లో లైకుల వర్షం కురిపించే చిన్న వీడియో క్లిప్.. నేటి ఆధునిక సమాజం ఈ కృత్రిమ మేధ (ఏఐ) సృష్టిస్తున్న దృశ్య మాయాజాలంలో మైమరచి పోతోంది. అయితే.. వర్చువల్ క్లౌడ్‌లో జరిగే ఈ తేలికపాటి వినోదం వెనుక నేలమీద ఉన్న స్వచ్ఛమైన జలవనరులు నిశ్శబ్దంగా ఆవిరై పోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాహం కేకలు మిన్నంటుతున్న తరుణంలో.. మన చేతివేలి కొన చేసే అనవసర క్లిక్కు సమాజాన్ని నీటి కరువు కష్టాల తీరానికి చేరుస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కనిపించని డిజిటల్ దాహం..

కృత్రిమమేధ అనేది కేవలం గాల్లో తేలే అల్గారిథమ్ కాదు. దాని మనుగడకు అంతర్జాతీయంగా విస్తరించిన భారీ డేటా సెంటర్లు, లక్షలాది హై--ఎండ్ గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు (జీపీయూ) నిరంతరం పనిచేయాలి. ఈ సర్వర్లు పనిచేసేటప్పుడు ఉత్పన్నమయ్యే విపరీతమైన వేడిని నియంత్రించడానికి శీతలీకరణ టవర్ల (కూలింగ్ టవర్స్) ద్వారా నీటిని నిరంతరం ప్రవహింపజేస్తారు. ఉష్ణోగ్రతను తగ్గించే క్రమంలో స్వచ్ఛమైన మంచినీరు నేరుగా వాతావరణంలోకి ఆవిరైపోతుంది. డేటా సెంటర్లను 24 గంటలూ నడిపేందుకు అవసరమయ్యే భారీ విద్యుత్ ఉత్పత్తిలో (బొగ్గు ఆధారిత ప్లాంట్లు) అపారమైన నీరు పరోక్షంగా ఖర్చవుతుంది. ప్రత్యక్షంగా డేటా సెంటర్లలోని సర్వర్ల వేడిని తగ్గించడానికి, ఏఐ కోసం అవసరమైన భారీ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పవర్ ప్లాంట్లలోను, ఏఐ చిప్‌లు, సెమీ కండక్టర్లను తయారుచేసే ప్లాంట్లలోను అత్యంత స్వచ్ఛమైన అల్ట్రా--ప్యూర్ వాటర్ వినియోగిస్తున్నారు.

### ఒక క్లిక్.. ఎంత నీటిని హరిస్తోందంటే..

అంతర్జాతీయ పరిశోధన సంస్థలైన యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ (జపాన్) ఏఐ ఆధారిత ఒక్కో డిజిటల్ ప్రక్రియకు ఖర్చయ్యే నీటి లెక్కలను వెల్లడించాయి. మనం నిత్యం జెమినీ, చాట్ జీపీటీలను అడిగే సాధారణ టెక్ట్స్ ప్రశ్నకు దాదాపు 25 మిల్లీలీటర్లు, సగటున 20 ప్రశ్నలకు దాదాపు 500 మిల్లీలీటర్ల (అరలీటరు) నీరు ఖర్చవుతోంది. ఇప్పుడు ట్రెండీగా మారిన 80ల నాటి రెట్రో ఏఐ ఫొటో తయారీకి 30 మిల్లీలీటర్లు అంటే రెండుగుక్కల నీరు ఆవిరవుతోంది. మనకు నచ్చినట్టు పరిపూర్ణమైన ఫొటోకోసం ఒకవ్యక్తి సగటున 10 నుంచి 15 సార్లు రీ--ట్రై చేసినప్పుడు సుమారు లీటరు వరకు ఖర్చవుతుంది. 5 నుంచి 10 సెకన్ల నిడివిగల ఒక్క ఏఐ వీడియో కోసం దాదాపు 4.1 లీటర్ల నీరు ఆవిరవుతోంది. వీడియోల్లో ప్రతి ఫ్రేమ్‌ను క్లిష్టమైన డిఫ్యూజన్ మోడళ్ల ద్వారా రెండర్ చేయాల్సిరావడమే ఇందుకు కారణంగా నిపుణులు చెబుతున్నారు.




### మనదేశంలో సంక్షోభ తీవ్రత..

మనదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం మాత్రమే కాదు.. అత్యంత తీవ్రమైన జలసంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశాల్లో ఒకటిగా మారబోతున్నట్టు యూఎన్‌వో ఆందోళన వ్యక్తంచేస్తోంది. నీతి ఆయోగ్ కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ ప్రకారం.. దేశంలో దాదాపు 60 కోట్లమంది ప్రజలు తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో వెలికితీసే మొత్తం భూగర్భ జలాల్లో 25 శాతం మన దేశంలోనే జరుగుతోంది. మరోపక్క భారత్ డేటా సెంటర్ల హబ్‌గా మారుతోంది. ముంబై, చెన్నై, హైదరాబాద్, నోయిడా, విశాఖపట్నం వంటి నగరాలు డేటా సెంటర్ల కేంద్రాలుగా శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటికే తాగునీటి కోసం వేసవిలో ట్యాంకర్లపై ఆధారపడే ఈ మెట్రో నగరాల్లో భారీ సర్వర్ల నిర్వహణ స్థానిక ప్రజల తాగునీటిపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మితిమీరిన పోకడ నియంత్రణ లేకుండా కొనసాగితే రాబోయే కాలంలో మానవాళికి కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### ముందున్నది గడ్డు కాలం..

' 2022 చివర్లో జనరేటివ్ ఏఐ విస్తరణ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఏఐ డేటా సెంటర్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష కోట్ల (ట్రిలియన్) లీటర్ల నీటిని వినియోగించాయి. ' యూఎన్ యూనివర్సిటీ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు ఏడాదికి దాదాపు 4.5 ట్రిలియన్ లీటర్ల నీటిని వినియోగిస్తున్నాయి. ఇందులో ఏఐ వాటా దాదాపు 20 శాతం (750 బిలియన్ లీటర్ల నుంచి 900 బిలియన్ లీటర్లు). ' నాలుగేళ్లుగా ఏఐ ట్రైనింగ్, ప్రాసెసింగ్, చిప్ తయారీకి 3 ట్రిలియన్ లీటర్లకు పైగా నీటిని వినియోగించారు. ' వాటర్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం.. ఏఐ వినియోగం ఇలాగే పెరిగితే 2027 నాటికి ఏటా 6.6 ట్రిలియన్ లీటర్లకు చేరుకోవచ్చని అంచనా. ఇది డెన్మార్క్ లేదా యూకే వంటి దేశాల వార్షిక గృహావసర నీటి వినియోగంతో సమానం.

### అంతర్జాతీయంగా జల సంక్షోభం..

ఈ వినోద వినియోగం ప్రపంచంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులతో పోల్చినప్పుడు తీవ్రమైన పర్యావరణ అసమానతలను బయటపెడుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మందికి పైగా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేదు. మరో 350 కోట్ల మంది కనీసం సంవత్సరంలో ఒక నెలపాటు తీవ్రమైన నీటి ఎద్దడిని అనుభవిస్తున్నారు. చవకైన భూమి, పన్ను మినహాయింపులు, అనుకూల వాతావరణం పేరుతో బహుళజాతి టెక్ సంస్థలు తీవ్ర నీటికొరత ఉన్న ప్రాంతాల్లోనే డేటా సెంటర్లను నిర్మిస్తున్నాయి. అమెరికాలోని అయోవా, అరిజోనా వంటి ప్రాంతాల్లో స్థానిక మున్సిపాలిటీల తాగునీటి సరఫరాలో 20 శాతం వరకు ఈ సర్వర్లే లాగేసుకుంటున్నాయి. నీటివనరులు కలుషితమై లేదా అడుగంటిపోవడంవల్ల ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల నుంచి లక్షలాదిమంది ప్రజలు వలసబాట పడుతుండగా, మరోవైపు విలాసవంతమైన డిజిటల్ వినోదం కోసం రోజూ కోట్లాది లీటర్ల నీటిని ఆవిరి చేసేస్తున్నారు.

### భారత్‌లో 60% ఏఐ రీల్స్ కోసమే..

భారతదేశంలో నిత్యం 7 నుంచి 10 కోట్లమంది క్రియాశీల ఏఐ వినియోగదారులు ఉన్నారు. సేల్స్‌ఫోర్స్, ప్యూ రీసెర్చ్, కాంటర్ సంస్థ గ్లోబల్ సర్వే, అధ్యయనం ప్రకారం భారతదేశంలో చాట్‌జీపీటీ, మిడ్‌జర్నీ, లెన్సా, పర్‌చాన్స్ వంటివి ఉపయోగించే మొత్తం క్రియాశీల భారతీయుల్లో దాదాపు 3.5 కోట్లమంది (38 శాతం) కేవలం కాలక్షేపం, సరదా, వినోదం కోసమే వాడుతున్నారు. వైరల్ ట్రెండ్స్ నడిచే సమయాల్లో (ఉదా.. మెట్రో ఘిబ్లర్లు, యానిమేట్ అవతార్లు వచ్చినప్పుడు) ఈ సంఖ్య 5 కోట్లు దాటుతోంది. సోషల్ మీడియాలో వైరల్ ట్రెండ్‌లు నడిచే రోజుల్లో ఈ అనవసర వినియోగదారుల సంఖ్య అంతకుమించుతోంది. జెన్--జీ (వయసు 16--24) యువతలో 60% మంది రీల్స్, ఫేస్--స్వాప్, మీమ్స్ కోసమే గంటల తరబడి సర్వర్లను రీ--జనరేట్ చేస్తూ నీటిని కరిగిస్తున్నారు.

# బంతి అమెరికా కోర్టులో.. ఇరాన్ నెక్స్ట్ మూవ్ ఏంటి?




ఇరాన్--అమెరికా యుద్ధానికి తెరపడుతుందన్న ఆశలు మళ్లీ ఆవిరవుతున్నాయా? హర్మూజ్ జలసంధిని ఏడు రోజుల్లో తెరిచి.. యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇరాన్ ప్రతిపాదించిన ప్లాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించాడనే కథనాలు వెలువడుతున్నాయి. అయితే ఇదే నిజమైతే.. ఇప్పుడు ఇరాన్ తదుపరి అడుగు ఏంటి? హర్మూజ్ పరిస్థితి ఎలా మారుతుంది? యుద్ధం మళ్లీ తీవ్ర రూపం దాల్చుతుందా?.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా ఇరాన్ తన ప్రతిపాదనను అమెరికా ముందుంచింది. ఖతార్ మధ్యవర్తిత్వంతో ఈ ప్రతిపాదనను వాషింగ్టన్‌కు పంపినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తెలిపారు. అమెరికా అంగీకరిస్తే ఏడు రోజుల కౌంట్‌డౌన్ మొదలై.. హర్మూజ్ జలసంధిలో సాధారణ నౌకాయానం పునరుద్ధరించవచ్చని చెప్పారు. అదే సమయంలో ప్రాంతీయంగా అన్ని రంగాల్లో పోరాటాన్ని నిలిపివేసి విస్తృత చర్చలకు వెళ్లొచ్చని ప్రతిపాదించారు. అయితే ఇందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ పోర్టులపై దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, స్తంభింపజేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాలని, చమురు ఆంక్షలను తొలగించాలని ఇరాన్ కోరుతోంది. అణు కార్యక్రమంపై మాత్రం తమ హక్కుల్లో ఎలాంటి రాయితీ ఇవ్వబోమని ఇరాన్ వర్గాలు స్పష్టం చేశాయి. ముఖ్యంగా యురేనియం శుద్ధి విషయంలో రాజీ ఉండదని తెలిపాయి.

### ట్రంప్ తిరస్కరిస్తే.. తర్వాత?

'వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనం ప్రకారం.. ఇరాన్ తన డిమాండ్లను అంగీకరిస్తుందన్న నమ్మకం ట్రంప్‌కు లేదని, తిరిగి బాంబుల దాడి చేసే అవకాశం ఉందని ఆయన తన సిబ్బందితో చెప్పినట్లు అమెరికా అధికారులు పేర్కొన్నారు. మరో నివేదిక ప్రకారం.. నవంబర్‌లో జరిగే అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత బాంబుల దాడులు మళ్లీ ప్రారంభమయ్యే అవకాశాన్ని ట్రంప్ అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. గతంలోనూ చర్చల ప్రయత్నాలు విఫలమై.. కొంతకాలం కాల్పుల విరమణ తర్వాత మళ్లీ దాడులు జరిగిన నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

### హర్మూజ్ సంగతేంటి?

ఇరాన్ ప్రతిపాదనలో కీలక అంశం హర్మూజ్ జలసంధి. ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గాల్లో ఒకటైన ఈ జలసంధి ద్వారా రవాణా తీవ్రంగా దెబ్బతినడంతో ఇప్పటికే ప్రపంచ ఇంధన సరఫరాపై ప్రభావం పడింది. అమెరికా--ఇరాన్ మధ్య ఒప్పందం కుదరకపోతే హర్మూజ్ పరిస్థితి మరింత కాలం అనిశ్చితంగానే కొనసాగే అవకాశం ఉంది. ఇరాన్ మాత్రం అమెరికా తమపై సైనిక ఒత్తిడి తగ్గించి, పోర్టుల దిగ్బంధాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో జలసంధిని తిరిగి తెరవడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతోంది. అంటే ఇప్పుడు బంతి అమెరికా కోర్టులోనే ఉందన్నది ఇరాన్ వాదన.

### ఇరాన్ ముందున్న దారులేంటి?

అమెరికా తన ప్రతిపాదనను అంగీకరించకపోతే ఇరాన్ ముందున్న మార్గాలు ప్రధానంగా మూడు. మొదటిది.. దౌత్య మార్గాన్ని కొనసాగిస్తూ ఖతార్, ఒమన్ వంటి మధ్యవర్తుల ద్వారా చర్చలను ముందుకు తీసుకెళ్లడం. రెండోది.. హర్మూజ్ జలసంధిపై తన నియంత్రణను కొనసాగిస్తూ అమెరికాపై ఒత్తిడి పెంచడం. అయితే ఇది ప్రపంచ ఇంధన సరఫరాపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ఇరాన్‌కూ ఆర్థిక, దౌత్యపరమైన ఒత్తిళ్లు పెరగొచ్చు. మూడోది.. అమెరికా సైనిక చర్యలకు ప్రతిస్పందిస్తూ ప్రాంతీయంగా తన మిత్ర బలగాల ద్వారా ఒత్తిడి పెంచడం. కానీ ఈ మార్గం యుద్ధం మరింత విస్తరించే ప్రమాదాన్ని పెంచుతుంది. మరోవైపు ఏడు రోజుల ప్రతిపాదనను ముందుకు తెచ్చిన ఇరాన్.. హర్మూజ్‌ను తిరిగి తెరవడం, కాల్పుల విరమణ, తదుపరి అణు చర్చలను ఒకే ప్యాకేజీగా మలచాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. అందువల్ల అమెరికా స్పందన ఆధారంగా ఈ మూడు మార్గాల్లో ఏది ముందుకు వస్తుందన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

### మరోవైపు సౌదీపై హౌతీల దాడులు

ఇదిలా ఉండగా.. ఇరాన్ మద్దతుగల యెమెన్ హౌతీలు సౌదీ అరేబియాపై దాడులు కొనసాగిస్తున్నారు. రియాద్ వైపు వచ్చిన రెండు డ్రోన్లను, ఖమీస్ ముషైత్ వైపు ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకున్నట్లు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణం తెలిపింది. ఈ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియా భద్రతకు మద్దతుగా పాకిస్థాన్, టర్కీ రక్షణాధికారులు రియాద్‌లో సమావేశమై భద్రతా పరిస్థితిపై చర్చించారు. ఇరాన్ ప్రతిపాదనకు అమెరికా స్పందన ఎలా ఉండబోతోంది? ట్రంప్ వైఖరి నేపథ్యంలో హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటుందా? లేదంటే పశ్చిమాసియాలో పోరాటం మళ్లీ ముదురుతుందా? అన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. ఇరాన్ ఏడు రోజుల గడువుతో శాంతి ప్రతిపాదనను ముందుకు తెచ్చిన నేపథ్యంలో.. తదుపరి నిర్ణయం అమెరికా చేతుల్లోనే ఉందనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

లోకల్ గైడ్
www.localguidenews.com
సోమవారం - 28 - సెప్టెంబర్ - 2026

# ఏఐ.. 2025..ఉమెన్ రైజింగ్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో భారతీయ మహిళలకు సంబంధించి 2025 కీలక సంవత్సరంగా నిలిచింది. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) యశోద ఏఐ అభియాన్ కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలో ఏఐ కోర్సులు చదివే మహిళల సంఖ్య బాగా పెరిగింది. టెక్నాలజీలో మహిళలకు సంబంధించిన ట్రెండ్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) కోర్సులు కీలకంగా మారాయి. మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులలో మహిళల పెరుగుదల నాలుగు రెట్లు పెరిగింది. ఈ సంవత్సరం ప్రారంభమైన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) యశోద ఏఐ అభియాన్‌లాంటి ప్రభుత్వ కార్యక్రమాలు, ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్, రైజింగ్ 2025 సమ్మిట్‌లాంటి సదస్సుల ప్రభావం వల్ల ఏఐ కోర్సులు చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు మహిళల నేతృత్వంలోని ఏఐ స్టార్టప్‌ల సంఖ్య పెరగడం శుభసూచకం.

### డీప్-టెక్ డొమైన్‌లలో...

2024తో పోల్చితే 2025లో ఏఐ/ఎంఎల్ మాస్టర్ ప్రోగ్రామ్స్‌లో మహిళల సంఖ్య 20 శాతం పెరిగింది. 'ఏఐ, ఎంఎల్‌లలో మాస్టర్స్ చదువుతున్న ప్రతి ఐదుగురు విద్యార్థులలో ఒకరు మహిళ. సంవత్సరం క్రితం వరకు ఇరవైమందిలో ఒకరు ఉండేవారు' అని తెలియజేసింది యూజీసీకి సంబంధించిన 'కాలేజి విద్య' ప్లాట్‌ఫామ్ రిపోర్ట్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్, డాటా సైన్స్‌లాంటి డీప్%-%టెక్ డొమైన్‌లలో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని రిపోర్ట్ తెలియజేసింది. ఈ సంవత్సరం ఏఐ ప్రోగ్రామ్‌లకు సంబంధించి మహిళల ఆసక్తి గణనీయంగా పెరిగిందని, ఎంసిఏ సైబర్ సెక్యూరిటీ ఎన్‌రోల్‌మెంట్స్‌లో మహిళలు 25 శాతం, జనరేటివ్ ఏఐలో డాక్టోరల్ క్యాండిడేట్స్ 15 శాతం మంది ఉన్నారని నివేదిక వెల్లడించింది.

మార్పు మంచిదే కదా!

'మనలో వచ్చిన మార్పుకు ఈ అభివృద్ధి రేటు అద్దం పడుతుంది. ఫ్లెక్సిబుల్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ రోల్ మోడల్స్ విజయగాథలు తెలుసుకునే అవకాశం ఈ పెరుగుదలకు కారణం. భారతదేశ సాంకేతిక భవిష్యత్తుకు సంబంధించి మహిళలు కీలకపాత్ర పోషించబోతున్నారని ఈ మార్పును చెబుతుంది' అంటున్నారు 'కాలేజి విద్య' చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రోహిత్ గుప్తా. పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే కాదు ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి పట్టణాలలో కూడా మహిళలు ఏఐ కోర్సులపై అమిత ఆసక్తి చూపిస్తున్నారు. సైబర్ భద్రతా నైపుణ్యాలపై మహిళలు దృష్టి సారించేలా యశోద ఏఐ అభియాన్ కార్యక్రమాలు చేపట్టింది.

### స్టాన్‌ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ 2025


స్టాన్‌ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ 2025 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఏఐ నైపుణ్యం కలిగిన వారిలో భారతీయ మహిళలు ఉన్నారు. 'ఎనాలటిక్స్' ఇండియా మ్యాగజైన్ సమ్మిట్ ఏఐలో మహిళల భాగస్వామ్యంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. మొత్తంమీద, ఏఐకి సంబంధించి 2025 సంవత్సరం మహిళలకు కీలకమైన సంవత్సరం నిలుస్తుంది.

### యశోద ఏఐ అంటే?

డిజిటల్ రంగంలో లింగ అంతరాన్ని తగ్గించడానికి ఈ సంవత్సరం మే 22న యశోద ఏఐ అభియాన్ ముందుకు వచ్చింది.

యువర్ ఏఐ సాక్షి ఫర్ షేపింగ్ హారిజన్స్ విత్ డిజిటల్ అవేర్‌నెస్‌కు సంక్షిప్తరూపం... యశోద ఏఐ.

ఎన్‌సీడబ్ల్యూ, ఫ్యూచర్ షిఫ్ట్ ల్యాబ్స్ (ఎఫ్‌ఎస్‌ఎల్) సహకారంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమం బరేలీలోని మహాత్మా జ్యోతిబా పూలే రోహిల్‌ఖండ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. 'భారతదేశం అంతటా ఒక కోటిమంది మహిళలకు డిజిటల్ నైపుణ్యం' అనే దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రయాణం మొదలు పెట్టింది యశోద ఏఐ అభియాన్. మొదటి దశలో రెండు లక్షల మందికి పైగా మహిళలకు శిక్షణ ఇవ్వడాన్ని లక్ష్యంగా నిర్ణయించుకుంది. మొబైల్ యాప్, శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళలకు ఏఐ సాధనాలు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అక్షరాస్యతలో ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తోంది. ఏఐ సాంకేతికతను సులభతరం చేయడానికి స్థానిక భాషలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



### మహిళలకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ ఎందుకు కీలకం?

హ్యాకింగ్, ఆన్‌లైన్ వేధింపులలాంటి సైబర్ నేరాల నుంచి తమను తాము రక్షించుకోవడానికి, ఏఐ రంగంలో అద్భుతమైన ఉద్యోగాలు సాధించడానికి, సాధికారతకు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను సురక్షితంగా నావిగేట్ చేయడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, లింగ వివక్ష లేకుండా ఉండడానికి మహిళలకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ ముఖ్యం అని యూఎన్ నివేదిక తెలియచేసింది. కాలేజీ స్టూడెంట్. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్‌హెచ్‌జీ), ఆశావర్కర్, టీచర్, పంచాయతీ వార్డు మెంబర్ ఇలా ఎవరైనా కావచ్చు... యశోద ఏఐ అభియాన్‌లో చేరవచ్చు.

'ఇది కేవలం శిక్షణా కార్యక్రమం మాత్రమే కాదు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి మహిళా సాధికారతను ఉన్నతస్థాయిలో తీసుకువెళ్లే ఉద్యమం' అనే ప్రశంసలు అందుకుంటోంది యశోద ఏఐ అభియాన్.

### ఏఐ బై హర్...గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజ్

గ్లోబ్ ఇంపాక్ట్ ఛాలెంజెస్...'ఏఐ బై హర్' 'ఏఐ ఫర్ ఆల్' 'యువ్ ఏఐ'ల కోసం భారత ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి సంబంధించి నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి మహిళా సాంకేతిక నిపుణులను ఆహ్వానిస్తుంది. మహిళల నేతృత్వంలో ఏఐ ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడానికి, వ్యవసాయం. సైబర్‌సెక్యూరిటీ, విద్య, డిజిటల్ వెల్‌బీయింగ్, ఆరోగ్యసంరక్షణ, ఎనర్జీ అండ్ క్లైమేట్ రంగాలలో, ఏఐకి సంబంధించి నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, నీతి అయోగ్, ఇతర సంస్థల భాగస్వామ్యంతో గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజ్ 'ఏఐ బై హర్'కు శ్రీకారం చుట్టారు. 'ఏఐ-ఫర్-గుడ్ అప్లికేషన్స్' లక్ష్యంతో ఫిబ్రవరి 2026లో న్యూ ఢిల్లీలో ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సదస్సు జరగనుంది.

### ఎన్ని స్టార్టప్‌లో!

ఈ సంవత్సరం మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. ట్రాక్షన్ డేటా ప్రకారం...అక్టోబర్ 2025 నాటికి దేశవ్యాప్తంగా మహిళల నేతృత్వంలో 7,000 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయి. ఫండింగ్‌కు సంబంధించి వీటికి మంచి స్పందన వచ్చింది. మహిళల నేతృత్వంలోని ఏఐ వెంచర్‌లలో కొన్ని... డా.గీతా మంజునాథ్-నిరామయి హెల్త్ ఎనాలిటిక్స్, అశ్విని అశోకన్-మ్యాడ్ స్ట్రీట్ డెన్, చంద్రాలిక హజారిక-బిగ్ థింక్స్, ప్రాంజలీ అవస్థీ-డెల్వ్.ఏఐ, కృష్ణప్రియ ఆకెళ్ల-స్టార్‌బజ్.ఏఐ, నిధి-నెమా ఏఐ, రిత్వికా చౌదరి-అన్‌స్క్రిప్ట్.ఏఐ, లైనా ఇమ్మాన్యుయేల్, రింజిమ్ అగర్వాల్-బ్రెయిన్‌సైట్.ఏఐ.

# వేసవిలో కోకుమ్ జ్యూస్ లేదా ఉసిరి కాయ జ్యూస్.. రెండింటిలో దేన్ని తీసుకుంటే ఎక్కువ ఫలితం ఉంటుంది..?

వేసవి వేడి ఎక్కువగా పెరుగుతున్న సమయంలో ప్రజలు శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరిచే పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వేసవిలో బయట మార్కెట్ లో లభించే శీతల పానీయాలకు బదులుగా సంప్రదాయ జ్యూస్ లను తీసుకోవడం మంచిది. వేసవిలో తీసుకోదగిన సహజ పానీయాల్లో కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ లు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. ప్రజలు కూడా వేసవిలో కోకుమ్ జ్యూస్, ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఈ సంప్రదాయ సూపర్‌ఫుడ్స్‌తో తయారయ్యే ఈ జ్యూసులు శరీరానికి లోపల నుంచి చల్లదనం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కోకుమ్ పండ్లు, మొత్తం ఉసిరి కాయలు పోషకాలను అధికంగా కలిగి ఉంటాయి.

### తాజా జ్యూస్‌లను తీసుకోవడం శ్రేయస్కరం..

అయితే ప్రస్తుతం మార్కెట్లో సిరప్స్, పౌడర్ రూపంలో లభిస్తున్న జ్యూసులతో పోలిస్తే తాజా కోల్డ్-ప్రెస్డ్ జ్యూస్ లను తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని వైద్యులు చెబుతున్నారు. రెడీమేడ్ జ్యూసుల్లో కృత్రిమ రంగులు, రుచులు, రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చని కనుక తాజా జ్యూస్ లనే తీసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. అసలు వేసవిలో జ్యూస్ లను ఎందుకు తీసుకోవాలి.. కోకుమ్, ఉసిరి జ్యూస్ లలో ఏది శరీరానికి మేలు చేస్తుంది.. వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవిలో జీర్ణవ్యవస్థ నెమ్మదిస్తుంది. అందుకే ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఈ సమయంలో కోకుమ్ లేదా ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందుతుంది. అవసరమైన పోషకాలు లభిస్తాయి. శరీరం లోపల నుంచి చల్లగా ఉంటుంది.

### కోకుమ్ జ్యూస్‌తో కలిగే లాభాలు..



ఇక కోకుమ్ జ్యూస్ ను కోకుమ్ పండుతో తయారు చేస్తారు. దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే దీనిలో ఆంథోసైనిన్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇందులో గార్సినాల్ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే దీనిలో హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంలో దోహదపడతాయి. అలాగే కొద్ది మొత్తంలో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉంటాయి. కోకుమ్ జ్యూస్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది.



### ఉసిరికాయ జ్యూస్ అయితే..

ఉసిరి జ్యూస్ కూడా పోషకాలను కలిగి ఉంటుంది. మార్కెట్లో లభించే ప్యాక్డ్ జ్యూసుల్లో ఆమ్లా శాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి లేబుల్ చూసి తీసుకోవడం మంచిది. తాజా ఆమ్లా జ్యూస్‌లో విటమిన్ సి 600-700 ఎంగ్ర వరకు ఉంటుంది. అలాగే పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ బలమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యను అందిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఈ జ్యూస్ లో ఉండే అమినో యాసిడ్లు శరీర జీవక్రియకు మద్దతును ఇస్తాయి. ఉసిరి జ్యూస్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక రోజూ తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి శక్తినిస్తుంది.

### దేన్ని తీసుకోవాలి..

కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని బాగా చల్లబరుస్తుంది. వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీరా, ఉప్పు కలిపి ఈ జ్యూస్ ను తీసుకోవడం ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే విధంగా ఆమ్లా జ్యూస్ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని చల్లగా ఉంచడంలో కొంచెం ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఆమ్లా జ్యూస్ మొత్తం ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఈ రెండు జ్యూసులు కూడా ఆరోగ్యానికి మంచివే. ఏ జ్యూస్ తీసుకోవాలన్నది సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# పచ్చి ఉల్లిపాయలను రోజూ ఆహారంలో భాగంగా తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



భారతీయుల వంటగదుల్లో సర్వ సాధారణంగా కనిపించే వాటిల్లో ఉల్లిపాయ కూడా ఒకటి. ఇది దాదాపు అందరి వంటగదుల్లో ఉంటుందని చెప్పవచ్చు. వంటల్లో దీనిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. పకోడి, సలాడ్స్, సాండ్‌విచ్ వంటి వాటిల్లో కూడా ఉల్లిపాయను ఎక్కువగా వాడుతూ ఉంటారు. అలాగే చాలా మంది దీనిని భోజనంతో పాటు వివిధ రకాల చిరుతిండ్లతో నేరుగా తీసుకుంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో పచ్చి ఉల్లిపాయలను నేరుగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు మన ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. పచ్చిఉల్లిపాయలల్లో ఉండే పోషకాలు, వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

### బీపీ తగ్గేందుకు..

ఉల్లిపాయలో క్వెర్సెటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరంలో వాపులను, అలర్జీ లక్షణాలను కూడా ఇది తగ్గిస్తుంది. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు అధిక రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. ఉల్లిపాయల విటమిన్ సి, బి విటమిన్లు, పొటాషియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇక చక్కెర వ్యాధితో బాధపడే వారికి కూడా ఉల్లిపాయలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. డయాబెటిస్, ప్రీ డయాబెటిస్ తో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు.

### ఎముకల దృఢత్వానికి..

ఉల్లిపాయలల్లో ప్రీబయోటిక్స్ తో పాటు ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టు పెరుగుదలకు కూడా ఉల్లిపాయ సహాయపడుతుంది. ఉల్లిపాయలల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడానికి తోడ్పడతాయి. ఎముకలను ధృడంగా చేయడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. వయసు పైబడిన వారు వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. దీంతో వారిలో ఎముకలు విరగడం వంటి సమస్యలు తక్కువగా వచ్చే అవకాశం ఉంది.

### క్యాన్సర్ రాకుండా..

పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. శరీర బరువు అదుపులో ఉంటుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ విధంగా ఉల్లిపాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని భోజనంతో పాటు పచ్చిగా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# రోజూ మీరు తినే తెల్ల బియ్యానికి బదులుగా ఈ రెడ్ రైస్‌ను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!



భారతీయుల ఆహారంలో బియ్యం ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. బియ్యంతో అన్నాన్ని వండుకుని వివిధ కూరలతో తింటూ ఉంటాం. సాధారణంగా మనం రోజూ వండుకునే బియ్యమే కాకుండా బియ్యంలో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో ఎర్రబియ్యం కూడా ఒకటి. వీటిని రెడ్ రైస్ అని కూడా అంటారు. ఈ బియ్యం కొద్దిగా పొడవుగా, గుండ్రంగా ఉంటాయి. ఇవి నీటిలో కరిగే వర్ణద్రవ్యం ఆంథోసైనిన్ తో పాటు ఎరుపు రంగును కలిగి ఉంటాయి. ఈ బియ్యం సాధారణ బియ్యం కంటే కొద్దిగా వగరు రుచిని కలిగి ఉంటాయి. అయినప్పటికి వీటిలో పోషకాలు అధికంగా ఉంటాయి. రెడ్ రైస్ ను ఎక్కువగా ఆసియా దేశాల్లో పండిస్తారు. ముఖ్యంగా భారతదేశం, శ్రీలంక, ఇండోనేషియాలలో దీనిని అధికంగా సాగు చేస్తారు. సాధారణంగా ఈ బియ్యం వాటిపై ఉండే పొట్టు నుండి ఎరుపు రంగును పొందుతాయి. రెడ్ రైస్ లో కూడా అనేక పోషకాలు ఉంటాయి కనుక ఇవి కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

### మలబద్దకం తగ్గేందుకు..

రెడ్ రైస్ ను కూడా మన ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. రెడ్ రైస్ ను మన ఆహారంలో అసలు ఎందుకు చేర్చుకోవాలి.. వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను వారు తెలియజేస్తున్నారు. రెడ్ రైస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్ తో పోరాడతాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, దయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాం. రెడ్ రైస్ లో ఫైబర్ ఎక్కువగా, కొవ్వులు తక్కువగా ఉంటాయి. శరీర బరువును అదుపులో ఉంచడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ మలబద్దకం సమస్యను తగ్గించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయి.

### ఎముకల దృఢత్వానికి..

రెడ్ రైస్ లో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు అనేకం ఉన్నాయి. ఈ బియ్యంలో విటమిన్ బి6 ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని పెంచడంలో, మానసిక స్థితిని మెరుగుపరిచే న్యూరోట్రాన్సిటర్లను ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ రైస్ లో ఉండే విటమిన్ ఇ చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో దోహదపడుతుంది. ఎర్రబియ్యంలో పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచడంలో, ఎముకలను ధృడంగా ఉంచడంలో, జీవక్రియలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. రెడ్ రైస్ లో గ్లూటెన్ ఉండదు. సెలియాక్ వ్యాధి, గ్లూటెన్ అలర్జీ, వీట్ ఎలర్జీ ఉన్న వారికి ఇవి ఒక అద్భుతమైన ఎంపికగా చెప్పవచ్చు. గ్లూటెన్ ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల కొందరిలో కడుపు నొప్పి, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తూ ఉంటాయి. అలాంటి వారికి రెడ్ రైస్ ఒక చక్కటి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు.


### క్యాన్సర్లు రాకుండా..

రెడ్ రైస్ ను నేరుగా తీసుకోవడంతో పాటు ఇతర రకాల వంటకాలతో కూడా కలిపి తీసుకోవచ్చు. దీనిని సలాడ్, సూప్ లతో కూడా తీసుకోవచ్చు. అంతేకాకుండా రైస్ పుడ్డింగ్, రైస్ ఫ్లోర్ టోర్టిల్లాలు వంటి వంటకాల్లో సాధారణ బియ్యానికి బదులుగా ఈ రెడ్ రైస్ ను ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వంటకాల రుచితో పాటు పోషకాల విలువ కూడా పెరుగుతుంది. పెద్దపేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ ల బారిన పడే అవకాశాలను తగ్గించడంలో రెడ్ రైస్ మనకు సహాయపడుతుంది. ఈ బియ్యంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ సమ్మేళనాలే ఇందుకు కారణం. ఈ సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను వాటి వ్యాప్తిని నిరోధించి శరీర ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. ఇలా అనేక రకాలుగా ఎర్రబియ్యం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మన మొత్తం శరీరానికి మేలు కలుగుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# కృత్రిమ గర్భాశయం!

## నెలలు నిండని శిశువులకు వరప్రసాదమే కొన్నేళ్లలో అందుబాటులోకి

నెలలు నిండకుండానే జననం. నవజాత శిశు మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి. ఈ సమస్యకు సైంటిస్టులు తాజా వినూత్న పరిష్కారం కనిపెట్టారు. అదే... కృత్రిమ గర్భాశయం! 37 వారాలు నిండకముందే పుడితే నెల తక్కువ శిశువు అంటారు. అదే 23 నుంచి 27వ వారం మధ్యలోనే, అంటే ఆరు లేదా ఏడు నెలలకే కాన్పు జరిగితే అలాంటి శిశువు బతకడం చాలాసార్లు కష్టమవుతుంది. అంత లేత ఊపిరితిత్తులు బయటి ప్రపంచపు పరిస్థితులను తట్టుకునేందుకు అనువుగా ఉండవు. మిగతా కీలక శరీరాంగాలదీ అదే పరిస్థితి. ఆస్పత్రుల్లో ఇంక్యుబేటర్లలో ఉంచినా, ఎంత వైద్య చికిత్స అందించినా చాలాసార్లు లాభముండదు. అలాంటి శిశువుల్లో ఎక్కువమంది మృత్యువాత పడుతుంటారు. సైంటిస్టులు రూపొందించిన కృత్రిమ గర్భాశయం ఇందుకు పరిష్కారంగా కనిపిస్తోంది. ఇందులో ఉమ్మ నీటితో సహా అన్నీ అచ్చం అమ్మ గర్భంలో లాంటి పరిస్థితులే ఉండటం విశేషం!



### సంక్లిష్టమే

కృత్రిమ గర్భాశయం ఆలోచన వినేందుకు సింపుల్ గానే ఉన్నా దాని రూపకల్పన మాత్రం చాలా సంక్లిష్టం. అది పరిమాణంలో దాదాపు ఇళ్లలో పెట్టుకునే సాధారణ అక్వేరియాల మాదిరిగా ఉంటుంది. సిజేరియన్ ద్వారా పుట్టిన నెలలు నిండని శిశువును వెంటనే ఉమ్మనీటితో నిండిన సంచీలో పెడతారు. అక్కడ శిశువుకు వెచ్చదనంతో పాటు తల్లి గర్భంలోని అన్ని పరిస్థితులూ అమరుతాయి. మరి పుట్టిన క్షణం నుంచీ అతి కీలకంగా మారే శ్వాసక్రియ పరిస్థితి ఏమిటంటారా? దానికీ మార్గం కనిపెట్టారు. బొడ్డుతాడుకు అనుసంధానించి సింథటిక్ ఉమ్మసంచీ ద్వారా శిశువుకు నిరంతరం ఆక్సిజన్ అందుతూ ఉంటుంది. ఈ కృత్రిమ గర్భాశయంలో అవసరాన్ని బట్టి కొద్ది రోజులు, వారాల నుంచి నెల, ఆపైన కూడా ఉంచే వెసులుబాటు ఉందంటున్నారు దీన్ని రూపొందించిన సైంటిస్టులు. అయితే ఈ కృత్రిమ గర్భాశయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి ఒకటి రెండేళ్ల కన్నా ఎక్కువే పట్టవచ్చుట. కానీ ఈ పద్ధతిపై ఇప్పటికే నైతిక తదితర సందేహాలు తలెత్తుతుండటం విశేషం! అవన్నీ తీరి, నెలలు నిండకుండా పుట్టే ప్రతి పాపాయీ బతికి బట్ట కట్టే రోజు వస్తే బాగుంటుంది కదా అన్నది సైంటిస్టుల మాట.

# రైతుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం కృషి

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని

సూపర్ ఎల్ నినో ప్రభావం

ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్) :** ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్లో ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 137 వ సర్వసభ్య సమావేశంలోముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా టీవీ9 సిటీకేబుల్ పాత్రికేయమిత్రులు టికే రమేష్ మృతిపట్ల వారికి సంతాపన్ని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కేసీఆర్ కుటుంబానికే వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని అలాగే ధరణి పేరుతో పదేళ్లలో భూదోపిడీ జరిగిందని ఆరోపించారు అలాగే ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికే మేలు జరిగిందని పేదల భూములు గల్లంతయ్యాయని అన్నారు.22ఇూపై రాద్ధాంతం చేసిన బీఆర్ఎస్ నేతల ఆస్తులుబయటపడుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు.బినామీ పేర్లతో కేసీఆర్ కుటుంబానికి ఇంకా ఎన్ని వేల కోట్ల ఆస్తులు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఈ సందర్భంగా అన్నారు అలాగే 22ఇూ పరిధిలో ఉన్నది 3 లక్షల 76 వేల ఎకరాలు మాత్రమే కోటి ఎకరాలంటూ హారీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క కూడా రాలేదని కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. అలాగే సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉన్నందున వర్షాలపై ప్రభావంఉంటుందని.ఖరీఫ్‌లో అవసరాల మేరకు రెండు తడులకు ఎస్సారెస్పీ నీరు అందించి పంటలను కాపాడతామని హామీ ఇచ్చారు. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీ. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోండాలక్ష్మణ్ బాపూజీ జయంతి
# నువ్వు పాల్గొన్న మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27నిర్మల్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఆదివారం నిర్మల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకోని నాడు స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలన్నారు. కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, నాయకులు చిలుక రమణ, రామలింగం, గుమ్మిడియాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ వైద్యులను ప్రోత్సహించాలి

మెడికల్ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం గ్రాండ్ సక్సెస్ మీట్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 27:** వైద్య విద్యలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు, భవిష్యత్ వైద్యులుగా వారు సమాజానికి మెరుగైన సేవలు అందించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ మెడికల్ స్టూడెంట్స్--తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన 'గ్రాండ్ సక్సెస్ మీట్--2026' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'శీస్త్రవ్తవతీ ఔవ ఎముశ్రీ ఎశీఏశీతీతీశీఓ -- ఖీbబతీవ ణశీఓశీతీం దీబఱశ్రీఎఱఅస్త్ర ఖ ఎముశ్రీప్తఅవతీ ఎశీఏశీతీతీశీఓ' అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య విద్యలో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రుల కృషి, ప్రోత్సాహం ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన విద్యార్థులు వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్య వృత్తి కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొంటూ, విద్యార్థులు నైపుణ్యం, సేవాభావం, నిబద్ధతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ మెడికల్ స్టూడెంట్స్--తెలంగాణ ప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

# ఉత్సాహంగా జిల్లా స్థాయి రగ్బీ పోటీలు



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27 :** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఎస్‌జిఎఫ్ అండర్-14, 17 విభాగంలో బాలబాలికలకు జిల్లా స్థాయి రగ్బీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు డీవైఎస్ఓ దయానంద్ రెడ్డి హాజరై మాట్లాడారు. రగ్బీ పోటీల్లో రాణించాలంటే దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. వీరు నిర్మల్ జిల్లాలోని కొండాపూర్ లక్కీ క్రికెట్ గ్రౌండ్లో నిర్వహించే జోనల్ మీట్ (ఉమ్మడి జిల్లా) పోటీల్లో పాల్గొంటారని పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆడే రామేశ్వర్ తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 27 లోకల్ గైడ్ :** కామారెడ్డి పట్టణంలోని సి.ఎస్. చర్చి ఎదుట ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ వెల్ఫేర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. బహుజన సమాజ నేతలు కొత్తపల్లి మల్లయ్య, క్యాతం సిద్దిరాములు, బీసీ సంఘ నాయకులు శివరాములు, శంకర్, రాజయ్య, నాగరాజు, శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సరిగాద లక్ష్మీ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, స్వామి, రాజయ్య, నర్సయ్య, చక్రధర్, నరేష్, పవన్, సునీత, స్వామి, విజయశాంతి, కృష్ణ ప్రసాద్, శాంతయ్య, శ్రీకర్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళు లర్పించారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన పోరాటం మరువలేనిది

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, ప్రజల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప, కౌన్సిలర్లు జయలక్ష్మి కిషోర్, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, జూపల్లి శంకర్, నందకిషోర్, చిన్న యాదగిరి, నాయకులు చీపిరి రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, మల్చలం భిక్షపతి, జంగరాజ్, రాఘవేందర్, మహమూద్, నవీన్, కొండ మల్లేష్, చెర్క శివ, పవన్ సింగ్, ప్రభాకర్ తదితరులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కూలి పనులు చేస్తూ కూతురిని వైద్యురాలిగా తీర్చిదిద్దుతున్న తల్లి!

భర్తను కోల్పోయినా వెనకడుగు వేయని అలివేలు.. పట్టుదలతో వైద్య సీటు సాధించిన సరిత

వైద్య విద్యకు అండగా రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 27:** భర్తను కోల్పోయిన విషాదం ఒకవైపు.. ఆర్థిక ఇబ్బందులు మరోవైపు.. అయినా కూతురి భవిష్యత్తు కోసం కూలి పనులు చేస్తూ ఆమెను ఉన్నత విద్యా వంతురాలిగా తీర్చిదిద్దుతున్న తల్లి అలివేలు కథ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. వెల్దండకు చెందిన అలివేలు తన కూతురు సరిత చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయింది. భర్త మరణంతో కుటుంబ బాధ్యతలన్నీ తన భుజాలపై వేసుకున్న ఆమె కూలి పనులు చేస్తూ కూతురిని చదివిస్తోంది. తల్లి పడుతున్న కష్టాలను కళ్లారా చూసిన సరిత కూడా పట్టుదలతో చదువుకుని మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. వైద్య విద్య కోసం దీర్ఘకాలిక శిక్షణకు సుమారు రూ.1.50 లక్షలు అవసరం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో చదువు కొనసాగించాలా? వద్దా? అనే పరిస్థితి ఏర్పడినా, తన కోసం తల్లి పడుతున్న కష్టాలను గుర్తు చేసుకున్న సరిత వెనకడుగు వేయలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్యురాలిగా మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మరోవైపు అలివేలు, సరితలకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో రేకుల ఇంటిలోనే జీవనం సాగిస్తున్నారు. వైద్య విద్యకు సంబంధించిన ఖర్చులను భరించడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్-సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్పందించారు. సరిత చదువుకు అండగా నిలిచి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సరిత కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేదరికాన్ని ఎదుర్కొంటూ ఉన్నత విద్య సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థులకు దాతలు, ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. "పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు.. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి అండగా నిలవాలి" అనే సందేశాన్ని సరిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులు చాటిచెబుతున్నాయి.

# కారు ఎక్కిన మణికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్): మణికొండలో రాజకీయ సమీకరణాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు ఆదివారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరారు. శంషాబాద్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో, రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గులాబీ కండువాలు కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మాజీ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బి. సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ బి. రాజు, మాజీ ఎంపీటీసీ పాపాలాల్ సింగ్, మణికొండ మాజీ సర్పంచులు యాలాల నరేష్, బి. జైహింద్ రావు, మణికొండ మాజీ కౌన్సిలర్ యాలాల లావణ్యతో పాటు చిత్తల రాజేందర్ గౌడ్, బి. అజయ్, బి. శ్రీనివాస్, ఎం. రామకృష్ణారెడ్డి, టి. గోవిందు, కాల్వ రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైడర్గ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో అనుసంధానానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రక్రియను రద్దు చేసిందని ఆరోపించారు. దీంతో అభివృద్ధి, రవాణా సమస్యలపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రూ.16 వేల కోట్ల ప్రణాళిక రూపొందించడంతో పాటు 32 సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్‌టీపీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన విమర్శించారు. అలాగే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ పరిస్థితి, రియల్ ఎస్టేట్ రంగం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, భూముల అంశాలు, ఫ్యూచర్ సిటీ ప్రతిపాదనపైనా ఆయన పలు ఆరోపణలు చేశారు. ఫార్మాసిటీ స్థానంలో ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మణికొండ ప్రాంతానికి చెందిన పలువురు స్థానిక నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# అభివృద్ధి బాటలో ఆమనగల్లు..

ముందడుగు వేస్తున్న మున్సిపాలిటీ!

ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి పెద్దపీట

అదనపు సివిల్ కోర్టు మంజూరు.. రూ.2 కోట్ల అభివృద్ధి నిధులతో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 27:** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణం దినదినాభివృద్ధి చెందుతోందని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ అన్నారు.ఆమనగల్లులో అదనపు సివిల్ కోర్టు మంజూరు కావడం పట్టణ అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. గతంలో న్యాయపరమైన వ్యవహారాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిన కక్షిదారులకు కోర్టు అందుబాటులోకి రావడంతో ప్రయాణ భారం, సమయం తగ్గుతుందని తెలిపారు. కోర్టు ఏర్పాటుతో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధి పనుల కోసం ఇటీవల రూ.2 కోట్ల నిధులు మంజూరు కావడం హర్షణీయమని పాత్యా నాయక్ తెలిపారు. మంజూరైన నిధులతో వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆమనగల్లు మున్సిపాలిటీకి మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి పనులు, అవసరమైన నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని చైర్మన్ పాత్యా నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మానయ్య, పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, సహకార సంఘం ప్రతినిధి ఖాదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం, ధోనికుమార్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సంచి విడిచి.. సృజన వెల్లి విరిసి

ఆటపాటలతో విద్యార్థుల సందడి



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27 :** రోజూ పుస్తకాల సంచితో బడిబాట పట్టే విద్యార్థులు సెప్టెంబరు 19వ తేదీన శనివారం మాత్రం బ్యాగులకు సెలవిచ్చారు. చదువుతోపాటు ఆటలు, కళలు, సృజతనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించేలా 'నో బ్యాగ్ డే' నిర్వహించారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1-10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆచరణాత్మక నైపుణ్యాలు పెంపొందించేలా చేశారు. క్విజ్, సాంస్కృతిక, కళా నైపుణ్యాల ప్రదర్శనలు నిర్వహించారు. కొందరు తమలోని ప్రతిభ ప్రదర్శించగా.. మరికొందరు బృందాలుగా పాల్గొన్నారు. పుస్తకాల సంచికి ఒకరోజు విరామం ఇవ్వడంతో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సహకార భావన, సమస్య పరిష్కారనైపుణ్యాలు పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

# కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలి

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ . డి. సలీం .**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18000 ఫిక్స్ వేతనం వెంటనే ప్రకటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం డి, ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్ల నిరసన టెంట్ల దగ్గరికి వచ్చి వచ్చేది ప్రజా ప్రభుత్వం మీ డిమాండ్లు మా ప్రభుత్వంలో నెరవేరుస్తాం అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు, ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000/- ఉద్యోగ భద్రత ప్రమాద బీమా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలన్నారు, ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సమయాతం కావాలని పిలుపునిచ్చారు.రాబోయే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంకటమ్మ , జిల్లా నాయకులు ఎం సైదమ్మ , ఎల్ వెంకటమ్మ బొస్క ఎల్లమ్మ, కె.ధనమ్మ, సుజాత, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మంకీ బాత్ ప్రోగ్రాంను వీక్షిస్తున్న బిజెపి నేత ఏలేటి మహేష్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 27 నిర్మల్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మనకి బాత్138వ కార్యక్రమాన్ని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలతో ప్రధాని మోదీ తన ఆలోచనలు, దేశాభివృద్ధికి సంబంధించిన అంశాలను పంచుకునే మన్కీబాత్ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. దేశంలో జరుగుతున్న అనేక అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలను ఈ వేదిక ద్వారా ప్రధాని (గ్రావీ వీశీఎఱ) ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అక్టోబర్ 7 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి పదవుల్లో కలిపి 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవుల కోసం కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి . దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలంతా అండగా నిలవాలని నిర్మల్ ఎమ్మెల్యే కోరారు.

# కిలారీ సుశీలకు ఘన నివాళి

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి సుజాత,సింగరేణి సర్పంచులు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 27 (లోకల్ గైడ్ న్యూస్) :** మాదారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారీ అప్పారావు తల్లి కిలారీ సుశీల దశదిన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియో జకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సతీమణి మాలోత్ సుజాత హాజరై కిలారీ సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్, రేకులగూడెం సర్పంచ్, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు ఈసం మోతి వీరస్వామి, గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య తదితరులు పాల్గొని కిలారీ సుశీల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499